జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 08 ఆగస్టు 2026 | సంపుటి: 19 | సంచిక: 154 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: నవమి - 16:39:02 వరకు నక్షత్రంకృతిక - 18:43:56 వరకు కరణంతైతిల - 05:49:56 వరకు, గర - 16:39:02 వరకు పక్షంకృష్ణ యోగంవృద్ధి - 12:10:30 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## భారత్, చైనా మధ్యదౌత్య చర్చలు

పలు కీలక అంశాలపై చర్చలు

ఎల్ఏసీలో పరిస్థితులపై సమీక్ష

న్యూఢిల్లీ,ఆగస్ట్7(ప్రజాజ్యోతి): భారత్, చైనాలు తాజాగా వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి ఉన్న పరిస్థితులను సమీక్షించాయి. అలాగే సరిహద్దు నిర్ణయం, నిర్వహణ, పరస్పర సహకారానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చలు జరిపాయి. అంతేకాదు ద్వైపాక్షిక మిగతా 2లో..

## గ్యాస్ వినియోగదారులకు ఈ-కేవైసీ

తప్పనిసరి చేసిన కేంద్ర ప్రభుత్వం

ఈ నెల 16 వరకు గడువు విధింపు

న్యూఢిల్లీ,ఆగస్ట్7(ప్రజాజ్యోతి): గ్యాస్ వినియోగదారులు ఈ-కేవైసీ చేయించుకోకపోతే ఎల్పీజీ బుకింగ్ క్యాన్సిల్, సబ్సిడీ కోల్పోయే ప్రమాదం పొంచి మిగతా 2లో..

## యుద్ధం త్వరలోనే ముగుస్తుంది

- ఇరాన్ యుద్ధాన్ని ఇక కొనసాగించలేదు
- ఇరాన్ అణ్వాయుధాన్ని అడ్డుకుంటాం
- ఎలాంటి పరిస్థితుల్లోనూ సాధించనివ్వం
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు
- ఇరాన్ ప్రజలకు యుద్ధం సెగ తగల్లేదు
- పొరుగుదేశాల సహకారంతో తట్టుకొని నిలబడ్డాం
- ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్



న్యూఢిల్లీ,ఆగస్ట్7(ప్రజాజ్యోతి): పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరిన వేళ ఇరాన్‌తో సాగుతున్న సైనిక ఘర్షణపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధం త్వరలోనే ముగుస్తుందన్నారు. అంతర్జాతీయ ఆంక్షలు, సైనిక ఒత్తిడి కారణంగా ఇరాన్ ఇక ఎంతమాత్రమూ ఈ ఉద్రిక్తతలను కొనసాగించలేదని అభిప్రాయపడ్డారు. ప్రపంచ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ మార్గాన్ని పునఃప్రారంభించడంపై ఇరు దేశాల మధ్య జరుగుతున్న చర్చలపై ఆయన తీవ్ర ఆశాభావం వ్యక్తం చేశారు. ఓవల్ ఆఫీస్‌లో ట్రంప్ గురువారం( అమెరికా కాలామానం ప్రకారం) విలేకరులతో మాట్లాడారు. మిగతా 2 లో..



# ఒంటరిగానే పోటీ..



- జీహెచ్ఎంసీ ఎన్నికలపై బీజేపీ స్పష్టత
- తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తాం
- వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు
- నితిన్ నబీన్‌తో రాష్ట్ర ముఖ్య నేతల భేటీ

న్యూఢిల్లీ,ఆగస్ట్7(ప్రజాజ్యోతి): రానున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో.. ఏ పార్టీతోనూ పొత్తులు పెట్టుకునేది లేదని.. తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు స్పష్టం చేశారు. తమ పార్టీ ఒంటరిగానే బరిలోకి దిగుతుందని తేల్చి చెప్పారు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే తమ ఏకైక లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌తో తెలంగాణ రాష్ట్ర బీజేపీ కీలక నేతల సమావేశం జరిగింది. ఈ కీలక భేటీ అనంతరం.. మీడియాతో మాట్లాడిన రామచందర్‌రావు.. పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, వ్యూహాలను వెల్లడించారు. తెలంగాణలో బీజేపీ ఒంటరి పోరుపై స్పందిస్తూ.. జాతీయ స్థాయిలో ఎన్డీఏ కూటమిలో జనసేన పార్టీ భాగస్వామిగా ఉన్నప్పటికీ.. రాష్ట్రంలో ఎన్నికల పొత్తుల అంశంపై తుది నిర్ణయాన్ని అధిష్టానమే చూసుకుంటుందని రామచందర్‌రావు పేర్కొన్నారు. ప్రస్తుతం మిగతా 2 లో..

## ఎస్‌బిఐ వార్షికంగా 10.23% వృద్ధి

- త్రైమాసిక నికర లాభం 21,121 కోట్లు
- గతంలో ఎన్నడూ లేనంత అత్యధికంగా భం
- త్రైమాసిక ఆర్థిక ఫలితాలు విడుదల

హైదరాబాద్(ప్రజాజ్యోతి): గతంలో ఎన్నడూ లేనంత అత్యధికంగా రూ. 21,121 కోట్ల త్రైమాసిక నికర లాభం. వార్షికంగా 10.23% వృద్ధి. ఆపరేటింగ్ లాభం వార్షికంగా 9.77% పెరిగి రూ. 33,529 కోట్లకు చేరుకుంది. నికర వడ్డీ ఆదాయం (NII) గత ఏడాదితో పోలిస్తే 14.88% పెరిగి రూ. 46,992 కోట్లకు చేరింది. Q1FY27 లో 3.00% గా దేశీయ నికర వడ్డీ మార్జిన్ (NIM). Q4FY26 తో పోలిస్తే 7 బేసిస్ పాయింట్ల వృద్ధి. Q1FY27 లో 2.86%గా మొత్తం బ్యాంక్ NIM ఉంది, Q4FY26 తో పోలిస్తే 5 బేసిస్ పాయింట్ల వృద్ధి. మొత్తం వ్యాపారం రూ. 110 లక్ష కోట్లను దాటింది. ఇందులో డిపాజిట్లు రూ. 60 లక్షల కోట్లుగా మరియు అడ్వాన్సులు మిగతా 12 లో..




## శిక్ష విధిస్తే జీవితకాలం జైలులోనే

కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఎన్నో ఉన్నాయి

సందీప్ సుల్తానియాపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్,ఆగస్ట్7(ప్రజాజ్యోతి): కోర్టు ధిక్కరణ పిటిషన్ విచారణకు హాజరైన ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సందీప్ కుమార్ సుల్తానియాపై ఎన్నో కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నాయని, శిక్ష విధిస్తే జీవితకాలం జైలులోనే ఉండాల్సి వస్తుందని జస్టిస్ నగేశ్ భీమపాక సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం తప్పుల వల్ల మిగతా 2 లో..

## బర్త్ టూరిజంను అడ్డుకోండి!

బర్త్‌రైట్ సిటిజన్‌షిప్‌పై ఆంక్షలు

ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్ జారీచేసిన ట్రంప్

కొత్త ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులపై సంతకం



న్యూఢిల్లీ,ఆగస్ట్7(ప్రజాజ్యోతి): అమెరికాలో పుట్టుకతో వచ్చే పౌరసత్వాన్ని (బర్త్‌రైట్ సిటిజన్‌షిప్) పరిమితం చేయడానికి, 'బర్త్ టూరిజం'ను అణచివేయడానికి ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండు కొత్త ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులపై సంతకం చేశారు. గతంలో తీసుకువచ్చిన నిబంధన రాజ్యాంగ విరుద్ధమని అమెరికా సుప్రీంకోర్టు కొట్టివేసిన కొద్ది వారాలకే మిగతా 2 లో..

## వర్షాల కోసం వరుణయాగం

- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఆగస్టు 10న నాగార్జునసాగర్‌లో యాగం
- పూర్ణాహుతిలో పాల్గొననున్న రేవంత్

హైదరాబాద్,ఆగస్ట్7(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి నదులు, జలాశయాలు జలకళ సంతరించుకోవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం వరుణ యాగం నిర్వహించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో ఆగస్టు 10వ తేదీన ఉమ్మడి నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ ప్రాంగణంలో ఈ యాగం వైభవంగా జరగనుంది. ఎల్ నినో ప్రభావం నుంచి విముక్తి కలిగి, మిగతా 2 లో..



## చిన్నతరహా పరిశ్రమలకు పెద్దపీట

చేతివృత్తులు, రైతులకు మార్కెట్ అవకాశాలు

బ్రిక్స్ మంత్రుల సమావేశంలో నిర్ణయం

కేంద్రమంత్రి పీయూష్ గోయల్

జైపూర్,ఆగస్ట్7(ప్రజాజ్యోతి): దేశంలోని చిన్న తరహా పరిశ్రమలు, చేతివృత్తుల కళాకారులు, రైతులు, మత్స్యకారుల ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో అవకాశాలు పెంచేందుకు వీలుగా కేంద్రం సరికొత్త చర్యలు తీసుకుంది. ఇందుకోసం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనలను సవరించినట్లు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. జైపూర్‌లో జరిగిన 'బ్రిక్స్' వాణిజ్య, పరిశ్రమల మంత్రుల సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ-కామర్స్ ద్వారా అంతర్జాతీయ మిగతా 12 లో..

## ఫీజుల వివరాలను పారదర్శకంగా వెల్లడించాలి

ఫీజుల వివరాలు డిస్‌ప్లే చేయాల్సిందే

ప్రైవేట్ స్కూళ్లకు విద్యాశాఖ ఆదేశాలు

నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు

హైదరాబాద్,ఆగస్ట్7(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రైవేటు, అన్‌ఎయిడెడ్ పాఠశాలలపై కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల నుంచి వసూలు చేసే పాఠశాల ఫీజుల వివరాలను పారదర్శకంగా వెల్లడించాలని రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫీజుల నిర్మాణాన్ని అన్ని పాఠశాలలు తప్పనిసరిగా ప్రదర్శించాలని స్పష్టం చేసింది. రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో ఫీజుల మిగతా 2 లో..

# నీట్‌పై సీబీఐ ముమ్మర దర్యాప్తు

- పేపర్ లీక్‌పై ఛార్జ్‌షీట్ దాఖలు
- 13 మంది నిందితులపై దాఖలు
- వెలుగులోకి విస్తుపోయే నిజాలు!




న్యూఢిల్లీ,ఆగస్ట్7(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై సీబీఐ ముమ్మర దర్యాప్తు జరపగా ఛార్జ్‌షీట్‌లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. పలువురు ఎన్‌టీఏ నిపుణులు, మధ్యవర్తులు ఒక వ్యవస్థీకృత ముఠాగా ఏర్పడి ఈ రాకెట్‌ను నడిపించారని కేంద్ర దర్యాప్తు సంస్థ నిరూపించింది. పుణేలోని ఒక నివాస సముదాయానికి చెందిన యాక్సెస్ కంట్రోల్ యాప్, మొబైల్ ఫోన్ లొకేషన్లు, బయోమెట్రిక్ రికార్డుల ఆధారంగా ఈ కేసులో 13 మంది నిందితులపై సీబీఐ ప్రత్యేక కోర్టులో 94 పేజీల చార్జ్‌షీట్ దాఖలు చేసింది. ప్రవేశ పరీక్ష తయారీలో భాగమైన మూడు సబ్జెక్టుల నిపుణులు ప్రశ్నలను ఎలా లీక్ చేశారో సీబీఐ వివరించింది. పీవీ కులకర్ణి, మనీషా మాందరే, మనీషా హవల్దార్ ఈ లీకేజీ వెనక ప్రధాన కారకులని పేర్కొంది. వీరు ప్రశ్నలను గుర్తుపెట్టుకోవడం, చీటీలపై రాసుకోవడం, పుస్తకాల్లో సంబంధిత పేరాలను మార్క్ చేయడం వంటి పద్ధతులను నిందితులు అనుసరించారని వివరించింది. కులకర్ణి కెమిస్ట్రీ నిపుణుడు కాగా మిగతా ఇద్దరు బోటనీ, ఫిజిక్స్‌లో మిగతా 12 లో..



## హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్ నిర్మాణం

- గాజులరామారంలో 100 ఎకరాల్లో ఏర్పాటు
- ట్రాఫిక్ ను తగ్గించేందుకు ప్రభుత్వ ప్రణాళిక
- లోక్‌సభలో ధ్రువీకరించిన కేంద్రమంత్రి గడ్కరీ

న్యూఢిల్లీ,ఆగస్ట్7(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. నగర శివారులోని గాజులరామారంలో 100 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక బస్ టెర్మినల్ నిర్మాణానికి భూమి కేటాయించినట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధికారికంగా ప్రకటించారు. ఈ బస్ టెర్మినల్ నిర్మాణం పూర్తయితే నగరంలో ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని మిగతా 12 లో..

# సంపాదకీయం

## ప్రజాస్వామ్యానికి పట్టిన చీడను వదిలించాలి!

ప్రజాస్వామ్యంలో పాలకులు నియంతులుగా మారుతుంటే ప్రెజర్ గ్రూప్ ఉండాల్సిందే. ప్రతిపక్షాల మాట కూడా వినకుండా పాలన చేయడం అలవాటు చేసుకున్నారు. తాము అన్నకున్న విధానంలో పాలన సాగుతోంది తప్ప, ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా సాగడం లేదు. ఇటీవల పరీక్ష పేపర్ల లీకేజీ పాలకులు నిర్లక్ష్య ధోరణికి అద్దం పట్టింది. ఈ క్రమంలో బొద్దింకల దండు ఢిల్లీపై దండయాత్ర చేయడంతో ప్రభుత్వం దిగి వచ్చింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామ చేయడం, పేపర్ లెస్ పరీక్షల కోసం నందన్ నీలుకని నేతృత్వంలో కమిటీ వేయడం వంటివన్నీ చకచకా జరిగిపోయాయి. ఇదంతా కేవలం విద్యార్థుల ఒత్తిడి మూలంగానే జరిగిందని చెప్పాలి. ఈ ఒత్తిడిని కొనసాగించాలని, దేశంలో ప్రెజర్ గ్రూపుగా పనిచేస్తామని కాక్రోచ్ జనతా పార్టీవ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే చేసిన ప్రకటన ప్రజాస్వామ్య వ్యవస్థ గట్టిగా నిలబడడానికి తోడ్పడుతంది. అయితే ఈ పోరాటంలో రాజకీయ నాయకుల జోక్యం లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా బొద్దింకల పార్టీదే. ఇకపోతు ఈ ఒత్తిడి కొనసాగించేలా దేశవ్యాప్తంగా 'క్యా బోల్తీ పబ్లిక్' .. అంటే ప్రజలు ఏమంటున్నారు... పేరుతో కొత్త ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. నిరుద్యోగం, విద్యా సంస్కరణలు, సామాజిక న్యాయం వంటి అంశాలను ప్రజల వద్దకు తీసుకెళ్తామని దీప్కే తెలిపారు. నిజంగా ఈ ఆలోచనను స్వాగతించాల్సిందే. ప్రతి ఒక్కరూ ఈ నినాదం వెనక నిలబడాలి. ఎందుకంటే పాలకులు గతి తప్పకుండా ఉండాలంటే ఏదో ఒకచోట చెక్ పడాల్సి ఉంది. విద్యార్థి నిరసనలతో దేశం దృష్టి ఆకర్షించిన కాక్రోచ్ జనతా పార్టీ చేసిన ఈ కీలక ప్రకటన ప్రజలను ఆలోచింప చేసేదిగా ఉంది. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు 'క్యా బోల్తీ పబ్లిక్' పేరిట జాతీయస్థాయి ప్రచారం నిర్వహిస్తామని వెల్లడించినందున ప్రజలు కూడా ఈ ఉద్యమాన్ని సొంతం చేసుకోవాలి. మద్దతుగా నిలవాలి.. ప్రజల ఆందోళనలు, ఆకాంక్షలను అర్థం చేసుకోవడం, అభిప్రాయాలను తీసుకోవడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని స్పష్టం సిజెపి చేసింది. సెప్టెంబర్ నుంచి దేశవ్యాప్తంగా పర్యటించి ప్రతి ఒక్కరితోనూ మమేకమవుతామని దీప్కే తెలిపారు. సీజేపీ ఒక రాజకీయ పార్టీగా మారకుండా ఒక ఒత్తిడి బృందంగానే కొనసాగుతుందని దీప్కే ప్రకటించారు. అంటే ప్రెజర్ గ్రూపుగా పనిచేస్తామని చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేయాలనే ఉద్దేశం లేదని, ప్రజల తరఫున ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చే ప్రెషర్ గ్రూప్‌గా పనిచేయడమే తమ లక్ష్యమని కూడా దీప్కే స్పష్టం చేశారు. దేశ యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్య, ప్రైవేట్ విద్యాసంస్థల అధిక ఫీజులు, ప్రభుత్వ పాఠశాలల నాణ్యత, ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజల్లో తగ్గుతున్న విశ్వాసం వంటి అంశాలపై ఉద్యమాన్ని మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ ప్రచారంలో విద్యార్థులు, యువత, సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కూడా పిలుపునిచ్చారు. ఈ రోజు మన దేశంలో సంస్థాగత జవాబుదారీతనం ప్రమాదకర స్థితిలో ఉంది. ఇది మన ప్రజాస్వామ్యానికి ఒక ప్రమాదకర సంకేతం. గతంలో ఓటర్లు ప్రభుత్వాన్ని ఎన్నుకునేవారు. ఈ రోజు ఎవరు ఓటు వేయాలో ప్రభుత్వమే నిర్ణయిస్తోంది. ప్రజాస్వామ్యం ఇలా పనిచేయదు. మనం ఎన్నికల సంఘం జవాబుదారీతనాన్ని సరిదిద్దాలి. మనం ఇది చేసేంత వరకు దేశంలో ఎన్నికల అవకతవకలు కొనసాగుతేనే ఉంటాయి. కాబట్టి పోరాటం చేయాలన్న దీప్కే సంకల్పం అభినందనీయం. నిరుద్యోగం దేశంలో ఒక ప్రధాన సమస్యగా మారింది. దీనిపై పాలకపక్షాలు కప్పదాటు ప్రకటనలు చేస్తున్నాయి. దీనిని దేశవ్యాప్త సమస్యగా పరిగణిస్తామని దీప్కే తెలిపారు. దేశంలో నాణ్యమైన విద్య రోజురోజుకూ భారంగా మారుతోంది. వపిసరీతమైన ఫీజుల దోపిడీ సాగుతోంది. అయినా పాలకలు దృష్టి సారించడం లేదు. ఈ రంగంపై పోరా డాలన్న సంకల్పం మంచిదే. ఈ అంశంపైనే తొలుత తాము దృష్టిసారిస్తామని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తెలిపారు. సెప్టెంబర్ నుంచి ప్రజల్లోకి వెళ్తామని మీడియా వేదికగా తెలియజేశారు. ఒకటో తరగతికే ఫీజులు రూ.లక్ష నుంచి రూ.రెండు లక్షల వరకు చెల్లించాల్సి వస్తోంది. కొన్ని పాఠశాలల్లో ఇంకా ఎక్కువే ఫీజులు ఉంటున్నాయి. మధ్యతరగతి కుటుంబాలు ఆ మొత్తాన్ని ఎలా భరిస్తాయి. ఈ ఖర్చుల వల్ల ప్రజలు అప్పులు చేయాల్సిన పరిస్థితి వస్తోంది. ఆ భారం తగ్గాలని మా పార్టీ కోరుకుంటోంది. తల్లిదండ్రులు పిల్లలకు ఉన్నత విద్య అందించాలనుకున్నప్పుడు దానిని వారు భారంగా భావించకూడదు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ చెప్పిన ప్రకారం.. విద్య ప్రాథమిక హక్కు. గత కొన్నేళ్లుగా అది ఒక వ్యాపారంగా మారిపోయింది. అన్నింటికి మించి జెన్-జీ యువత చేస్తున్న ఉద్యమాన్ని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ స్వాగతించడం విశేషం. యువత ఎదుర్కొంటున్న సమస్యలు, వారు వ్యక్తం చేస్తున్న ఆందోళనలు సమర్థనీయమైనవేనని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు అనేవి సంభాషణకు, సమస్యల పరిష్కారానికి దోహదపడే మార్గాలని ఆయన స్పష్టం చేశారు. నేటి జెన్-జీ ప్రతి అంశానికి తార్కిక వివరణలు కోరుకుంటోందని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రశ్నించడం, తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం, నిరసనలు తెలియజేయడం ప్రజాస్వామ్య హక్కులేనని మోహన్ భాగవత్ చెప్పుకొచ్చారు. యువత ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకుంటూ వారితో నిరంతర సంభాషణ కొనసాగించడం అవసరమని మోహన్ భాగవత్ నిర్మొహమాటంగా చెప్పారు. మొత్తంగా ప్రతి ఒక్కరూ యువత ఆలోచనలను స్వాగతిస్తున్నారు. పాలకలు కూడా కళ్లు తెరిస్తే మంచిది.

# ఒంటరిగానే పోటీ..

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణలోని 937 మండలాల్లో బీజేపీ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. వచ్చే శాసనసభ సమావేశాలు పూర్తి అయిన వెంటనే రాష్ట్రంలోని ఎంపీలు, ఎమ్మెల్యేలతో మరొకసారి ప్రత్యేకంగా సమావేశమై భవిష్యత్తు ప్రణాళికను రూపొందిస్తామన్నారు. ఖఒడిశా, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల కంటే తెలంగాణలోనే సంస్థాగతంగా బీజేపీ మరింత బలంగా ఉందన్న రామచందర్‌రావు.. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టడమే ప్రధాన అజెండాగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో విఫలమైంది. తెలంగాణలో ప్రజా సమస్యలపై అందరూ కలిసికట్టుగా రోడ్లపైకి వచ్చి పోరాటం చేయాలని జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తమకు దిశానిర్దేశం చేశారని రామచందర్‌రావు వెల్లడించారు. బీజేపీని అధికారంలోకి తీసుకురావడం కోసం స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను తయారు చేయాలని పార్టీ హైకమాండ్ ఆదేశించిందని.. ప్రతి 3 నెలలకొకసారి జాతీయ అధ్యక్షుడు తెలంగాణను సందర్శించి పార్టీ పరిస్థితులను సమీక్షిస్తారని పేర్కొన్నారు. ఇదే సమయంలో బీజేపీలో అంతర్గత విషయాలపై వస్తున్న ప్రచారాలను రామచందర్‌రావు ఖండించారు. బీజేపీలో కొత్త, పాత నేతల మధ్య ఎలాంటి వ్యత్యాసాలు లేవని తేల్చిచెప్పారు. నాయకుల మధ్య అభిప్రాయ భేదాలు ఉండవచ్చని కానీ విభేదాలు మాత్రం లేవని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నుంచి పలువురు కీలక నేతలు బీజేపీలో చేరేందుకు రెడీగా ఉన్నారని.. సరైన సమయం కోసం వారు వేచి చూస్తున్నారని చెప్పారు. డీలిమిటేషన్ బిల్లుకు పార్లమెంట్‌లో ఆమోదం లభిస్తుందని వ్యాఖ్యానించిన రామచందర్‌రావు.. ప్రతిపక్షాలకు చెందిన పలువురు నేతలు కూడా దీనికి మద్దతు తెలిపే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## బర్త్ టూరిజంను అడ్డుకోండి!

మొదటిపేజీ తరువాయి..

ట్రంప్ ఈ తాజా నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఈ కొత్త ఉత్తర్వుల ద్వారా విదేశీ దౌత్యవేత్తలు, పౌరసత్వాన్ని కొనుగోలు చేయాలనుకునేవారి పిల్లలకు అమెరికా పౌరసత్వం దక్కకుండా నిరోధించనున్నారు.కేవలం అమెరికా పౌరసత్వం కోసం గర్భవతులు టూరిస్ట్ వీసాపై అమెరికాకు వచ్చి పిల్లలను కనడాన్ని బర్త్ టూరిజం అని అంటారు. ఇలాంటి వ్యాపార లావాదేవీల ద్వారా అమెరికాకు వచ్చే వారిని అడ్డుకోవడానికి ట్రంప్ తాజాగా ఓ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. అంతేకాదు ఇలాంటి బర్త్ టూరిజంను అడ్డుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. అలాగే విదేశీ ప్రభుత్వాల కోసం లాబీయింగ్ చేసే వారి పిల్లలకు, ఉగ్రవాద సంస్థలకు చెందిన వారి పిల్లలకు, విదేశీ ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు ఇకపై పుట్టుకతో వచ్చే అమెరికా పౌరసత్వం లభించకుండా పరిమితి విధిస్తూ ట్రంప్ మరో ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. ఇంతకు ముందు కూడా బర్త్‌రైట్ సిటిజన్‌షిప్‌ను రద్దు చేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. అయితే అక్రమ వలసదారులు, తాత్కాలిక వీసాలు కలిగిన వారి పిల్లలు అమెరికాలో జన్మిస్తే, వారిని అమెరికన్లుగానే పరిగణించాలని జూన్ 30న ఆ దేశ సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. అమెరికాలో జన్మించిన దాదాపు అందరికీ పౌరసత్వం లభిస్తుందనే 100 ఏళ్ల క్రితం నాటి నిబంధనను సుప్రీంకోర్టు సమర్థించింది. దీనితో విదేశీయుల పిల్లలకు పౌరసత్వం నిరాకరించాలనే ట్రంప్ ప్రయత్నం ఆ సమయంలో వీగిపోయింది. అయితే ట్రంప్ మళ్లీ కొత్త ఉత్తర్వులపై సంతకాలు చేశారు. ఈ నిర్ణయంతో భారతీయులపై ప్రభావం పడే అవకాశం ఉండొచ్చు. కొత్త ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులపై సంతకం చేసిన తర్వాత ఓవల్ ఆఫీస్‌లో ట్రంప్ మాట్లాడారు. జూన్ 30న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. తాను కొత్తగా జారీ చేసిన ఉత్తర్వులు కేవలం కొన్ని సర్దుబాట్లు కోసమేనని స్పష్టం చేశారు. 'పుట్టుకతో లభించే పౌరసత్వంపై సుప్రీంకోర్టులో చాలా దురదృష్టకరమైన తీర్పు వెలువడింది. అందుకే మేము కొన్ని మార్పులు, సర్దుబాట్లు చేస్తున్నాం' అని అన్నారు. ఆ సమయంలో ఆయన పక్కనే వైట్ హౌస్ డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ స్టీఫెన్ మిల్లర్, కామర్స్ సెక్రటరీ హోవార్డ్ లుట్నిక్, యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ జేమీసన్ గ్రీర్, వైట్ హౌస్ స్టాఫ్ సెక్రటరీ విల్ షార్ఫ్ ఉన్నారు.

## యుద్ధం త్వరలోనే ముగుస్తుంది

మొదటిపేజీ తరువాయి..

ఇరాన్ ఎలాంటి పరిస్థితుల్లోనూ అణ్వాయుధాన్ని పొందకుండా అడ్డుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని మరోసారి స్పష్టం చేశారు.హర్మూజ్ మార్గంలో నెలకొన్న ప్రతిష్టంభనపై కూడా ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అక్కడ అమెరికా నౌకాదళం విధించిన దిగ్బంధనం సమర్థవంతంగా పనిచేస్తోందని తెలిపారు. చర్చల నేపథ్యంలో ప్రస్తుతం ఆ మార్గం తాత్కాలికంగా తెరిచే ఉంచినప్పటికీ, భద్రతాపరమైన ముప్పులు పొంచి ఉన్నాయని ట్రంప్ పేర్కొన్నారు. సముద్రంలో కేవలం ఒక్క మైన్ ఉంచినా రవాణా వ్యవస్థ అంతా అస్తవ్యస్తమవుతుందని, మిలియన్ల డాలర్ల విలువైన నౌకలను నడిపేందుకు వ్యాపారులు భయపడుతున్నారని చెప్పారు. ఇరాన్‌తో జరిగే చర్చల్లో తాను స్వయంగా భాగస్వామిని అవుతున్నానని, త్వరలోనే ఒక సానుకూలమైన ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ట్రంప్ తెలిపారు.

మరోవైపు పశ్చిమాసియా ప్రాంతంలో సైనిక ఉద్రిక్తతలు, భౌగోళిక రాజకీయ ఘర్షణలు ఎంత తీవ్రంగా ఉన్నప్పటికీ, తమ దేశ పౌరులు ఆ యుద్ధ వాతావరణాన్ని అసలు అనుభవించనే లేదని ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ప్రదర్శించిన సమర్థవంతమైన పాలన, అత్యవసర సంక్షోభ నిర్వహణ, పొరుగు దేశాల నుంచి లభించిన దౌత్య సహకారం వల్లే ఇరాన్ ఈ క్లిష్ట సమయాన్ని తట్టుకుందని చెప్పారు. శత్రుదేశాలు తమ దేశపు కీలకమైన మౌలిక సదుపాయాలపై దాడులకు తెగబడినప్పటికీ, సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది కలగలేదన్నారు. శుక్రవారం ఇరాన్ అధికారిక టెలివిజన్ ఛానెల్ ద్వారా జాతిని ఉద్దేశించి అధ్యక్షుడు పెజెష్కియాన్ మాట్లాడారు. ఈ సందర్భంగా దేశంలో శాంతిభద్రతలు, పౌర సేవలను వివరించారు. సంక్షోభ సమయంలో వివిధ ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన బాధ్యతాయుతమైన పనితీరును ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. మంత్రివర్గంతో పాటు అధికారులు, గవర్నర్లు, కౌంటీ గవర్నర్లు నిరంతరం శ్రమిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారని ఆయన వివరించారు.సాధారణ ప్రజలకు యుద్ధభయం గానీ, దాని ప్రభావం గానీ అసలు తెలియలేదు. ఎక్కడైనా శత్రువులు దాడులు చేసి, ఆ దృశ్యాలను టెలివిజన్ వార్తల్లో చూపించినప్పుడే ఏదో జరిగింది అని ప్రజలు గ్రహించగలిగారు తప్ప, వారి రోజువారీ జీవితంలో ఎలాంటి మార్పు రాలేదు. ప్రభుత్వ అధికారులు, ప్రావిన్షియల్ గవర్నర్లు, కౌంటీ హెడ్స్, మంత్రుల మధ్య ఉన్న సమన్వయం వల్లే ఈ సాధారణ స్థితిని కాపాడుకోవడం సాధ్యమైందని అన్నారు. శత్రుదేశాలు ఇరాన్‌కు చెందిన పలు కీలక మౌలిక సదుపాయాలను, ప్రత్యేకించి విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసినట్లు అధ్యక్షుడు పేర్కొన్నారు. అయితే, ఆ దాడుల వల్ల ప్రజల నిత్య జీవితం అస్తవ్యస్తం కాకుండా ప్రభుత్వం పక్కా ప్రణాళికతో వ్యవహరించిందన్నారు. 'పవర్ ప్లాంట్లు ఉన్న అనేక ప్రదేశాలపై దాడులు జరిగాయి. అయినప్పటికీ, ప్రజలకు విద్యుత్ కోతలను ఎదుర్కోలేదు. శత్రువు ఎంతటి విధ్వంసానికి ప్రయత్నించినప్పటికీ, ప్రత్యామ్నాయ వ్యవస్థలను తక్షణమే పునరుద్ధరించడం ద్వారా ప్రజలకు ఏ సమస్యా లేకుండా చూడగలిగాం' అని చెప్పారు.

## ఫీజుల వివరాలను పారదర్శకంగా వెల్లడించాలి

మొదటిపేజీ తరువాయి..

వివరాలను పాఠశాల నోటీసు బోర్డులో అందరికీ కనిపించేలా ఉంచాలని విద్యాశాఖ సూచించింది. అలాగే పాఠశాల అధికారిక వెబ్‌సైట్‌తో పాటు పాఠశాల విద్యాశాఖ పోర్టల్‌లో కూడా ఫీజుల వివరాలను నమోదు చేయాలని ఆదేశించింది. విద్యార్థుల తల్లిదండ్రులకు ఫీజుల విషయంలో స్పష్టత కల్పించడం, అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. పాఠశాలలు నిర్ణయించిన ఫీజుల వివరాలు, ఇతర ఛార్జీలకు సంబంధించిన సమాచారం పారదర్శకంగా అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులు పేర్కొన్నారు. నిబంధనలు పాటించని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఫీజుల వివరాలను ప్రదర్శించని పాఠశాలలకు ముందుగా షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సూచించింది. వివరణ సంతృప్తికరంగా లేకపోతే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమయ్యే సమయంలో ప్రభుత్వం ఈ ఆదేశాలు ఇవ్వడంతో ప్రైవేటు పాఠశాలలపై పర్యవేక్షణ మరింత పెరగనుంది. ఫీజుల విషయంలో తల్లిదండ్రులకు ఇబ్బందులు లేకుండా, విద్యా వ్యవస్థలో పారదర్శకత పెంచేందుకు ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని అధికారులు భావిస్తున్నారు.

## శిక్ష విధిస్తే జీవితకాలం జైలులోనే

మొదటిపేజీ తరువాయి..

ఉన్నతాధికారులు కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఎదుర్కోవాల్సి వస్తోందని అన్నారు. ఉచితాల వల్ల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటుందని అనర్హులు సైతం లబ్ధిపొందుతుండటం వల్ల పథకాల లక్ష్యం నెరవేరడంలేదని హైకోర్టు న్యాయమూర్తి పేర్కొన్నారు. రైతు బంధు పథకంలో కోటీశ్వరులు సైతం లాభపడుతున్నారని దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లుతోందన్నారు. ప్రభుత్వ వ్యవహారం వల్ల అధికారులు ఇబ్బంది పడాల్సి వస్తోందని కోర్టు ధిక్కరణ పిటిషన్లలో అధికారులను న్యాయస్థానాలకు పిలిపించడం తమకూ ఇష్టం లేదని కానీ చట్టప్రకారం ముందుకు వెళ్లాల్సి ఉంటుందని జస్టిస్ నగేశ్ భీమపాక అన్నారు. ప్రభుత్వ పథకాలు ఎప్పుడైనా నిజమైన అర్హులకు మాత్రమే అందాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎందరో అనర్హులు ఉచిత పథకాలు పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ బోర్డు సభ్యుడు రామకృష్ణ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది.

## గ్యాస్ వినియోగదారులకు ఈ-కేవైసీ

మొదటిపేజీ తరువాయి..

ఉండటంతో వినియోగదారులు డిస్ట్రిబ్యూటర్ కేంద్రాల వద్దకు క్యూ కడుతున్నారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో ధరల సంక్షోభం నేపథ్యంలో అర్హులైన కుటుంబాలకు ఎల్పీజీ సరఫరా చేయాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ- కేవైసీ తప్పనిసరి చేసింది. దేశంలో ప్రత్యేకించి తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే ఇచ్చిన గడువు పూర్తవడంతో మళ్లీ ఈ నెల 16వ తేదీలోగా బయోమెట్రిక్ పూర్తి చేయాలని ఆయిల్ కంపెనీలు నిర్ణయించాయి.వంట గ్యాస్ వినియోగదారులకు ఈ-కేవైసీ ప్రక్రియ గందరగోళంగా మారింది. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎల్పీజీ వినియోగదారు ప్రతి ఒక్కరూ ఈ-కేవైసీ చేయించుకోవడం తప్పనిసరి చేయడంతో ప్రభుత్వరంగ చమురు సంస్థలు చర్యలు వేగవంతం చేశాయి. అన్ని రాష్ట్రాల్లో దీర్ఘకాలంగా బోగస్ కనెక్షన్లు, అనర్హుల పేరిట ఉన్న కనెక్షన్లు, ఒకే కుటుంబంలో రెండు మూడు కనెక్షన్లు ఉండటంతో రాయితీ భారం కేంద్రంపై పడుతోంది. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం నెరవేరకపోవడంతో పాటు ఎల్పీజీ కనెక్షన్లు బ్లాక్ మార్కెట్లో దారిమళ్లుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య అవసరాలకు కూడా వినియోగిస్తున్న దృష్ట్యా ఆయా అవకతవకలకు చెక్ పెడుతూ ఈ-కేవైసీ ద్వారా కేంద్రం అర్హులను గుర్తించే పనిలో పడింది.దేశంలో ప్రత్యేకించి తెలుగురాష్ట్రాల్లో అధిక శాతం వినియోగదారులు బయోమెట్రిక్ చేయించుకుంటున్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 80 శాతం మాత్రమే ఈ ప్రక్రియ పూర్తైంది. మిగతా 20 శాతం కూడా పూర్తి చేసేందుకు సంబంధిత కంపెనీల నుంచి మొబైల్ ఫోన్‌కు సందేశాలు వస్తున్నాయి. తాజాగా జీహెచ్ఎంసీతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కూడా ఈ-కేవైసీ చేయించుకునేందుకు వినియోగదారులు ఎల్పీజీ ఏజెన్సీల వద్దకు వెళ్లి బయోమెట్రిక్ చేయించుకుంటున్నారు. అవగాహన లేకపోయినా నేరుగా సంబంధిత కంపెనీ ఏజెన్సీల వద్దకొచ్చి ఈ-కేవైసీ చేయించుకున్నామని వినియోగదారులు చెబుతున్నారు.గ్యాస్ కనెక్షన్ ఉన్న ప్రతి కుటుంబం తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేయించుకోవాలని ఏజెన్సీలు సూచిస్తున్నాయి.


తెలంగాణ ప్రభుత్వం

ఫారం-VII

**రూఢీ ప్రకటన**

నెం.: 75/2026 తేది: 20.07.2026

నెం.: G/30/2025 తేది: 20.07.2026

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రాష్ట్ర రూల్ 25(1) ననుసరించి)

తెలంగాణ ప్రభుత్వం/శ్రీయుత జిల్లా కలెక్టర్, వనపర్తి గారు ప్రజా ప్రయోజనార్థం వనపర్తి జిల్లా, ఘనపూర్ మండలములోని మామిడిమాడ గ్రామముపరిధిలో "MGKLI-GBC for construction of CM & CD works, regulators, formation of reservoir and distributary network along with field channels" నిర్మాణం కొరకు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదాహరించిన భూమి ఎకరములు 01.32 గుంటలు పట్టా/ప్రభుత్వ భూములు అవసర నిమిత్తం సేకరించనైనది.

పైన పేర్కొన్న ప్రాజెక్టు కోసం వనపర్తి జిల్లా మరియు ఘనపూర్ మండలములోని మామిడిమాడ గ్రామము పరిమితిలో గల భూమి ఎకరములు 01.32 గుంటలు, ఈ క్రింది అనుబంధంలో చూపిన వానిని పైన తెలిపిన ప్రాజెక్ట్ నిర్మాణంనకు అవసరమైనందున భూమిని సేకరించుటకు రూఢీ ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

**షెడ్యూల్**

గ్రామం : మామిడిమాడ మండలం : ఘనపూర్ జిల్లా : వనపర్తి

| క్ర. సం. | సర్వే నెం. | భూమి స్వభావం పట్టా/ ప్రభుత్వ | భూమి వర్గీకరణ మెట్ట/ తరి | ప్రతిపాదిత భూ సేకరణ విస్తీర్ణం ఎ-గు | పట్టాదారు/అనుభవదారు /ఆక్రమణదారు పేరు మరియు తండ్రి/భర్త పేరు | నిర్మాణములు & వగైరా (చెట్లు,పైప్ లైన్, బావులు) |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 177 | పట్టా | మెట్ట | 01.20 | 1. కేతావత్ సీత భర్త: బాల్య (పట్టాదారు) 2. క్యామ రాజు తండ్రి: క్యామ వెంకటయ్య (పట్టాదారు) కేతావత్ సీతు తండ్రి: పర్యా (అనుభవదారు) | - |
| మొత్తం విస్తీర్ణం (ఎ-గు) | | | | 01-32 | | |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప సెక్షన్ 19(1) ప్రకారం ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. ఇట్టి భూసేకరణ వల్ల ఎవరు నిర్వాసితులు కాలేదు మరియు జీవనోపాధికోల్పోలేదు. కావున పునరావాసం మరియు పునరుపాధి కల్పన వర్తించదు.

భూసేకరణలోని సదరు ప్రాజెక్ట్ యొక్క నిర్మాణ సమయంలో భూమిలో, బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూమిలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టుకు నిర్మాణములకు ఉపయోగితమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు శ్రీయుత జిల్లా కలెక్టర్, వనపర్తి/ భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్, (భూసేకరణ), ఆర్.ఎల్.ఐ.ఎస్.పి-2 పెబ్బేర్, హెడ్ క్వార్టర్ ఐ.డి.ఓ.సి, వనపర్తి గారి కార్యాలయములలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయ పని వేళలలో పరిశీలించుకోవచ్చును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ భూసేకరణ ఆర్.ఎల్.ఐ.ఎస్.పి., యూనిట్-2, పెబ్బేర్. సం/- అదనపు కలెక్టర్, వనపర్తి సం/- జిల్లా కలెక్టర్, వనపర్తి

DIPR RO.NO:623/LA/PP/Advt/Pub/2026-27


## వర్షాల కోసం వరుణయాగం

మొదటిపేజీ తరువాయి..


కృష్ణా-గోదావరి నదులతో పాటు రైతాంగం సుభిక్షంగా ఉండాలనే ప్రత్యేక సంకల్పంతో ఈ మహా క్రతువును చేపడుతున్నారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన వేద పండితులు, అర్చకులతో పాటు మొత్తం 108 మంది రుత్వికులు 11 హోమకుండాలలో ఈ యాగాన్ని నిర్వహించనున్నారు. యాగ పూర్ణాహుతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొననున్నారు. రాష్ట్ర శ్రేయస్సును కాంక్షిస్తూ ఈ మహా వరుణ యాగాన్ని నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారని యాదగిరిగుట్ట దేవస్థానం పాలక మండలి చైర్మన్ తెలిపారు.



## భారత్, చైనా మధ్యదౌత్య చర్చలు

మొదటిపేజీ తరువాయి..

సంబంధాల సమగ్ర అభివృద్ధికి సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, సామరస్యాలను కాపాడుకోవడం అత్యంత అవసరమని ఇరుపక్షాలు పునరుద్ఘాటించాయి. దిల్లీలో ఇరుపక్షాల మధ్య దౌత్య చర్చలు జరిగిన ఒక రోజు తర్వాత, శుక్రవారం భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంఈఏ) ఈ వివరాలను వెల్లడించింది. "ఇరుపక్షాలు ఎంతో స్పష్టంగా, నిష్కపటంగా చర్చలు జరిపాయి. సరిహద్దుల్లో వాస్తవాధీన రేఖ వెంబడి ఉన్న తాజా పరిస్థితిని సమీక్షించాయి" అని ఎంఈఏ తెలిపింది. భారత్, చైనా సరిహద్దు వ్యవహారాల సంప్రదింపులు, సమన్వయ వర్కింగ్ మెకానిజం (డబ్ల్యూఎంసీసీ) ఫ్రేమ్‌వర్క్ కింద ఈ చర్చలు జరిగాయని పేర్కొంది. అలాగే "మిగిలిపోయిన సమస్యలను పరిష్కరించడానికి, వాస్తవాధీన రేఖ వెంబడి ఇరుదేశాల మధ్య ఎలాంటి అపార్థాలు లేదా తప్పుడు అంచనాలకు తావులేకుండా చూసుకోవడానికి డబ్ల్యూఎంసీసీ, స్థానిక కమాండర్ స్థాయి సమావేశాలు నిర్వహించడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి. అలాగే దౌత్య మార్గాలను, మిలటరీ ఛానల్స్‌తో సహా ఇతర అంగీకారయోగ్యమైన



పద్ధతులను ఉపయోగించుకునేందుకు ఓ అంగీకారానికి వచ్చాయి" అని ఎంఈఏ పేర్కొంది. గతంలో జరిగిన ప్రత్యేక ప్రతినిధుల చర్చల కొనసాగింపుగా, సరిహద్దుల నిర్ణయం, నిర్వహణ, యంత్రాంగాల నిర్మాణం, సరిహద్దుల గుండా సహకారానికి సంబంధించిన అంశాలపై ఇరుపక్షాలు అభిప్రాయాలను పంచుకున్నాయని ఎంఈఏ ఒక ప్రకటనలో పేర్కొంది. అలాగే సరిహద్దు నదులపై నిపుణుల స్థాయి యంత్రాంగం తదుపరి సమావేశాన్ని త్వరగా నిర్వహించాల్సిన అవసరాన్ని చైనాకు మరోసారి గుర్తు చేసింది. నది ఎగువ భాగంలో చేపట్టే ప్రాజెక్టులకు సంబంధించిన సాంకేతిక వివరాలను పంచుకోవాల్సిన అవసరాన్ని, ప్రాధాన్యాన్ని భారత్ నొక్కి చెప్పిందని ఎంఈఏ తెలిపింది. ఈ సమావేశంలో భారత ప్రతినిధి బృందానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని జాయింట్ సెక్రటరీ (ఈస్ట్ ఆసియా) సుజిత్ ఘోష్ నేతృత్వం వహించారు. చైనా ప్రతినిధి బృందానికి ఆ దేశ విదేశాంగ మంత్రిత్వ శాఖలోని బౌండరీ అండ్ ఓషియానిక్ అఫైర్స్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ జనరల్ హూ యాంకీ నేతృత్వం వహించారు. కాగా, ఇటీవల అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఇండో- చైనా సరిహద్దులో ఉన్న అప్పర్ సుబన్‌సిరి జిల్లాలోని టాక్సింగ్ సర్కిల్ వద్ద భారత సైన్యం, చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఏ) మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నట్లు వార్తలు వచ్చాయి. ఇరుదేశాల సైనికుల మధ్య ముఖాముఖి ఘర్షణ, ఉద్రిక్తతలకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే భారత్, చైనా సైనికుల మధ్య ఘర్షణ జరిగిందన్న ఆరోపణలను అరుణాచల్‌ప్రదేశ్ హోం మంత్రి మామా నాటుంగ్ ఖండించారు. తక్సిన్ ప్రాంతంలో చైనా సైనికుల చొరబాటు, వారి కార్యకలాపాలకు సంబంధించిన ఎలాంటి సమాచారం లేదని స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లోని వీడియోలు, ఫొటోలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయన్నారు.


**నాలా కన్వర్షన్ ఆర్డర్ కాపీ పోయినది**

వద్ద పాండురంగ చారి, తండ్రి వెంకటయ్య చారి, గ్రామం కెరెల్లి, మండలం దారూర్, జిల్లా వికారాబాద్ వారికి చెందిన భూమి సర్వే నంబర్ 62/అ/3/1, విస్తీర్ణం 3 ఎకరాలు 12 గుంటలుకు సంబంధించిన భూమిలో 0.05 గుంటలకు సంబంధించిన నాలా కన్వర్షన్ ఆర్డర్ కాపీ బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో పోయినది. ఈ కాపీ ఎవరికైనా దొరికినట్లయితే దయచేసి నంబర్‌కు సంప్రదించగలరు. 9959842456

## నాయకత్వ మార్పు కోరిన కాంగ్రెస్ నేతలు



**కొమురం భీం జిల్లా బ్యూరో ప్రతినిధి(వాంకిడి) ఆగస్టు 07 (ప్రజా జ్యోతి) :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు కొనసాగుతున్న నేపథ్యంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క వ్యాఖ్యలకు ప్రతిగా వ్యతిరేక వర్గ నేతలు ప్రెస్ మీట్ నిర్వహించి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నేతలు మాట్లాడుతూ, తమ పోరాటం వ్యక్తులపై కాదని, జిల్లా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికేనని అన్నారు. పార్టీ కార్యకర్తల అభిప్రాయాలను పట్టించుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. జిల్లా స్థాయి నాయకత్వం అందరినీ కలుపుకుని ముందుకు వెళ్లడంలో విఫలమైందని విమర్శించారు. తమను పదవుల కోసం రాజకీయాలు చేస్తున్నారని చేసిన ఆరోపణలను వారు ఖండించారు. తాము ఎవరు పంపిస్తే హైదరాబాదుకు వెళ్లలేదు పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్యకర్తల ఆవేదనను అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లేందుకే గాంధీభవన్‌లో నిరసన చేపట్టామని తెలిపారు. అది ఎవరైనా వ్యక్తిపై వ్యక్తిగత దాడి కాదని, పార్టీ ప్రయోజనాల కోసమే చేపట్టిన ప్రజాస్వామ్య నిరసన అని పేర్కొన్నారు.

నాన్-లోకల్ అంశాన్ని తాము రాజకీయంగా ఉపయోగించలేదని, అసలు సమస్య జిల్లా కాంగ్రెస్‌లో సమన్వయ లోపం, కార్యకర్తలకు ప్రాధాన్యం లేకపోవడమేనని అన్నారు. పార్టీని బలోపేతం చేయాలంటే జిల్లా నాయకత్వంలో మార్పు అవసరమని, అధిష్ఠానం అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. పార్టీకి నష్టం కలిగించే ఉద్దేశం తమకు లేదని, కాంగ్రెస్ బలోపేతమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. జిల్లా కాంగ్రెస్‌లో నెలకొన్న విభేదాలను అధిష్ఠానం త్వరగా పరిష్కరించి కార్యకర్తలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ కవచం



**జన్నారం, ఆగస్ట్ 7 (ప్రజాజ్యోతి) :** పుట్టిన పిల్లలకు తల్లిపాలే రక్షణ కవచమని పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సంఘ కవిత అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పొనకల్ అంగన్వాడీ కేంద్రం 4 లు శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివని పుట్టిన పిల్లలకు వెంటనే ముర్రు పాలు తాగించడం బిడ్డకు ఇచ్చే మొదటి వ్యాక్సిన్ అని వివరించారు. తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన బిడ్డకు తల్లులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని, తల్లులు బ్రెస్ట్ క్యాన్సర్ ప్రమాదానికి గురికాకుండా ఉంటారని అలాగే బిడ్డ ఎదుగుదలకు కావలసిన అనేక పోషకాలు తల్లిపాలలో ఉంటాయని సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ ,సూపర్వైజర్ కవిత తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు

## ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన






**జన్నారం, ఆగస్ట్ 7 (ప్రజా జ్యోతి) :** జన్నారం మండలంలోని కలమడుగు గ్రామంలోని పెసర పంట ను శుక్రవారం రోజున ఏడిఏ కృష్ణ, మండల వ్యవసాయ అధికారి వీరన్న పరిశీలించారు. ఈ సందర్భంగా పెసర పంట సాగు విధానం,పంట పరిస్థితి మరియు రైతులు పాటిస్తున్న సాగు పద్ధతులను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ తక్కువ నీటి వనరులతో సాగు చేయగల పెసర వంటి ఆరుతడి పంటలను, అలాగే తక్కువ నీటితో సాగు చేయగల కూరగాయ పంటలను ప్రోత్సహించాలని సూచించారు.అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ పంటల వైవిధ్యాన్ని పెంచుకోవాలని రైతులకు సూచించారు.నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో తక్కువ నీటితో మంచి దిగుబడినిచ్చే పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకుని రైతులు మెరుగైన ఆదాయం పొందే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు ఏఈవో దివ్య, లవన్ కృష్ణ, మరియు రైతులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో...

**డిజిటల్ ఓటింగ్‌తో పర్యావరణహితంగా ఉత్సాహంగా స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు**






**మంచిర్యాల, 7, ఆగస్టు (ప్రజాజ్యోతి) :** మంచిర్యాలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ ఎన్నికలను తొలిసారిగా డిజిటల్ ఓటింగ్ విధానంలో పర్యావరణహితంగా, పేపర్‌లెస్ విధానంలో నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపాల్ వహీదా, అకాడమిక్ కోఆర్డినేటర్ బి. ప్రియాంక ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో అధ్యాపక బృందం, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం 350 మంది విద్యార్థినులు తమ ఓటు హక్కును వినియోగించుకుని విద్యార్థి ప్రతినిధులను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో కెప్టెన్, వైస్ కెప్టెన్, కల్చరల్ సెక్రటరీ, లైబ్రరీ సెక్రటరీ, మెస్ సెక్రటరీ, హైజీన్ సెక్రటరీ తదితర పదవులకు నిర్వహించిన ఎన్నికల్లో జి. స్వాతి, డి. సుచిత, వై. వైష్ణవి, ఏ. రశ్మిత, ఎస్.కే. అబేదా, ఎం. స్పందన, డి. దివ్య, ఎం. అఖిల, ఏ. సిరివల్లి, ఏ. సాయి ప్రసన్న, ఎం. గీత విద్యార్థినులు విజయం సాధించారు. ఎన్నికల్లో విజయం సాధించిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపాల్ వహీదా, అధ్యాపకులు అభినందించారు. డిజిటల్ ఓటింగ్ విధానం పారదర్శకంగా, వేగవంతంగా, పర్యావరణహితంగా విజయవంతంగా నిర్వహించబడిందని వారు ప్రశంసించారు. ఎన్నికల నిర్వహణలో ఎన్ఎస్ఎస్-1 కోఆర్డినేటర్ ఎండి. రిజ్వానా బేగం, ఎన్ఎస్ఎస్-2 కోఆర్డినేటర్ ఎస్. సత్యరాణితో పాటు ఇతర సభ్యులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కళాశాలలో ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే దిశగా నిర్వహించిన ఈ ఎన్నికలు విద్యార్థినుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత భావనను పెంపొందించేందుకు దోహదపడ్డాయని నిర్వాహకులు తెలిపారు.

## విద్యార్థులకు 'బాలల హక్కులు - రక్షణ చట్టాల'పై అవగాహన



**నేరడిగొండ, ఆగస్టు 07 (ప్రజాజ్యోతి) :** జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం (అదిలాబాద్) సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నేరడిగొండ మండలం వాంకిడి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'ఆరోగ్య పాఠశాల' కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ రవికాంత్ హాజరై, విద్యార్థులకు బాలల హక్కులు మరియు రక్షణ చట్టాలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డిజిటల్ యుగంలో స్మార్ట్ ఫోన్లు, ఇంటర్నెట్ వినియోగం పెరగడం వల్ల పిల్లలపై సైబర్, లైంగిక దాడుల ముప్పు ఎక్కువవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సాంకేతిక పరిజ్ఞానం పట్ల అప్రమత్తంగా ఉంటూ, నేటి సమాజంలో "రక్షణ పొందే హక్కు"ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

లైంగిక వేధింపులు లేదా దాడులు ఎదురైనప్పుడు విద్యార్థులు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు తెలపాలని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా 'పోక్సో ఈ-బాక్స్' లో కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

**ముఖ్యమైన పాయింట్లు:**

**రక్షణ చట్టాలు సేఫ్ టచ్ :** పోక్సో చట్టం-2012, చైల్డ్ సేఫ్టీ, సేఫ్ టచ్ - అన్ సేఫ్ టచ్ లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

**ఆత్మరక్షణకు కరాటే :** బాలికలు ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవడం వల్ల మానసిక ధైర్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని పేర్కొన్నారు.

**హెల్ప్‌లైన్ నంబర్లు:** అత్యవసర సమయంలో 100, 1098 (చైల్డ్ లైన్), 181 (మహిళా హెల్ప్ లైన్) నంబర్లను సంప్రదించాలని, పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే 'గర్ల్ చైల్డ్ ఫ్రెండ్లీ టీచర్' దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

**చదువుపై దృష్టి :** విద్యార్థులు సోషల్ మీడియా, మొబైల్ ఫోన్ల దుర్వినియోగానికి దూరంగా ఉంటూ చదువుపై శ్రద్ధ పెట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివేకానంద కుమార్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంత రైతుల సమస్యలు అటవీ శాఖ ఇబ్బందులను తెలిపిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్ మండల కేంద్రంలో రైతు సంక్షేమ సమీక్ష సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రైతు చైర్మన్ కోదండ రెడ్డి**




**ఖానాపూర్ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గంలోని పలు మండలాలతో పాటు ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో రైతుల ఎదుర్కొంటున్న సమస్యలు ఇతరత్న ఇబ్బందులను తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డికి సభ్యులకు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వివరించారు ఉట్నూర్ మండల కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్ పీఎంఆర్సిలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి రాష్ట్ర కమిషన్ చైర్మెన్ కోదండ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధికారికంగా తమ వద్ద ఉన్న నివేదికను అందిస్తాం అని పూర్తి విశ్లేషణ చేసి ఈ ప్రాంత ప్రజలకు, రైతులకు మేలు జరిగేలా నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందించి ఇక్కడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. పోడు రైతులు, ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు, ట్రైబల్, నాన్ ట్రైబల్ రైతుల సమస్యలు నియోజకవర్గంలో ముఖ్యంగా రైతులకు అటవీ శాఖ ద్వారా ఎదురవుతున్న ఇబ్బందులు ఉన్నాయి అని,రైతులు భూమి దున్నేందుకు ట్రాక్టర్లు ఉపయోగించద్దు అంటే మళ్ళీ నాగలి కోసం అడవిని కొట్టాల్సిందే అని గుర్తుచేశారు,అటవీ చట్టాల్లో ఉన్నది ఒకటి, అధికారులు అమలు చేసేది మరొకటి అని గుర్తుచేశారు. సమావేశానికి ముందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చిన రాష్ట్ర కమిషన్ బృందానికి ఎమ్మెల్యే స్వాగతం పలికారు, ఇక్కడి సమస్యల పైన వివరించారు,అనంతరం ఉట్నూర్‌లోని హార్టికల్చర్‌కి చేరుకున్న బృందం ఇక్కడి పెరిగే ప్రత్యేక చెట్ల మొక్కలను వాటి సాగు, ఫార్మ్ ద్వారా లాభాలు, పెట్టుబడి, ఎఫ్ బి ఓ "ఎస్ ల పట్ల అధికారులు బృందానికి వివరించారు.హార్టికల్చర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్లాంటేషన్ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు,కమిషన్ బృందం,ఎమ్మెల్యే అధికారులు ప్రతి ఒక్కరు ఒక్కో మొక్క నాటారు.ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిషన్ చైర్మెన్ కోదండ రెడ్డి, భవాని రెడ్డి,అడ్వకేట్ సునీల్,ఐటిడిఎ పీవో మంద మకరంద హార్టికల్చర్ అధికారులు మార్కెట్ కమిటీ జైనూర్,ఇంద్రవెల్లి,ఖానాపూర్ చైర్మెన్లు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

**ఏజెన్సీరైతుల సమస్యల్ని పరిష్కరిస్తాం, చైర్మన్ కోదండ రెడ్డి వెల్లడి :** ఖానాపూర్ నియోజకవర్గం లోని ఏజెన్సీ ప్రాంతాల్లో గల రైతు సమస్యల్ని తీరుస్తామని తెలంగాణ రైతు సంక్షేమ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు శుక్రవారం నియోజకవర్గంలోని ఉట్నూరు మండల కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొని రైతు సమస్యలపై ఎమ్మెల్యే పటేల్ తెలిపిన వాటికి స్పందిస్తూ ఏజెన్సీ భూములు అటవీశాఖ అధికారుల ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రైతు ప్రభుత్వంగా రైతే రాజును చేసే క్రమంలో ఈ ఏజెన్సీ ఏరియాలోని రైతులకున్న గిరిజన ఇబ్బందులను సాధ్యమైనంత త్వరలో తొలగిస్తామని అన్నారు.

## ఏజెన్సీ ప్రాంత రైతుల సమస్యలు, అటవీ శాఖ ఇబ్బందులను తెలిపిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





**- ఉట్నూర్ మండల కేంద్రంలో రైతు సంక్షేమ సమీక్ష సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రైతు చైర్మన్ కోదండ రెడ్డి**

**ఖానాపూర్ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గంలోని పలు మండలాలతో పాటు ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో రైతుల ఎదుర్కొంటున్న సమస్యలు ఇతరత్న ఇబ్బందులను తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డికి సభ్యులకు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వివరించారు ఉట్నూర్ మండల కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్ పీఎంఆర్ సి లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి రాష్ట్ర కమిషన్ చైర్మెన్ కోదండ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధికారికంగా తమ వద్ద ఉన్న నివేదికను అందిస్తాం అని పూర్తి విశ్లేషణ చేసి ఈ ప్రాంత ప్రజలకు,రైతులకు మేలు జరిగేలా నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందించి ఇక్కడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు.పోడు రైతులు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ,ట్రైబల్ , నాన్ ట్రైబల్ రైతుల సమస్యలు నియోజకవర్గంలో ముఖ్యంగా రైతులకు అటవీ శాఖ ద్వారా ఎదురవుతున్న ఇబ్బందులు ఉన్నాయి అని,రైతులు భూమి దున్నేందుకు ట్రాక్టర్లు ఉపయోగించద్దు అంటే మళ్ళీ నాగలి కోసం అడవిని కొట్టాల్సిందే అని గుర్తుచేశారు,అటవీ చట్టాల్లో ఉన్నది ఒకటి, అధికారులు అమలు చేసేది మరొకటి అని గుర్తుచేశారు. సమావేశానికి ముందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చిన రాష్ట్ర కమిషన్ బృందానికి ఎమ్మెల్యే స్వాగతం పలికారు,ఇక్కడి సమస్యల పైన వివరించారు,అనంతరం ఉట్నూర్ లోని హార్టికల్చర్ కి చేరుకున్న బృందం ఇక్కడి పెరిగే ప్రత్యేక చెట్ల మొక్కలను వాటి సాగు, ఫార్మ్ ద్వారా లాభాలు,పెట్టుబడి, ఎఫ్ బి ఓ "ఎస్ ల పట్ల అధికారులు బృందానికి వివరించారు.హార్టికల్చర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్లాంటేషన్ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు,కమిషన్ బృందం,ఎమ్మెల్యే అధికారులు ప్రతి ఒక్కరు ఒక్కో మొక్క నాటారు.ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిషన్ చైర్మెన్ కోదండ రెడ్డి, భవాని రెడ్డి,అడ్వకేట్ సునీల్,ఐటిడిఎ పీవో మంద మకరంద హార్టికల్చర్ అధికారులు మార్కెట్ కమిటీ జైనూర్,ఇంద్రవెల్లి,ఖానాపూర్ చైర్మెన్లు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

**ఏజెన్సీరైతుల సమస్యల్ని పరిష్కరిస్తాం, చైర్మన్ కోదండ రెడ్డి వెల్లడి :** ఖానాపూర్ నియోజకవర్గం లోని ఏజెన్సీ ప్రాంతాల్లో గల రైతు సమస్యల్ని తీరుస్తామని తెలంగాణ రైతు సంక్షేమ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు శుక్రవారం నియోజకవర్గంలోని ఉట్నూరు మండల కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొని రైతు సమస్యలపై ఎమ్మెల్యే పటేల్ తెలిపిన వాటికి స్పందిస్తూ ఏజెన్సీ భూములు అటవీశాఖ అధికారుల ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రైతు ప్రభుత్వంగా రైతే రాజును చేసే క్రమంలో ఈ ఏజెన్సీ ఏరియాలోని రైతులకున్న గిరిజన ఇబ్బందులను సాధ్యమైనంత త్వరలో తొలగిస్తామని అన్నారు.

## విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి భవిష్యత్తులో కెరీరే ముఖ్యం

- మస్కాపూర్ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సులో
- జడ్జి కుమారి భవిష్య వెల్లడి



**ఖానాపూర్ ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ సమయాన్ని వృధా చేసుకోకుండా భవిష్యత్తులో కెరీరే ముఖ్యంగా పాటుపడాలని ఖానాపూర్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ (ఎంఎల్ఎస్సి) చైర్‌పర్సన్ ఖానాపూర్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కుమారి భవిష్య విద్యార్థుల ఉద్దేశించి అన్నారు మండలంలోని మస్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు శనివారం నిర్వహించారు.

ఈ సందర్భంగా మేజిస్ట్రేట్ కుమారి భవిష్య మాట్లాడుతూ విద్యార్థులు తమ దృష్టిని సమయాన్ని చదువు వ్యక్తిత్వ వికాసానికి వినియోగించాలని విద్యార్థులకు సూచించారు.

సీనియర్ న్యాయవాది వెంకట్ మహేంద్ర మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి బాల్య వివాహం చట్టం , బాల కార్మికుల చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని, చట్టాల పరిజ్ఞానం మంచి పౌరులుగా ఎదగడానికి ఎంతో అవసరమని తెలిపారు. మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ సహ కార్యదర్శి బాశెట్టి శివ మాట్లాడుతూ, విద్యార్థి జీవితంలో క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఉందని, అందరూ బాగా చదివి తమ గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్ జి. నరేంద్రనాథ్ మాట్లాడుతూ, పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు, వేధింపులు లేదా సమస్యలు ఎదురైనా భయపడకుండా టోల్ ఫ్రీ చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098కు కాల్ చేసి సహాయం పొందవచ్చని విద్యార్థులకు తెలిపారు షబ్బీర్ పాషా మాట్లాడుతూ, విద్యార్థులకు "గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్" గురించి అవగాహన కల్పించడం ఎంతో అవసరమన్నారు

ఈ కార్యక్రమంలో ఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మట్టేరి రాజశేఖర్ గ్రామ సర్పంచ్ దొనికేని లక్ష్మీ దయానంద్ సీనియర్ న్యాయవాది వెంకట్ మహేంద్ర బక్కశెట్టి కిషోర్ సహకార దర్శి బాశెట్టి శివ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు జి. నరేంద్రనాథ్ షబ్బీర్ పాషా,భూమి రవి ఖదీర్ రాజశేఖర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాడీ శ్రీనివాస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయాధికారి భవిష్యని, భారతదేశం అధ్యక్షులు మట్టిని రాజశేఖర్ ని పాఠశాల తరఫున సన్మానించారు విద్యార్థులకు చట్టం హక్కుల పట్ల అవగాహన కల్పించడం హర్షనీయమని ఈ మేరకు న్యాయాధికారికి తదితర న్యాయవాదులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



**బోథ్, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి) :** మండలంలోని ధన్నూర్ బి గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ చేనేత నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు ఆసాల సదాశివ్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు ప్రభుత్వం ఆర్థిక సహాయ సహకారులతో పాటుగా పింఛన్‌ను అందించాలని డిమాండ్ చేశారు. అలాగే చేనేత వస్త్రాలకు ప్రభుత్వపరంగా ప్రచారం కల్పించాలని కోరారు. ముఖ్యంగా ప్రతి పద్మశాలి బిడ్డా చేనేత వస్త్రాలను ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు సంతోష్ నరసయ్య నారాయణ ఎర్రన్న గణేష్ రాజేశ్వర్ సాయికిరణ్ సురేష్ కుల బంధువులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యపై వెంటనే స్పందించిన ఆడే గజేందర్

**- కుప్టిలో నూతన బోర్వెల్ ఏర్పాటు**



**నేరడిగొండ, ఆగస్టు 07 (ప్రజా జ్యోతి) :** మండలంలోని కుప్టి గ్రామంలో తీవ్రంగా వేధిస్తున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. గ్రామంలో తాగునీరు లేక ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానిక నాయకులు బోథ్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఆడే గజేందర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను గ్రహించిన ఆయన తక్షణమే స్పందించి, స్వయంగా చొరవ తీసుకుని గ్రామంలో నూతన బోర్‌వెల్‌ను వేయించారు. తాగునీటి ఎద్దడిని గుర్తించి వెంటనే స్పందించి బోర్‌వెల్ వేయించడంతో గ్రామస్తులు ఆడే గజేందర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లక్ష్మణ్, పిఏసిఎస్ చైర్మన్ మందుల రమేష్, బోథ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీరామోజీ నారాయణ, నాయకులు దూర్కి మురళి గౌడ్, వార్డు సభ్యురాలు బొజ్జ వనిత నారాయణలతో పాటు గ్రామ ప్రజలు రాజు, విజయ్, సంజీవ్ మరియు స్థానికులు పాల్గొన్నారు.

## పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రహదారిపై ప్రమాదకరంగా ఉన్న గుంత పూడ్చివేత




**జన్నారం, ఆగస్ట్ 7 (ప్రజాజ్యోతి) :** ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జన్నారం మండల కేంద్రంలోని ధర్మారం మూలమలుపు వద్ద ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా ఉన్న గుంతను శుక్రవారం పూడ్చివేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ముడుగు ప్రవీణ్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా ఉన్న గుంత వలన వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు చర్యలు తీసుకపోవడంతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుంతను పూడ్చివేసి వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందులు కలగకుండా చేశామని తెలిపారు. గుంతను పూడ్చివేసిన ఫౌండేషన్ సభ్యులను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మున్వర్ అలీ ఖాన్, కొత్త శ్రీనివాస్ గుప్తా, విష్ణు, రవి, కొమురవెల్లి లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## కడెం నీటిని విడుదల చేయాలని తప్పలాపూర్ రైతుల రాస్తారోకో




**జన్నారం, ఆగస్ట్ 7 (ప్రజాజ్యోతి) :** కడెం ప్రాజెక్టు నుండి వెంటనే కాలువలకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండలంలోని తపాలాపూర్ గ్రామానికి చెందిన రైతులు తపా లపూర్ ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా రైతు కమ్మల విజయ ధర్మ మాట్లాడుతూ వరి నారు ఎదుగినందున వరి నాట్లు వేసేందుకు ఆలస్యం అవుతుందని వెంటనే అధికారులు కడం ప్రాజెక్టు నుండి సాగు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాస్తారోకో చేస్తున్న విషయం తెలుసుకున్న ఎస్.ఐ ఉదయ్ కిరణ్ అక్కడికి వెళ్లి ప్రాజెక్టు ఈ ఈ తో ఫోన్ లో రైతులతో మాట్లాడించడం వలన రైతులు రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో రైతులు అల్లముల శ్రీనివాస్,సప్ప చంద్రయ్య,మల్లేష్ లక్ష్మణ్ గౌడ్,జాడి నర్సయ్య,గోపాల్,కొప్పు రవి,ఇతర రైతులు పాల్గొన్నారు.

# శ్రీనిధి రుణాల ఎగవేతపై కఠిన చర్యలు

- బ్యాంకులకు చెల్లించని వారిపై రెవెన్యూ రికవరీ యాక్ట్.. క్రిమినల్ కేసులు
- ఆగస్టు 14లోగా ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి): మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న శ్రీనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. స్వయం సహాయక సంఘాల సభ్యుల నుంచి రుణాల వసూళ్లు చేసి బ్యాంకులకు జమ చేయకుండా దుర్వినియోగానికి పాల్పడిన వారిపై రెవెన్యూ రికవరీ యాక్ట్ అమలు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో శ్రీనిధి జోనల్ మేనేజర్ టి.వి. రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో రుణాల మంజూరు, గ్రౌండింగ్, రికవరీ పురోగతిని సమీక్షించారు. జిల్లాలో



రుణాల వసూళ్ల శాతం ఆశించిన స్థాయిలో లేదని, రుణాలు మొండి బకాయిలుగా మారకుండా ఏపీఎంలు, వీఓలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒక సంఘంలో కొందరు రుణాలు చెల్లించకపోతే మిగతా సభ్యులకు కూడా బ్యాంకు రుణాలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతుందని వివరించారు. కొలతలు తీసుకున్న తర్వాతే యూనిఫాం కుట్టాలి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆగస్టు 14లోగా కనీసం ఒక జత ఏకరూప దుస్తులు అందజేయాలని ఏటీఎంలను కలెక్టర్ ఆదేశించారు. కొందరు టైలర్లు విద్యార్థుల కొలతలు తీసుకోకుండానే యూనిఫాంలు కుట్టి అందిస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని, దీంతో దుస్తులు సరిపోక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రతి విద్యార్థి కొలతలు తీసుకుని వాటికి అనుగుణంగానే యూనిఫాంలు కుట్టాలని స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్. ఖీమ్య నాయక్, ఇన్‌చార్జి పీడీ డీఆర్‌డీఓ రామమహేశ్వర రెడ్డి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఇందిర, ఏపీడీ సరోజ, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తికి ఈఎస్ఐ ఆస్పత్రి ఇవ్వండి

- మంత్రి వివేక్‌ను కోరిన ఎమ్మెల్యే మేఘారెడ్డి.. ఐటీఐ హబ్ మంజూరిపై కృతజ్ఞతలు

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి): వనపర్తి జిల్లాలో కార్మికులు, అసంఘటిత రంగ ఉద్యోగులు, వారి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లా కేంద్రంలో అత్యాధునిక ఈఎస్ఐ ఆస్పత్రిని మంజూరు చేయాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి ఛాంబర్‌లో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లాలో వేలాది మంది ఈఎస్ఐ లబ్ధిదారులు వైద్య సేవల కోసం ఇతర జిల్లాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వనపర్తిలోనే ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటు



చేస్తే కార్మికులకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా వనపర్తికి రూ.241 కోట్లతో ఐటీఐ హబ్ మంజూరు చేసినందుకు మంత్రి వివేక్ వెంకటస్వామికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లా యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. అలాగే పాలమూరు–రంగారెడ్డి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కాలువల నిర్మాణంలో వెలికితీసిన రాళ్లను పారదర్శకంగా వేలం వేసి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై కూడా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అనంతరం పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన రాళ్ల నిర్వహణ అంశంపై కాంట్రాక్టర్లు, ఫీల్డ్ నిర్వాహకులు, మైనింగ్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని పలు సూచనలు చేసినట్లు వెల్లడించారు.

## వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి:ఇరిగేషన్ ఎస్ఈ కేశవరావు

గద్వాల ఆగస్టు 07(ప్రజా జ్యోతి ప్రతినిధి) :ఎల్‌నినో ప్రభావం,వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రానున్న రోజుల్లో వర్షపాతం తగ్గి నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని ఇరిగేషన్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ) కేశవరావు ఒక ప్రకటనలో



సూచించారు.ప్రస్తుతం జూరాల ప్రాజెక్టుకు వరద నీరు రావడంతో చెరువులను నింపడం, తాగునీటి అవసరాల కోసం కాల్వల ద్వారా నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. అయితే,ఈ నీటి విడుదల వరద ప్రవాహం కొనసాగినంత వరకు మాత్రమే ఉంటుందని, వరద తగ్గిన వెంటనే నిలిపివేయబడుతుందని స్పష్టం చేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో వాతావరణ శాఖ అంచనాల ప్రకారం రానున్న రోజుల్లో వర్షాలు తగ్గే అవకాశం ఉందని, కొత్తగా వరదలు వచ్చే సూచనలు లేవని పేర్కొన్నారు.అందువల్ల ప్రస్తుతం కాల్వల ద్వారా విడుదల చేస్తున్న నీరు వ్యవసాయ అవసరాల కోసం కాదని రైతులు గుర్తించాలని సూచించారు.కాల్వల్లో నీరు వస్తోందనే కారణంతో పూర్తి పంటకాలం పాటు నీటి విడుదల కొనసాగుతుందని భావించి అధిక నీటి అవసరమయ్యే పంటలను సాగు చేయవద్దని హెచ్చరించారు.నీటి విడుదల పరిమిత కాలానికి మాత్రమే ఉంటుందని, వరద తగ్గిన వెంటనే నిలిపివేస్తామని రైతులు గమనించాలని కేశవరావు విజ్ఞప్తి చేశారు.

# చేనేతకు చేయూత.. స్థానిక నేతన్నలకు కలెక్టర్ భరోసా

- జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత ఉత్పత్తుల కొనుగోలుకు జిల్లా యంత్రాంగం ప్రోత్సాహం

మహబూబ్‌నగర్, ఆగస్టు 7 ( ప్రజా జ్యోతి బ్యూరో ): చేనేత రంగ అభివృద్ధికి జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సహకారం అందిస్తుందని జిల్లా



కలెక్టర్ ఖుష్బూ గుప్తా పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, చేనేత కార్మికుల శ్రమ, నైపుణ్యాన్ని కొనియాడారు. చేతితో నేసిన ప్రతి వస్త్రం కళాత్మకత, సంప్రదాయం, నాణ్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన గద్వాల్, నారాయణపేట చేనేత ఉత్పత్తులు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందాయని కలెక్టర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా చేనేత కార్మికులకు గరిష్ట ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మహబూబ్‌నగర్ శిల్పారామంలో స్థానిక చేనేత ఉత్పత్తుల విక్రయానికి ప్రత్యేక స్టాళ్ల కేటాయింపునకు ప్రాధాన్యం ఇస్తామని, ఆసక్తి ఉన్న చేనేత కార్మికులు హ్యాండ్లూమ్ శాఖ అధికారుల వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయి ప్రభుత్వ కార్యక్రమాల్లో చేనేత ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయాల కోసం ఉచిత స్టాళ్లు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. జిల్లాకు విచ్చేసే విశిష్ట అతిథులకు అందించే శాలువాలు, బహుమతులను స్థానిక చేనేత కార్మికుల నుంచే కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా నేతన్నల నుంచి ఉత్పత్తులు కొనుగోలు చేసే విధానాన్ని ప్రోత్సహిస్తామని స్పష్టం చేశారు. చేనేత కార్మికుల సమస్యలు తెలుసుకునేందుకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించడంతో పాటు అవసరమైతే గ్రామాల్లో



పర్యటించి వారితో ప్రత్యక్షంగా మాట్లాడతామని హామీ ఇచ్చారు. ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని మాట్లాడుతూ చేనేత వస్త్రాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ప్రతి చేనేత వస్త్రం వెనుక కార్మికుల అపారమైన శ్రమ, నైపుణ్యం దాగి ఉంటుందని పేర్కొంటూ, చేనేత వస్త్రాల వినియోగాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు కలెక్టర్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. జిల్లాలో ఎంపికైన ఉత్తమ చేనేత కార్మికులను సన్మానించారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల ప్రదర్శన స్టాళ్లను కలెక్టర్ సందర్శించి, నారాయణపేట, గద్వాల కాటన్ చీరలను పరిశీలించారు. వాటి తయారీ ఖర్చు, విక్రయ ధరల గురించి కార్మికులను అడిగి తెలుసుకున్నారు. చీరల నాణ్యతను ప్రశంసించిన ఆమె స్వయంగా కొన్ని చీరలను కొనుగోలు చేశారు. జిల్లా అధికారులు, ఉద్యోగులు కూడా చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి స్థానిక నేతన్నలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, జిల్లా హ్యాండ్లూమ్ అభివృద్ధి అధికారి రాజేష్, చేనేత సంఘాల నాయకులు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్ గేట్ నుంచి కార్యాలయం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.

# 2047 లక్ష్యాలకు యువశక్తి-పరిశోధన-ఆవిష్కరణలే పునాది: మంత్రి జూపల్లి కృష్ణారావు

ప్రభుత్వ విద్య, వైద్యాన్ని బలోపేతం చేస్తేనే వికసిత్ భారత్ లక్ష్యం – గ్రామీణ భారత్ అప్పుల ఊబి నుంచి బయటపడాలని పిలుపు

హైదరాబాద్, ఆగస్టు 7(ప్రజా జ్యోతి బ్యూరో ): స్వాతంత్ర్య శతాబ్ది నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన, స్వావలంబన కలిగిన విజ్ఞాన దేశంగా తీర్చిదిద్దడంలో యువత, శాస్త్రీయ పరిశోధనలు, సాంకేతిక ఆవిష్కరణలే కీలక చోదకశక్తులని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.

కన్హా శాంతి వనంలో పాలమూరు విశ్వవిద్యాలయం, కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు "విజన్ ఇండియా–2047: ఇంటిగ్రేటింగ్ సైన్స్, ఇన్నోవేషన్ అండ్ యూత్ ఎంపవర్మెంట్" ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి, దేశ అభివృద్ధిలో యువశక్తి పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య శతాబ్ది నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే శాస్త్రీయ పరిశోధనలు, సాంకేతిక ఆవిష్కరణలు, యువత సామర్థ్యాల సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్, బయోటెక్నాలజీ, సెమీకండక్టర్లు, పునరుత్పాదక ఇంధనం, అంతరిక్ష సాంకేతికత, స్టార్టప్‌ల వంటి రంగాలే భవిష్యత్ ఆర్థిక వ్యవస్థను నిర్దేశిస్తాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తోందని తెలిపారు. ఇందుకోసం క్యూర్, ప్యూర్, రేర్, విమెన్ – లెడ్ డెవలప్మెంట్ అనే నాలుగు అభివృద్ధి స్తంభాలపై ప్రభుత్వం దృష్టి సారించిందని వివరించారు. ఈ విధానం ప్రాంతీయ సమతుల్య అభివృద్ధి, వ్యవసాయ ప్రగతి, పారిశ్రామిక వృద్ధి, సామాజిక సమగ్రతకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఆర్థికాభివృద్ధితో పాటు సమాజంలో ఆలోచనా విధానంలోనూ మార్పు రావాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. గ్రామీణ భారతం ఇప్పటికీ అప్పుల ఊబిలో చిక్కుకుపోవడం ఆందోళనకరమని పేర్కొంటూ, దేశంలో అక్షరాస్యతను ఆశించిన స్థాయికి తీసుకెళ్లలేకపోయామని అన్నారు.

కార్పొరేట్ విద్య, వైద్యం వైపు అధికంగా మొగ్గు చూపడం, వివాహాలు, కుటుంబ వేడుకలను ఆడంబరంగా నిర్వహించే సామాజిక ధోరణి కారణంగా అనేక కుటుంబాలు అప్పుల పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు నాణ్యమైన ప్రభుత్వ విద్య, వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం, వాటిని మరింత బలోపేతం చేయడం ద్వారానే వికసిత్ భారత్–2047, రైజింగ్ తెలంగాణ–2047 లక్ష్యాలను చేరుకోవచ్చని స్పష్టం చేశారు.






సామాజిక రుగ్మతలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం త్వరలో 'ప్రభాత భేరి' కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

విశ్వవిద్యాలయాలు కేవలం బోధనా కేంద్రాలుగానే కాకుండా పరిశోధన, ఆవిష్కరణలు, పారిశ్రామికవేత్తల తయారీ, సమాజాభివృద్ధికి కేంద్రాలుగా ఎదగాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం–విశ్వవిద్యాలయాలు–పరిశ్రమల మధ్య సమన్వయం బలోపేతమైతే యువతకు నాణ్యమైన విద్య, నైపుణ్యాభివృద్ధి, పరిశోధన అవకాశాలు, ఉపాధి విస్తరిస్తాయని తెలిపారు. జాతీయ సదస్సులో జరిగే మేధోమథనం, చర్చలు దేశం, రాష్ట్రం నిర్దేశించుకున్న 2047 అభివృద్ధి లక్ష్యాల సాధనకు ఆచరణాత్మక మార్గదర్శకాలు అందిస్తాయని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆశాభావం వ్యక్తం చేశారు.

## గద్వాల చేనేత బ్రాండ్ పరిరక్షణకు కృషి చేస్తాం:ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల,ఆగస్టు 7(ప్రజా జ్యోతి ప్రతినిధి): భౌగోళిక గుర్తింపు (జీఐ) పొందిన గద్వాల చేనేత జరీ చీరల ప్రత్యేకతను కాపాడుకోవడంతో పాటు చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకుంటామని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు.జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం చేనేత,జౌళి శాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.పట్టు,కాటన్ సమ్మిళితంగా నేసే గద్వాల చేనేత జరీ చీరలు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందాయని,ఈ వారసత్వాన్ని భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఇటీవల ఎన్నికైన చేనేత సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.త్వరలో సంఘాల ప్రతినిధులతో కలిసి బ్యాంకర్లతో సమావేశాలు నిర్వహించి చేనేత కార్మికులకు రుణ సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు చేపడతామని చెప్పారు.ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి చేనేత కార్మికుడికి అందేలా జియో ట్యాగ్ నంబర్ల జారీ ప్రక్రియ కొనసాగుతోందన్నారు.భవిష్యత్ తరాలు కూడా చేనేత వృత్తిలో ఆర్థికంగా అభివృద్ధి చెందేలా గద్వాల చేనేత రంగాన్ని మరింత పటిష్టం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వ్యవసాయం తర్వాత దేశంలో అత్యధిక మంది జీవనాధారంగా చేనేత వృత్తిని కొనసాగిస్తున్నారని,స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో మహాత్మా గాంధీ విదేశీ వస్త్రాలను బహిష్కరించి స్వదేశీ చేనేతను ప్రోత్సహించిన విషయాన్ని గుర్తు చేశారు.గద్వాల సంస్థానాధీశులు శతాబ్దం క్రితమే స్థానిక చేనేత కళాకారులను బెనారస్‌కు పంపించి నైపుణ్యాభివృద్ధికి ప్రోత్సహించారని వివరించారు.అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ,నేతన్నకు భరోసా,చేయూత,త్రిఫ్ట్ ఫండ్, భీమా తదితర పథకాల ద్వారా ప్రభుత్వం చేనేత కార్మికుల అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు.కొత్తగా ఎన్నికైన చేనేత సహకార సంఘాలు బాధ్యతాయుతంగా పనిచేసి కార్మికుల సంక్షేమానికి తోడ్పడాలని సూచించారు.ఆధునిక మార్కెట్ అవసరాలకు అనుగుణంగా చేనేత వస్త్రాలను రూపొందిస్తే మార్కెటింగ్ అవకాశాలు మరింత విస్తరిస్తాయని అన్నారు.జిల్లాకు చెందిన చేనేత కార్మికుల రూ.14.23 కోట్ల రుణాలను ప్రభుత్వం ఇటీవల మాఫీ చేసిందని తెలిపారు.మాస్టర్ వీవర్స్,సహకార సంఘాల ప్రతినిధులు కార్మికుల పిల్లల విద్య,వైద్య అవసరాలకు సామాజిక బాధ్యతగా సహకరించాలని కోరారు.కార్యక్రమంలో జోగులాంబ గద్వాల,వనపర్తి,నాగర్‌కర్నూల్ జిల్లాలకు చెందిన కొత్తగా ఎన్నికైన చేనేత సహకార సంఘాల





అధ్యక్షులు,సీనియర్ చేనేత కార్మికులను ఎమ్మెల్యేతో పాటు ఇతర అతిథులు సన్మానించారు.జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన,ఉపన్యాస పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు,జ్ఞాపికలు అందజేశారు.అలాగే రూ.85 లక్షల విలువైన 'నేతన్న భద్రత' చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అంతకుముందు అంబేద్కర్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు చేనేత దినోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి–బోయ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప,గద్వాల మున్సిపల్ చైర్‌పర్సన్ జయలక్ష్మి,జిల్లా చేనేత జౌళి శాఖ ఏడీ ఇందిర,ప్రజాప్రతినిధులు, చేనేత సహకార సంఘాల అధ్యక్షులు,మాస్టర్ వీవర్స్,చేనేత కార్మిక సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు అధిక ఆదాయం

ఎల్‌నినో పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

వనపర్తి, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి): ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు వరి సాగుకు బదులుగా ఆయిల్‌పామ్ వంటి అధిక ఆదాయం అందించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. గోపాల్‌పేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన రైతు భాను పొలంలో జిల్లా ఉద్యానశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయిల్‌పామ్ మొక్కల నాటే కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మొక్కను నాటి నీరు పోశారు. రైతుతో మాట్లాడిన కలెక్టర్ నాలుగు ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేపడుతున్నట్లు, బోర్ నీటితో సాగు చేయనున్నట్లు తెలుసుకున్నారు. నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాల్సిన అవసరం ఉందని, ఆయిల్‌పామ్ రైతులకు దీర్ఘకాలికంగా అధిక ఆదాయం అందించే వాణిజ్య పంట అని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, సాంకేతిక సూచనలను సద్వినియోగం చేసుకుని ఆయిల్‌పామ్ సాగును విస్తరించాలని రైతులకు సూచించారు. గ్రామాల వారీగా రైతులకు అవగాహన కల్పిస్తూ ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్‌పామ్ సాగు చేపట్టిన రైతు భానును అభినందించిన కలెక్టర్, తన అనుభవాలను ఇతర రైతులతో పంచుకుని మరింత మంది రైతులు ఈ పంట వైపు మళ్లేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ సందర్భంగా రైతులు వ్యవసాయ భూములకు వెళ్లే రహదారి నిర్మించాలని కోరగా, బీవీజీ రామ్‌జీ పథకం కింద వ్యవసాయ రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో సుధీర్‌రెడ్డి, డీహెచ్ఎస్‌వో విజయ్‌భాస్కర్, తహసీల్దార్, ఎంపీడీవో, సర్పంచ్ లోకారెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## ములుగులో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో శుక్రవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించు కొని ములుగు జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు డిపి జనార్ధన్ మాట్లాడుతూ..చేనేత కుటుంబాల సంక్షేమమే మా లక్ష్యం.చేనేత వృత్తిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలని కోరారు.పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వలుపదాసు చంద్రశేఖర్ మాట్లాడుతూ..చేనేత అనేది మన సంస్కృతికి,సంప్రదాయానికి గుర్తింపు అని,చేనేత కార్మికుల కష్టాన్ని గుర్తించి అందరం చేనేత వస్త్రాలు ధరించాలని కోరారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బింగి శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి కె.వేణుగోపాల్,కందకట్ల సారయ్య, మోతె శ్రీనివాస్,కొండి సదానందం, కందకట్ల భాస్కర్,గోవిందరావు పేట అధ్యక్షుడు మాటేటి నాగేశ్వర్ రావు,తాళ్ల రాజవీరు,నామాల చంద్రమౌళి,చేరాల రాజలింగం, వలుపదాసు యాద గిరి,చుంచు రమేష్,ఆడెపు రాజు,ఏళ్ల మధు సూదన్,బంక మార్కండేయ,గుర్రం వేణు,అంకం సంజీవ,నాగుల రాజమౌళి,ఆడెపు కిరణ్,ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంచనాలకు అనుగుణంగా నాణ్యమైన పనులు చేపట్టాలి

: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి ఆగస్టు 07 (ప్రజాజ్యోతి) :** అంచనాలకు అనుగుణంగా నాణ్యమైన పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం, జిల్లాలోని పాలకుర్తి మండలం, గూడూరు గ్రామంలోని రెండు పడక గదుల లే అవుట్ లో చేపట్టిన రోడ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించి, దెబ్బతిన్న రోడ్ల నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా రోడ్డు కొలతలను ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్, రోడ్ల వెడల్పు, పొడవు, ఇతర కొలతలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రోడ్ల నిర్మాణానికి రూపొందించిన అంచనాల ప్రకారం పనులు చేపట్టాలని, ఎక్కడా నాణ్యతలో రాజీ పడవద్దని స్పష్టం చేశారు. లేఅవుట్ పరిసరాల్లో పేరుకుపోయిన బురద, చెత్తను వెంటనే తొలగించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. మొత్తం ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. నివాసితులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలను వేగవంతం చేయాలని చెప్పారు. 2 బీహెచ్‌కే లేఅవుట్‌లోని అంతర్గత రహదారులు, డ్రైనేజీ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా నిర్వహించాలని, పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో గృహ నిర్మాణ శాఖ పీడీ మాతృ నాయక్, నీటి పారుదల శాఖ ఈఈ ప్రవీణ్ కుమార్, గృహ నిర్మాణ శాఖ డీఈ చంద్ర శేఖర్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## సమీకృత వ్యవసాయ విధానంతో రైతులు అధిక ఆదాయం పొందాలి

– జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 07 (ప్రజాజ్యోతి) :** వ్యవసాయంతో పాటు పౌల్ట్రీ, ఉద్యానవనం, పశుసంవర్ధక వంటి అనుబంధ రంగాలను సమన్వయం చేసుకుంటూ సమీకృత వ్యవసాయ విధానం చేపడితే రైతులకు ఏడాది పొడవునా ఆదాయం లభిస్తుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం, జిల్లాలోని పాలకుర్తి మండలం, గూడూరు గ్రామంలో రైతు సంపత్ నిర్వహిస్తున్న సమీకృత వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, పంటలు, పౌల్ట్రీ యూనిట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా జొన్న, పత్తి, బెండ సాగు వివరాలను రైతును అడిగి తెలుసుకున్నారు. సుమారు ఒకటిన్నర ఎకరాల్లో జొన్న, బెండ పంటలు సాగు చేస్తున్నట్లు రైతు వివరించారు. ప్రస్తుతం ఎన్ని కోళు ఉన్నాయని రైతును అడుగగా, రైతు సంపత్ సుమారు 6,000 కోళ్లు ఉన్నాయని కలెక్టర్ కు తెలిపారు. కోడి మార్కెట్ ధర, కిలో చికెన్ ధర, కోళ్లకు అందిస్తున్న దాణా, తాగునీటి నిర్వహణ, ఒక్క బ్యాచ్ పెంపకానికి పట్టే కాల వ్యవధి వంటి అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. రైతు స్పందిస్తూ కోళ్ల పెంపకంలో ఒక బ్యాచ్ జీవిత చక్రం సుమారు 41 నుంచి 45 రోజుల వరకు ఉంటుందని వివరించారు. పౌల్ట్రీ నిర్వహణలో అయ్యే వ్యయం, విద్యుత్ వినియోగం, కరెంట్ బిల్లులు, దాణా ఖర్చులు, మార్కెట్ పరిస్థితులు, విక్రయ విధానం వంటి అంశాలను కూడా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సమీకృత వ్యవసాయ విధానంలో ఒకే క్షేత్రంలో పంటల సాగుతో పాటు పౌల్ట్రీ వంటి అనుబంధ కార్యకలాపాలు చేపట్టడం వల్ల ఆదాయ వనరులు పెరుగుతాయని, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా రైతులు తమ వ్యవసాయాన్ని విభిన్నీకరించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలనలో డీఏఓ అంబికా సోనీ, కేవీకే శాస్త్రవేత్త రమ్య, ఇతర వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం





### చీరల పంపిణీలో ఎమ్మెల్యే నాగరాజు

**హసన్‌పర్తి, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం ఎర్రగట్టుగుట్ట వెంకటేశ్వర కల్యాణ మండపంలో 65, 66వ డివిజన్ లకు చెందిన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతం, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ఇందిరమ్మ చీరల పథకాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా పారదర్శకంగా, ప్రణాళికాబద్ధంగా పంపిణీ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ అభ్యున్నతిలో మహిళల పాత్ర కీలకమని, పిల్లలకు నాణ్యమైన విద్య అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని సూచించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు తదితర సంక్షేమ పథకాల లబ్ధిని మహిళల పేరుతోనే అందిస్తూ ప్రభుత్వం వారికి ప్రాధాన్యం కల్పిస్తోందని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.

కార్యక్రమంలో 66వ డివిజన్ అధ్యక్షుడు కిరణ్, 65వ డివిజన్ అధ్యక్షుడు సునీల్, ఆత్మకూరు మార్కెట్ ఉపాధ్యక్షుడు తిరుపతి, మండల అధ్యక్షుడు అశోక్ కుమార్, మహిళా అధ్యక్షురాలు జోరిక పూల, మహిళా ఉపాధ్యక్షురాలు స్వాతి, మాజీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకుడు వీసం సురేందర్ రెడ్డి, వంగపహాడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు మెరుగు రాజేష్ గౌడ్, మండల, డివిజన్ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ ఆపరేటర్లకు సూపర్ న్యూమరీ పోస్టులు ఇచ్చి సర్దుబాటు చేయాలి

- తహశీల్దార్ కార్యాలయాల్లో గత కొన్నేళ్లుగా సేవలు చేస్తున్నాం
- మమ్మల్ని తొలగించడం బాధాకరం
- కంప్యూటర్ ఆపరేటర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు రమేష్



**వెంకటాపూర్/ములుగుజిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తహశీల్దార్ కార్యాలయాల్లో గత కొన్నేళ్లుగా కంప్యూటర్ ఆపరేటర్లుగా తాము పని చేస్తున్నామని,అలాంటి మమల్ని తొలగించడం సరైంది కాదని కంప్యూటర్ ఆపరేటర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు భూపెల్లి రమేష్ అన్నారు.ఈ మేరకు శుక్రవారం ఆయన వెంకటాపూర్ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు.నిరుపేద కుటుంబాలకు చెందిన తాము గత 20 ఏళ్లుగా తహశీల్దార్ కార్యాలయాల్లో కంప్యూటర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్నామని తెలిపారు.అలాంటి మమల్ని నిర్దాక్షిణ్యంగా తొలగించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. తహశీల్దార్ కార్యాలయాల్లో సర్టిఫికెట్లతోపాటు ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ప్రతి పనిని తామే చేశామని అన్నారు.ఎన్నికల్లో గెలిచాక తాత్కాలిక ఉద్యోగులను పర్మనెంట్ చేస్తామని చెప్పిన ప్రభుత్వం మాట తప్పడమే కాకుండా పర్మనెంట్ చేయక పోవడంతోపాటు మిమ్మల్ని తొలగించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.గత కొన్ని నెలలుగా చేసిన పనికి సైతం జీతాలు రాలేదని,అప్పులు చేసి మరి కుటుంబాలను పోషించుకోవడం జరుగు తుందని అన్నారు.రెవెన్యూ శాఖలో సుమారు 5వేలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని,విఆర్ఏలకు అవకాశం ఇచ్చిన విధంగా తమ 20 ఏళ్ల సేవలను దృష్టిలో ఉంచుకొని సూపర్ న్యూమరీ పోస్టులు ఇచ్చి కంప్యూటర్ ఆపరేటర్లను సర్దుబాటు చేయాలని కోరారు.ఇప్పటికైనా ప్రభుత్వం,రెవెన్యూ శాఖ అధికారులు స్పందించి కంప్యూటర్ ఆపరేటర్లకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

# శ్రీ వేద పాఠశాలలో ముందస్తు బోనాలు..

– పోతరాజులు, శివసత్తుల వేషధారణలో విద్యార్థులు..

**శాయంపేట ఆగస్టు 7 ప్రజాజ్యోతి :** శాయంపేట మండలం పెద్దకోడేపాక గ్రామంలోని శ్రీ వేద పాఠశాలలో శుక్రవారం ముందస్తు బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు పోతరాజు, శివసత్తుల వేషధారణలో అలరించారు. పోచమ్మ తల్లికి బోనాలు సమర్పిస్తూ సంప్రదాయబద్ధంగా నిర్వహించడంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా హెచ్ఎం విజయ్ మాట్లాడుతూ బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ప్రధాన పండుగ అని పేర్కొన్నారు. పండుగ విశిష్టత, ఆచారాల గురించి విద్యార్థులకు వివరించి, మన సంస్కృతిని భావితరాలకు చేరవేయాల్సిన బాధ్యత అందరిదని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రియాంక, కీర్తిరెడ్డి, సౌందర్య, వేదతో పాటు విద్యార్థులు



పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# చేనేతకు చేయూతే ప్రభుత్వ ధ్యేయం

**774 మంది నేతన్నలకు రూ.24 లక్షల 'చేనేత భరోసా'**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి) :** చేనేత కార్మికుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

చేనేత భారతీయ సంస్కృతి, సంప్రదాయం, కళాత్మక నైపుణ్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణలో, ముఖ్యంగా వరంగల్‌కు చేనేత రంగంలో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. చేనేత ఉత్పత్తులకు మార్కెట్ విస్తరణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, కొత్త డిజైన్లు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, ముడి సరుకు, రుణాలు, బీమా, సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రజలు చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి నేతన్నలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లాలోని చేనేత కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా చేనేత రంగ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక (డీపీఆర్) రూపొందించి అందించాలని అధికారులకు, చేనేత సంఘాల ప్రతినిధులకు సూచించారు.జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఎమ్మెల్యే సూచనల మేరకు చేనేత సంక్షేమానికి సంబంధించిన డీపీఆర్‌ను సిద్ధం చేసి సమర్పించాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లాలోని 774 మంది లబ్ధిదారులకు 'చేనేత భరోసా' పథకం కింద రూ.24 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే, ఇన్‌చార్జి కలెక్టర్ పంపిణీ చేశారు. అనంతరం చేనేత కార్మికులను సన్మానించడంతో పాటు చేనేతపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల విక్రయ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే చేనేత చీరను కొనుగోలు చేశారు. కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ జయరాజ్, ఏడీ విజయలక్ష్మి, చేనేత సంఘాల ప్రతినిధులు, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు అండగా కల్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ చెక్కులు

– ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
– పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి

**పరకాల, ఆగస్టు 07, (ప్రజా జ్యోతి) :** శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల టౌన్, పరకాల, నడికూడ, దామెర, ఆత్మకూరు మండలాల పరిధిలోని 56 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ఒ షాది ముబారక్ చెక్కులను టీపీసీసీ మాజీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్యతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు దనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు.పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పరకాల ఇందిరా మహిళా డైరీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్,నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరల పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్,సన్న బియ్యం పంపిణీ, మహాలక్ష్మి, గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.





### అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చెడు పాక యాకలక్ష్మిని పరామర్శించిన శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఆగస్టు 7 ప్రజాజ్యోతి :** ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చెర్రీ చికిత్స పొందుతున్న యాక లక్ష్మిని పరామర్శించిన శ్రీనివాస్ రెడ్డి. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం శివరామపురం' గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు చెడుపాక (సుతారి) యాకయ్య భార్య అయిన చెడుపాక యాకలక్ష్మి గత 15 రోజుల నుండి హైదరాబాద్ సూరారం సమీపంలో ఉన్న మల్లారెడ్డి హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటున్న సందర్భంగా చెడుపాక యాకలక్ష్మి నీ శుక్రవారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అంద చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుబి పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్,చెడుపాక కుమారస్వామి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సోదా పరామర్శ



**పరకాల,ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** పరకాల పట్టణంలోని బుడగ జంగాల కాలనీకి చెందిన పస్తం వసంత ఇటీవల పాము కాటుకు గురై మృతి చెందగా, ఆమె కుటుంబ సభ్యులను శుక్రవారం పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గూడెల్లి సదన్ కుమార్, మాజీ కౌన్సిలర్, సమన్వయ కమిటీ సభ్యుడు పోరండ్ల సంతోష్, ఏకు రాజు, బండి సదానందం గౌడ్, మార్క రఘుపతి గౌడ్, నాయకులు పస్తం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల



**ఆత్మకూరు,ఆగస్టు 7 (ప్రజాజ్యోతి) :** ఆత్మకూరు మండలానికి చెందిన వరంగల్ వాయిస్ రిపోర్టర్ సముద్రాల విజేందర్ తండ్రి సముద్రాల మొగిలి అకాల మరణం చెందడం పట్ల తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబాన్ని వారి నివాసంలో పరామర్శించి, సముద్రాల విజేందర్‌తో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని, కుటుంబానికి తన పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ చైర్మన్ మర్రి యాదవ్‌రెడ్డి, చిరంజీవి (బాబూమియా), స్వామి తదితరులు పాల్గొని, మొగిలి మృతి పట్ల తమ సంతాపాన్ని తెలియజేస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

హీటర్ తొలగిస్తుండగా విషాదం



**పర్వతగిరి, ఆగస్టు 07 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం తురకల సోమారం గ్రామంలో శుక్రవారం విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన షేక్ సలీమా (సుమారు 35) ఇంటి వద్ద విద్యుత్ హీటర్‌ను తొలగిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. స్థానికుల సమాచారం మేరకు, శుక్రవారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడిన సలీమాను కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వెంటనే వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలిసింది. ఈ ఘటనతో తురకల సోమారం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతురాలి కుటుంబ సభ్యుల రోదనలు హృదయవిదారకంగా మారాయి. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉండగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

## చేనేత కార్మికులకు లయన్స్ క్లబ్ సన్మానం

నకిరేకల్ ఆగస్టు 7 ప్రజా జ్యోతి

నకిరేకల్: జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ సెంటిన్నియల్ ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలోని చీమలగడ్డ కాలనీలో చేనేత






కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికుల సేవలను గుర్తించి వారిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ చైర్మన్, పాస్ట్ జోన్ చైర్మన్ లయన్ రావిరాల అశోక్, సెంటిన్నియల్ క్లబ్ అధ్యక్షుడు లయన్ సూదిరెడ్డి బాబురెడ్డి, కార్యదర్శి లయన్ యానాల రాంరెడ్డి, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ కంధాల ప్రేమనాథ్ రెడ్డితో పాటు క్లబ్ సభ్యులు లయన్ ఆదిరాల ప్రవీణ్, లయన్ కొడిదల శ్రీనివాస్, లయన్ అల్గుబెల్లి విజయ్ కుమార్ రెడ్డి, లయన్ చాట్ల నగేష్, లయన్ నిమ్మల సైదులు పాల్గొన్నారు. అలాగే చేనేత సంఘం అధ్యక్షుడు ముసం శ్రీనివాస్, పోశం నరహరి, చేరిపెల్లి సైదులు, రాపోలు నగేష్, సుంకి బిక్షపతి, పున్న నర్సింహా తదితరులు, పలువురు చేనేత కార్మికులు పాల్గొన్నారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను వినియోగించాలని ఈ సందర్భంగా కోరారు.

## ఆగస్టు 10న 'జైల్ బరో' కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**– సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ పిలుపు**

నడిగూడెం, ఆగస్టు 7, ప్రజా జ్యోతి:

కేంద్ర ప్రభుత్వ ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10న కోదాడలో నిర్వహించే దేశవ్యాప్త 'జైల్ బరో' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండసత్యనారాయణ పిలుపునిచ్చారునడిగూడెంలో



జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల అమలు, పంటలకు గిట్టుబాటు ధర, రుణమాఫీ, విద్యుత్ సవరణ బిల్లు, నూతన విత్తన చట్టాలు, లేబర్ కోడ్ ఉపసంహరణతో పాటు ఉపాధి హామీ పథకానికి తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్కే లతీఫ్ బాబు అధ్యక్షత వహించగా బీరవెల్లి సుధాకర్ రెడ్డి, ఎస్కే మస్తాన్, కేశగాని భద్రయ్య, సంపత్, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

– ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ ఆగస్టు 7 ప్రజాజ్యోతి

నకిరేకల్: 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని నకిరేకల్ పట్టణంలో నిర్వహించిన వేడుకలకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య





అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. దేశ ఆర్థిక వ్యవస్థతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో చేనేత కార్మికుల పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే అన్నారు. చేనేత వృత్తి కేవలం ఉపాధి మార్గం మాత్రమే కాకుండా తరతరాలుగా కొనసాగుతున్న వారసత్వ సంపద అని పేర్కొన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, వారి జీవనోపాధి మెరుగుపడేలా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం చేనేత కార్మికులకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## గుడిపల్లి, సింగరాజుపల్లి గ్రామ పంచాయతీ సిబ్బందికి చెక్కుల పంపిణీ

దేవరకొండ, గుడిపల్లి, ఆగస్టు 7,(ప్రజా జ్యోతి):

గుడిపల్లి మరియు సింగరాజుపల్లి గ్రామ పంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న



సిబ్బందికి టీఎస్-బీపాస్ ఖాతా ద్వారా మంజూరైన చెక్కులను ఈరోజు గ్రామ సర్పంచ్ కున్‌రెడ్డి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి సిబ్బందికి చెక్కులను అందజేసి మాట్లాడారు. గ్రామాల పరిశుభ్రత, అభివృద్ధి మరియు పరిపాలనలో పంచాయతీ సిబ్బంది నిరంతరం అందిస్తున్న సేవలు అభినందనీయమని ఆయన కొనియాడారు. సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం, పంచాయతీ పాలకవర్గం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అర్వపల్లి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అటవీ సంరక్షణకు పోలీస్-అటవీశాఖ సమన్వయం కీలకం

### ఆక్రమణలు,పోడు భూముల వివాదాలపై అప్రమత్తంగా ఉండాలి

సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 07(ప్రజాజ్యోతి):

సూర్యాపేట జిల్లాలో అటవీ సంపద పరిరక్షణకు పోలీస్,అటవీశాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ కె.నరసింహ ఆందోళనలు జరిగే అవకాశం ఉన్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అటవీశాఖ అధికారులకు సూచించారు.క్షేత్రస్థాయిలో ఉభయ శాఖలు సమన్వయంతో



అధికారులను ఆదేశించారు.అడవులను నాశనం చేయకుండా కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అడవుల విస్తీర్ణం పెరిగితేనే కరవు వంటి తీవ్ర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోవచ్చని ఆయన పేర్కొన్నారు.

శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అటవీశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎస్పీ మాట్లాడారు.అటవీ భూముల అక్రమ ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకోవాలని సూచించారు.ఎక్కడైనా అటవీ భూముల ఆక్రమణలు,పోడు భూములకు సంబంధించిన ధర్నాలు లేదా పనిచేస్తూ అడవుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఎస్పీ అన్నారు.అడవులకు సంబంధించిన సమస్యలను తరచూ సృష్టించే వ్యక్తులను ముందుగానే గుర్తించి,వారికి చట్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు.అలాగే పోలీస్,అటవీశాఖల్లో పెండింగ్‌లో ఉన్న పాత కేసులను వేగంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి (డీఎఫ్ఓ) దామోదర్ రెడ్డి,స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు,ఇన్‌స్పెక్టర్లు లక్ష్మీనారాయణ,అటవీశాఖ రేంజ్ అధికారులు ఆదిత్య,కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

కేతేపల్లి, ఆగస్టు 7ప్రజా జ్యోతి :

గ్రామ పంచాయతీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత






ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం కేతేపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి, సామర్థ్య వృద్ధిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, పచ్చదనం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా సమన్వయంతో పనిచేయాలన్నారు. పంచాయతీలకు కేటాయించిన నిధులను పారదర్శకంగా వినియోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక రీచ్ ఆదాయం..

### రోడ్డు మాత్రం గుంతలమయం

### పేరబోయినగూడెం గ్రామస్తుల అవస్థలు

### రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు, యువకులు, డిమాండ్

నాగారం ఆగస్టు 07 ప్రజా జ్యోతి.

నాగారం మండలంలోని పేరబోయినగూడెం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇసుక రీచ్ ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతున్నప్పటికీ గ్రామ రహదారి మరమ్మతులపై సంబంధిత అధికారులు దృష్టి సారించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గుంతలతో నిండిన రహదారిపై కాలినడక, బైక్‌లు, కార్లలో ప్రయాణించడం ప్రమాదకరంగా మారిందని, ప్రతిరోజూ రాకపోకల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. తరచూ ఈ రహదారిపై ప్రయాణించడం వల్ల వెన్నునొప్పి, నడుము నొప్పి వంటి సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు.వర్షాలు కురిసినప్పుడు గుంతల్లో నీరు నిలిచి ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోందని గ్రామస్తులు



చెబుతున్నారు. జిల్లా కలెక్టర్, మైనింగ్ శాఖ అధికారులు, సంబంధిత ప్రజాప్రతినిధులు స్పందించి రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టి గ్రామస్తుల సమస్యను పరిష్కరించాలని గ్రామ యువకులు, ప్రజలు కోరుతున్నారు.

## చేనేత కార్మికుల సంక్షేమానికి అండగా ఉంటాం: దైద రవీందర్

నకిరేకల్, ఆగస్టు 7: ప్రజా జ్యోతి:

12వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గంలో నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి



దైద రవీందర్ పాల్గొని చేనేత కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు పనిచేస్తున్న ప్రాంతాలను సందర్శించి, వారు చేనేత వస్త్రాలను తయారు చేసే విధానాన్ని పరిశీలించారు.

కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు, సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. చేనేత కార్మికులకు కుటుంబ సభ్యుడిగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని దైద రవీందర్ తెలిపారు. అనంతరం చేనేత కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియా డారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను తరతరాలకు అందించడంలో చేనేత కార్మికుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. చేనేత మన దేశ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని, ఎన్నో ఏళ్లుగా చేనేత రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న కార్మికుల సంక్షేమం, అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని దైద రవీందర్ హామీ ఇచ్చారు. చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని చేనేత కార్మికులందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ముషం శ్రీనివాస్, సుంకి యాదగిరి, చెరుపల్లి సైదులు, పోషం నర్సింహ, చెరుపల్లి యాదగిరి, ముషం నరేష్, పోషం లింగయ్య, వెంకటేశ్వర్లు, గంజి గోవర్ధన్, వీరస్వామి, రఘుపతి, పశుపతి, చిట్టిప్రోలు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సి సి కెమెరాల ప్రాముఖ్యత, మాదకద్రవ్యాల నివారణ పై అవగాహన సదస్సు

మిర్యాలగూడ, ఆగస్టు 07,( ప్రజాజ్యోతి ):

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు, శుక్రవారం డీటీఆర్‌బీ అధికారులతో కలిసి రూరల్ ఎస్ ఐ ఎం లక్ష్మయ్య ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది మిర్యాలగూడ మండలం లోని నందిపాడు, వాటర్‌ట్యాంక్ తండా, ఐలాపురం గ్రామాలలో పర్యటించారు. గ్రామ రహదారి భద్రత కమిటీ సభ్యులు, ఆయా గ్రామాల సర్పంచులు మరియు కౌన్సిలర్‌లతో





రహదారి భద్రతపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణలో వారి బాధ్యత లను వివరించడంతో పాటు, గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు యొక్క ప్రాముఖ్య తను, మరియు మాదక ద్రవ్యాల నివారణపై అవగాహనకల్పించారు .అనంతరం మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తించిన రెండు బ్లాక్ స్పాట్‌లను కూడా సందర్శించారు. ఆ ప్రదేశాలలో చేపట్టనున్న భద్రత సౌకర్యాలపై సమీక్షించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## ఘనంగా యువ నాయకురాలు కుంభంకీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు

భువనగిరి ఆగస్ట్ 7(ప్రజాజ్యోతి)

కుంభం కీర్తి రెడ్డి జన్మదినం సందర్భంగా,భువనగిరి మున్సిపాలిటీ కేంద్రం లోని 24వ వార్డు,అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ



స్త్రీలకు,మరియు వృద్ధులకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ చల్ల గురుగుల కృష్ణవేణి మాట్లాడుతూ సామాజిక కార్యకర్త పేద ప్రజల ఆశా జ్యోతి,కుంభం కీర్తి రెడ్డి కి భగవంతుడు నిండు నూరేళ్ల ఆయుషు ప్రసాదించాలని కోరుతూ కీర్తి రెడ్డి జన్మదిన శుభ సందర్భాన వృద్ధులకు గర్భిణులకు,పండ్లు బ్రెడ్ పంపిణీ చేస్తున్నావని తెలిపారు.అలాగే ఆయురా రోగ్యాలతో సుఖ సంతోషాలతో సదా వర్ధిల్లాలని మనసారా దీవించారు.ఈ కార్యక్రమంలో 23 వార్డు,25 వ వార్డు కౌన్సిలర్లు బర్రె పూజిత జంగిర్ బెండ స్వరూప లాలాజ్ అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి వార్డు ఆశా కార్యకర్త ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

– మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

హాలియా,ఆగస్టు7(ప్రజా జ్యోతి)

పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడంలో మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది అందిస్తున్న సేవలు అనితరసాధ్యమని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి కొనియాడారు. శుక్రవారం




పారిశుద్ధ్య కార్మికులకు మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో పర్సనల్ ప్రొటెక్టివ్ ఎక్విప్‌మెంట్ (పీపీఈ) కిట్లు, రేడియం జాకెట్లు, యూనిఫాంలు,సబ్బులు, హెయిర్ ఆయిల్,అత్యవసర రక్షణ సామగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో నిత్యం శ్రమిస్తున్న సిబ్బంది ఆరోగ్య భద్రత,సంక్షేమానికి తమ ప్రభుత్వం,పాలకవర్గం అత్యున్నత ప్రాధాన్యతనిస్తుందని స్పష్టం చేశారు.కార్మికులకు ప్రభుత్వం నుండి అందాల్సిన అన్ని రకాల సంక్షేమ ఫలాలు,లబ్ధిని సమర్థవంతంగా చేరవేసేందుకు నిరంతరం కృషి చేస్తామని పునరుద్ఘాటించారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ కె.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సిబ్బంది భవిష్యత్ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈపీఎఫ్, ఈఎస్ఐ చెల్లింపులను క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామని తెలిపారు.ఈ పథకాల ద్వారా చేకూరే ఆర్థిక,వైద్య ప్రయోజనాలపై అవగాహన కలిగి ఉండాలని,వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సలహాదారులు నకిరేకంటి సైదులు,కడమంచి శ్రీను,మజహర్ మొహినుద్దీన్ కౌన్సిలర్ దేపావత్ ప్రసాద్ నాయక్,కో-ఆప్షన్ సభ్యులు రషీద్,మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ ఆధ్వర్యంలో ఘనంగా కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు

ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కుంభం

భువనగిరి ఆగస్ట్ 7(ప్రజాజ్యోతి):

యువ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి జన్మదినాన్ని సందర్భంగా కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ ఏర్పాటు చేసిన మెఘా ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై ప్రారంభించారు.నీలాద్రి హాస్పటల్,హయత్ నగర్, అభినవ్ కంటి దవాఖాన మేడిపల్లి,వారిచే స్థానిక దివ్య ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కీర్తి రెడ్డి,జన్మదిన వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించిన కౌన్సిలర్ విఘ్నేష్ ని అలాగే ఇటువంటి సేవా కార్య క్రమాలు చేస్తున్న హాస్పటల్ మేనేజ్మెంట్ వారిని అభినం దించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్ పర్సన్ గ్రంధాలయ చైర్మన్,మార్కెట్ కమిటీ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు,చల్ల కిషోర్ భుషపాక మనీష్, ప్రమోద్ శివ,కోళ్ల ప్రవీణ్,శివతేజ రాకేష్,సంతోష్ తోట కార్తీక్ రాజు,దినేష్,వంశీ,వడ్లకొండ శివ,మహేందర్,సాదిక్ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వేంకటేశ్వర, మదర్ తెరిసా పాఠశాలలో ఘనంగా 'బోనాల పండుగ' వేడుకలు





**బాల్కొండ,(ప్రజా జ్యోతి) ఆగస్టు 07** బాల్కొండలోని శ్రీ వేంకటేశ్వర యపాఠశాల మరియు మదర్ థెరిసా హైస్కూల్ యాజమాన్యం సంయుక్తంగా పాఠశాల ప్రాంగణంలో "బోనాల పండుగ" వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను, భక్తిభావాన్ని మరియు ఐక్యతను విద్యార్థులకు వివరించేందుకు ఈ వేడుకలను ఏర్పాటు చేస్తున్నామని పాఠశాల నిర్వాహకులు కరెస్పాండెంట్ రామలక్ష్మి, హెడమాష్టర్లు సుబ్బారెడ్డి మరియు నర్సింహా రెడ్డి పేర్కొన్నారు. ఈ వేడుకలకు విద్యార్థులు, తల్లిదండ్రులు,స్థానిక ప్రజలందరూ హాజరైనారు. శ్రీ మహాకాళి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, బోనాల సమర్పణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## శాంభవి హైస్కూల్లో బోనాల పండుగ కార్యక్రమం



**బాల్కొండ,(ప్రజా జ్యోతి) ఆగస్టు06** శాంభవి హై స్కూల్ బాల్కొండ ఘనంగా బోనాలను జరుపుకున్నారు. స్కూలు నుండి పెద్ద పోచమ్మ వరకు స్కూల్ పిల్లలు బ్యాండ్ మేళంతో పోతరాజుల విన్యాసాలు మరియు పిల్లల నృత్యాలు ఊరి జనాన్ని ఆకట్టుకున్నాయి. ప్రతి సంవత్సరం ఇలాగే ఈ సంవత్సరం కూడా పెద్ద ఎత్తున బోనాల పండుగ జరుపుకోవడం చాలా ఆనందదాయకం. ఈ కార్యక్రమంలో చైర్మన్ మధుసూదన్ రాజు, కరస్పాండెంట్ రవీన్ ప్రసాద్ ప్రిన్సిపల్ ఇంద్రాణి,వైస్ ప్రిన్సిపాల్ మంజుల, ఉపాధ్యాయ బృందం పిల్లలు ఆనందోత్సవం ల మధ్య బోనాల పండగ పెద్ద ఎత్తున జరుపుకోవడం జరిగింది.

## బోదేపల్లి అంగన్వాడి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు

**బాల్కొండ, (ప్రజా జ్యోతి) ఆగస్ట్ 06** బాల్కొండ మండలం బోదేపల్లి గ్రామంలో మహిళా అభివృద్ధి సంక్షేమ శాఖ వారు అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవ సందర్భంగా శుక్రవారం ఎస్సీ వాడ దుబ్బకు అంగన్వాడి ఆధ్వర్యంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవం ఘనంగా నిర్వహించారు, అంగన్వాడి టీచర్ సునీత మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలపడం జరిగింది,బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలని ఆరు నెలల వరకు తల్లిపాలు కొనసాగించాలని ఈ సందర్భంగా తెలిపారు,అలాగే గ్రామంలో లబ్ధిదారులు ప్రతినెల పిల్లల యొక్క బరువులు ఎత్తులు చేయించుకోవాలి, అలాగే అంగన్వాడీ సెంటర్ కు వచ్చి గర్భిణి స్త్రీలు రోజు ఒక పూట భోజనము,గుడ్డు,పాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు,అలాగే ఆశా వర్కర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇమ్యునైజేషన్ టీకా పై పిల్లలు యొక్క శ్రద్ధ వహించి టైం కు టీకాలు వేయించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అఖిలేష్, పంచాయతీ కార్యదర్శి విపుల్, వార్డ్ సభ్యులు వినోద్,వార్డు సభ్యురాలు స్నేహ,సి ఎ మంజు,ఆశా వర్కర్ సురేఖ, రజిని,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మండల వార్డు మెంబర్ల ఫోరం ఎన్నిక



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల వార్డ్ మెంబర్స్ ఫోరం గౌరవ అధ్యక్షులుగా పిప్పరి లింబాద్రి ని, అధ్యక్షులుగా చెన్నం శెట్టి ప్రశాంత్ ను ఏకగ్రీవంగ ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బోట్ల కార్తీక్,తెలంగాణ రాష్ట్ర వార్డ్ మెంబర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బొర్రా సురేష్ ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రావణ్ గౌడ్, కామారెడ్డి జిల్లా ఉపసర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు దుంపటి రాజు కామారెడ్డి జిల్లా వార్డ్ మెంబర్స్ ఫోరం జిల్లా ఇన్‌చార్జ్ కాసాల వికాస్ గౌడ్ (సన్నీ) రామారెడ్డి మండల ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు నవీన్ ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించి, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులుగా చెన్నం శెట్టి ప్రశాంత్ , ఉపాధ్యక్షులుగా కరెక్ సత్యారాజ్, ప్రధాన కార్యదర్శిగా కాట్రోత్ రవి, మహిళా అధ్యక్షురాలిగా దువ్వ ల ఉమా ను ఎన్నుకున్నారు. అలాగే సలహాదారులుగా రవి నాయక్, శరత్ గౌడ్, శ్రీనివాస్, శివరాజ్, బిట్ల రవి, చింతకుంట భాస్కర్, ఇసాయిపేట్ హరీష్, జెసిబి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్

★ డైరెక్టర్ భారతి హోలికేరి




**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఐ.ఏ.ఎస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ హ్యాండ్‌బుక్ ప్రభుత్వ శాఖలు, ప్రణాళికా రూపకర్తలు, పరిశోధకులు మరియు ఇతర వినియోగదారులకు జిల్లా స్థాయి సమగ్ర సమాచారాన్ని అందించే విలువైన సమాచార గ్రంథమని తెలిపారు. జిల్లా అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, విధానాల అమలు, పరిశోధనలు మరియు పరిపాలనా అవసరాలకు డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్ ఒక ముఖ్యమైన ఆధార గ్రంథంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. 2026 ఆగస్టు 10 నుండి సెప్టెంబర్ 8 వరకు నిర్వహించనున్న డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్ ఫీల్డ్ వర్కును అత్యంత పకడ్బందీగా, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో గ్రామాలు, పట్టణాలకు సంబంధించిన ప్రతి సమాచారాన్ని క్షుణ్ణంగా ధృవీకరించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పనులను పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సేకరించే సమాచారం భవిష్యత్తులో ప్రభుత్వ శాఖలు, ప్రణాళికా సంస్థలు, పరిశోధకులు, విద్యార్థులు మరియు ఇతర వినియోగదారులకు విశ్వసనీయ సమాచార వనరుగా ఉపయోగపడుతుందని తెలిపారు. అందువల్ల క్షేత్రస్థాయిలో పాల్గొనే అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించి, సమాచార నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, డిప్యూటీ కలెక్టర్, రవితేజ తో పాటు జిల్లా స్థాయి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు సాంకేతిక పరిజ్ఞానం

★జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్






**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** గర్గుల్‌లో 'ఎకో సెన్స్' ప్రాజెక్టుపై ప్రత్యేక వర్క్‌షాప్ పక్షుల రియల్‌టైమ్ పర్యవేక్షణపై ఉపాధ్యాయులు, విద్యార్థులకు శిక్షణ గర్గుల్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రోత్సాహంతో, జిల్లా సైన్స్ అధికారి ఎం. సిద్ధిరామ్ రెడ్డి ఆధ్వర్యంలో గర్గుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'ఎకో సెన్స్ ప్రాజెక్ట్' నమూనాపై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలలు, ఉన్నత పాఠశాలల అటల్ టింకరింగ్ ల్యాబ్‌లకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే విధానాలపై ఉపాధ్యాయులు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరిసర ప్రాంతాల్లో సంచరించే వివిధ రకాల పక్షులను రియల్‌టైమ్‌లో పర్యవేక్షించడం, పక్షుల ధ్వనుల ఆధారంగా వాటిని గుర్తించడం, అవి కనిపించిన సమయాన్ని నమోదు చేయడం, నిర్దిష్ట ప్రాంతంలో పక్షుల సంచారాన్ని గుర్తించడం వంటి అంశాలపై శిక్షణ అందించారు. రాస్ప్‌బెర్రీ పై సాంకేతికతను ఉపయోగించి పక్షుల ధ్వనులను గుర్తించడం, వాటి వివరాలను సేకరించడం, సమాచారాన్ని నమోదు చేసి విశ్లేషించడం వంటి అంశాలను ప్రాక్టికల్‌గా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, విద్యార్థులు పర్యావరణ పరిరక్షణతో పాటు సమాజానికి ఉపయోగపడే వినూత్న ప్రాజెక్టులను రూపొందించాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సృజనాత్మకంగా వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు మరింత సమర్థవంతమైన పరిష్కారాలను అభివృద్ధి చేయవచ్చని తెలిపారు. జీవవైవిధ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలోని అన్ని అటల్ టింకరింగ్ ల్యాబ్ పాఠశాలల్లో ఇలాంటి 'ఎకో సెన్స్' నమూనాలను ఏర్పాటు చేసి, విద్యార్థులను పర్యావరణహిత సాంకేతిక ప్రాజెక్టుల వైపు ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మల్లికార్జున్, మండల విద్యాధికారి ఎల్లయ్య, జిల్లా సైన్స్ అధికారి ఎం. సిద్ధిరామ్ రెడ్డి, స్థానిక అటల్ టింకరింగ్ ల్యాబ్ ఇన్‌చార్జి బాలగంగాధర్, సోహం రోబోటిక్స్ ప్రతినిధులు, వివిధ పాఠశాలల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పియస్ చేసిన పోరాట ఫలితమే ఆరోగ్య శ్రీ పథకం

★ " అబ్రహం మాదిగ ఎంఎస్పి మాజీ జిల్లా అధ్యక్షులు



**జహీరాబాద్, ఆగస్టు 07(ప్రజా జ్యోతి న్యూస్)** ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం సందర్భంగా స్థానిక ఐబీ గెస్ట్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో అబ్రహం మాదిగ మాట్లాడుతూ గుండె జబ్బు పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వమే ఉచితంగా ఆపరేషన్లు చేయించాలనే డిమాండ్ తో ప్రారంభించబడిన ఉద్యమమే నేడు ఆరోగ్యశ్రీ పథకానికి దారితీసింది. హైదరాబాద్ కేంద్రంగా ఆనాటి ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం పై పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేసిన విరోచితమైన పోరాట ఫలితమే నేడు లక్షలాది మంది పేద వర్గాల ప్రజలకు ఆరోగ్య శ్రీ పథకం సాకారమైంది. స్వయాన ఆనాటి ముఖ్య మంత్రి స్వర్గీయ శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో నేను ఆరోగ్యశ్రీ అనే పథకాన్ని తీసుకురావడానికి ప్రధాన రూపకర్త సామాజిక ఉద్యమకారుడు మందకృష్ణ మాదిగ అని నిండు అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగింది. పలు సందర్భాల్లో కేంద్ర మంత్రి వర్యులు జి. కిషన్ రెడ్డి కూడా ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ వంటి సంక్షేమ పథకాలకు మూల కారణం ఆనాడు గుండె జబ్బు పిల్లల కు ఉచితంగా ఆపరేషన్లు చేయించాలనే ఉద్యమమే వీటి అమలకు ప్రధాన కారణం అని పలు వేదికల మీద, టెలివిజన్ ఛానల్ ఇంటర్వ్యూలలో కూడా స్పష్టంగా చెప్పడం మీ అందరికి విధితమే. ఈ దేశంలో గొప్ప పథకానికి ఆధ్యుడిగా నిలబడిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి సమాజం మొత్తం రుణపడి ఉంటుంది అని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో ఉల్లాస్ మాదిగ మాజీ ఎంఆర్పిఎస్ నియోజకవర్గ ఇంచార్జి, జైరాజ్ మాదిగ ఎంఎస్పి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు, మైకల్ మాదిగ, నిర్మల్ మాదిగ, శరణప్ప, సుకుమార్,సూదిష్, రంజిత్, డేవిడ్, సంపత్, కుమార్, సుదర్శన్, మధు, కిట్టు, రాహుల్, నరేష్, దిలీప్ మాల తదితరులు పాల్గొన్నారు.

## మన్నాన్‌పల్లి అంగన్వాడిలో అన్నప్రసన్నతో పాటు చిన్నారులకు బోనాల సంబరాలు

★ అంగన్వాడి కేంద్రానికి గోడ గడియారం, చిన్నారుల విద్యా సామగ్రి విరాళం



**కొండాపూర్ ప్రజాజ్యోతి** మండలం మన్నాన్‌పల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం అన్నప్రసన్న కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇదే సందర్భంగా చిన్నారులతో సంప్రదాయ బద్ధంగా బోనాల పండుగను నిర్వహించి ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరిపారు. చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక సేవా దృక్పథంతో ముందుకు వచ్చిన జూలకంటి ఆనంద్ కుమార్ అంగన్వాడి కేంద్రానికి గోడ గడియారంతో పాటు చిన్నారులకు అవసరమైన విద్యా సామగ్రి (మెటీరియల్)ను విరాళంగా అందజేశారు. అలాగే అంగన్వాడి కిట్‌ను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామచంద్ర రెడ్డి, డాక్టర్ సునీత, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, చిన్నారుల తల్లిదండ్రులు, అంగన్వాడి టీచర్ అండలు, శ్రీలత, యు.పి.ఎస్ లావణ్య, శైలజ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని చిన్నారుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి అంగన్వాడి కేంద్రాలు కీలకమని పేర్కొన్నారు. చిన్నారులకు అవసరమైన వస్తువులు, విద్యా సామగ్రి అందించేందుకు మరింత మంది దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అన్నప్రసన్న కార్యక్రమంతో పాటు బోనాల వేడుకలను ఒకే వేదికపై నిర్వహించడం విశేషంగా నిలిచిందని, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందించారు.



## సమగ్ర వ్యవసాయం వాతావరణ మార్పులను తట్టుకునే సాగుపై రైతులకు శిక్షణ





**రాయికోడ్ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు సమగ్ర వ్యవసాయం మరియు వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయ పద్ధతులు అనే అంశాలపై ఆర్‌పీఎల్ ఆధారిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రాయికోడ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ( ఏడిఏ) శ్రీ శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల ప్రభావంతో వ్యవసాయ రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. అధిక ఉష్ణోగ్రతలు,వర్షపాతం తీరులో మార్పులు,అనావృష్టి,అతివృష్టి వంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ఆధునిక,వాతావరణ అనుకూల వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని సూచించారు. సమగ్ర వ్యవసాయ విధానంలో పంటల సాగుతో పాటు పశుపోషణ,కోళ్ల పెంపకం,ఉద్యాన పంటలు,అంతర పంటల సాగు,సేంద్రియ ఎరువుల తయారీ,పంట అవశేషాల నిర్వహణ వంటి అనుబంధ కార్యకలాపాలను సమర్థవంతంగా చేపట్టడం ద్వారా రైతులు అదనపు ఆదాయాన్ని పొందడంతో పాటు వ్యవసాయంలో నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని వివరించారు. అదేవిధంగా నీటి పొదుపు,నేల ఆరోగ్య పరిరక్షణ,పంటల వైవిధ్యీకరణ,తక్కువ నీటితో సాగు చేయగల పంటల ఎంపిక,సమగ్ర పోషక యాజమాన్యం,సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించడం ద్వారా వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించవచ్చన్నారు. రైతులు అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని తక్కువ పెట్టుబడితో స్థిరమైన దిగుబడులు సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీమతి సారిక,వ్యవసాయ విస్తరణ అధికారులు అఖిలేష్,ఆత్మ సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు. శిక్షణలో రైతులు హాజరై వాతావరణ మార్పులకు అనుగుణమైన వ్యవసాయ పద్ధతులపై అవగాహన పొందారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

★ తిమ్మాపూర్‌లో తల్లిపాల వారోత్సవాలు



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 7:** తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరంమని తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ కస్తూరిబాయ్, అంగన్వాడీ టీచర్ ఈ. సత్య అన్నారు. మనూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలని, మొదట వచ్చే ముర్రుపాలు శిశువుకు అత్యంత శ్రేయస్కరమని తెలిపారు. ముర్రుపాలలో ఉండే పోషకాలు, రోగనిరోధక శక్తిని పెంచే పదార్థాలు శిశువు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు ఎంతో దోహదపడతాయని వివరించారు. అవసరం లేకుండా డబ్బా పాలు ఇవ్వకుండా తల్లిపాలనే అందించాలని సూచించారు. శిశువుకు ఆరు నెలలు పూర్తైన తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ప్రారంభించాలని, ఆహారాన్ని సరైన విధంగా, తగిన మోతాదులో అందించాలని తల్లులకు అవగాహన కల్పించారు. అలాగే శిశువు ఆరోగ్య రక్షణలో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శిరీష, ఆశ వర్కర్ మారుని భాయ్, అంగన్వాడీ సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.



## జెంలా తండాలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**కల్హేర్, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం బీబీపేట్ గ్రామ పరిధిలోని జెంలా తండాలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సర్పంచ్ గోవింద్ నాయక్ మాట్లాడుతూ, శిశువు జన్మించిన గంటలోపే తల్లిపాలు పట్టించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. తొలి ఆరు నెలల పాటు శిశువుకు కేవలం తల్లిపాలే ఇవ్వాలని, అనంతరం పౌష్టికాహారంతో పాటు రెండేళ్ల వయస్సు వరకు తల్లిపాలు అందించడం వల్ల పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం, రోగనిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు పద్మ, సంతోష్ తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన గర్భిణులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సర్పంచులు, నాయకులు కాంగ్రెస్‌లో చేరిక



కొండపాక, ఆగస్టు 7: (ప్రజా జ్యోతి ):–కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, మెదక్ జిల్లా డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల కనకరాములు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి, కార్మిక శాఖ మంత్రి గడం వివేక్ వెంకటస్వామి పార్టీ కండువాలు కప్పి వారిని కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఖమ్మంపల్లి సర్పంచ్ కర్ణాకర్ రెడ్డి, రాంపల్లి సర్పంచ్ బొమ్మ మల్లయ్యతో పాటు పలు గ్రామాల బీఆర్ఎస్ వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం మంత్రి గడం వివేక్ వెంకటస్వామి మండలంలోని పలు అభివృద్ధి పనులకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రణీత్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు వాసరి లింగరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గజావెల్లి సుదర్శన్, బంధారం సర్పంచ్ కొలుపుల గంగాధర్, వెలుకట్ట సర్పంచ్ మానస సురేందర్ రావు, జాప్తి నాచారం సర్పంచ్ పావని శశిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వడ్లకొండ రాజు, అడ్వకేట్ రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆరెపల్లి శ్రీనివాస్, ఖమ్మంపల్లి యువ సర్పంచ్ నరసింహులు, మాజీ ఎంపీటీసీ మల్లేశం, వార్డు సభ్యుడు సిద్దులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వార్డ్ అభివృద్దే నా లక్ష్యం

- సమస్యల పరిష్కారమే నా ధ్యేయం
- 18 వ వార్డులో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు
- 18 వ వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ సరస్వతి – నరేందర్



దుబ్బాక ప్రతినిధి , ఆగస్ట్ 07 ( ప్రజా జ్యోతి ) వార్డు ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని, వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించి వార్డు అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమని 18 వ వార్డు కౌన్సిలర్ శ్రీరాం సరస్వతి – నరేందర్ అన్నారు. వార్డులో స్ట్రీట్ లైట్లు వెలగక వార్డు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న విషయం తమ దృష్టికి రాగానే వెంటనే మున్సిపల్ సిబ్బందితో నూతన లైట్ల ను మార్కెట్




కమిటీ డైరెక్టర్ ఆకుల భరత్ తో కలిసి బిగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... వార్డులో ఉన్న చెట్ల పొదలను తొలగించడం జరిగిందన్నారు. అంతేకాకుండా బోరు మోటర్ కి సంబంధించి స్టార్టర్ డబ్బులు పనిచేయకపోవడంతో స్వయంగా మున్సిపల్ సిబ్బందితో కలిసి కొత్తవి వేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా వార్డులో నెలకొన్న వ్యర్థ పదాలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. దోమలు వృద్ధి చెందకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వార్డులో ఉన్న చెట్ల కొమ్మలను గడ్డి మొక్కలను తొలగించడం జరిగిందన్నారు. వార్డులో ఏ సమస్యలు ఉన్న నేరుగా సంప్రదించాలని కౌన్సిలర్ కోరారు.

# పీజీ ఎంట్రెన్స్‌లో సత్తా చాటిన విద్యార్థిని

- రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించిన దీక్షిత గౌడ్
- హర్షం వ్యక్తం చేసిన 18 వ వార్డు కౌన్సిలర్

దుబ్బాక, ఆగస్టు 07 ( ప్రజా జ్యోతి) తెలంగాణ కామన్ పీజీ ఎంట్రన్స్ పరీక్ష లో దుబ్బాక మున్సిపాలిటీ 18 వ వార్డుకు చెందిన పల్లె గంగాధర్ గౌడ్ – మంజుల గారి కూతురు పల్లె దీక్షిత గౌడ్ రాష్ట్ర స్థాయిలో 3 వ ర్యాంక్ సాధించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీ లలో పీజీ సీటు కోసం విద్యార్థులు ఈ పోటీ పరీక్ష లో పోటీ పడతారు. కాగా ఇంగ్లీష్ విభాగం లో దీక్షిత గౌడ్ 100 మార్కులకు గాను 76 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 3 వ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా దీక్షిత గౌడ్ ను వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ సరస్వతి – నరేందర్, వార్డు ప్రజలు , కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందనలు తెలిపారు. ఇంకా రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని కౌన్సిలర్, వార్డు ప్రజలు ,స్నేహితులు కోరుకున్నారు.



TG CPGET – 2026
కాకతీయ విశ్వవిద్యాలయం
KAKATIYA UNIVERSITY
Warangal - 506009, Telangana, India
RANK CARD

| | |
|---|---|
| TG CPGET - 2026 Hall Ticket No. | 13421590221 |
| Candidate's Name | PALLE DEEKSHITHA GOUD |
| Father's Name | PALLE GANGADHAR |
| Test Name | M.A. English |
| Persons with Benchmark Disability (PH) | NO |
| Marks Obtained | 76 |
| Result | QUALIFIED |
| Rank in Figure | 3 |
| Rank in Words | Three |
| Community | BC_B |
| Date of Birth | 29/12/2003 |

Convener
Deeksha

# సెలెస్టియల్ పాఠశాలలో బోనాల సంబరాలు



సిద్దిపేట,ఆగస్టు 7 ,(ప్రజాజ్యోతి): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల గొప్పతనాన్ని భావితరాలకు పరిచయం చేయాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం బోనాల వేడుకలను నిర్వహిస్తున్నట్లు సెలెస్టియల్ పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ కృష్ణమాచారి తెలిపారు. తెలంగాణ ఆత్మీయత, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా బోనాల మహోత్సవాన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ఆధ్యాత్మిక వాతావరణంలో అంగరంగ వైభవంగా సాగాయి.తెలంగాణ సంప్రదాయాలను ప్రతిబింబించేలా పాఠశాల ప్రాంగణాన్ని సుందరంగా అలంకరించగా, విద్యార్థినులు సాంప్రదాయ వస్త్రధారణలో అమ్మవారికి సమర్పించే బోనాలను నెత్తిన పెట్టుకుని భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తీసుకువచ్చారు. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల వేషధారణలు, డప్పు చప్పుళ్లు, జానపద నృత్యాలు, తప్పుటడుగులతో పాఠశాల ఆవరణ పండుగ శోభను సంతరించుకుంది.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ జానపద కళారూపాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# తల్లిపాలు శిశువులకు రోగనిరోధక శక్తి పెంచుతుంది

- ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలేఖ



తొగుట, ఆగస్టు 07(ప్రజాజ్యోతి): తల్లిపాలు శిశువులకు అందించడం వల్ల రోగనిరోధక శక్తి పెంచుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలేఖ సూచించారు. శుక్రవారం తొగుట మండలం లింగాపూర్ గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో దుబ్బాక నియోజకవర్గ ఆత్మా కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, సర్పంచ్ గాంధారి లత, జప్తి లింగారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ చిలివేరి రాంరెడ్డి లతో కలిసి గ్రామ అంగన్వాడీ కేంద్రం లో తల్లి పాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించి, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలేఖ మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు చిన్నారులకు తల్లిపాల విలువ, మొదటి గంటలోనే పాలు ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాలు మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలు అందించడంపై వివరించారు. తల్లిపాలు శిశువుకు ప్రకృతి ప్రసాదించిన సంపూర్ణ పోషకాహారమని శిశువులు రోగనిరోధక శక్తిని పెంపొందించడం కోసం శారీరక మానసిక, ఎదుగుదలకు బలమైన పునాదివేస్తాయన్నారు. తల్లిపాలపై సమాజంలో మరింత అవగాహన పెంపొందించి ప్రతి శిశువుకు ఆరోగ్యావంతమైన భవిష్యత్తుని అందించడమే ఈ తల్లిపాల వారోత్సవాలు ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ జీడిపల్లి స్వామి పంచాయతీ కార్యదర్శి రాజేష్, అంగన్వాడీ టీచర్స్ దేవమ్మ, బాలమని, ఆశా కార్యకర్తలు, గర్భవతులు, బాలింత తల్లులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ హైమావతి







సిద్దిపేట, ఆగస్టు 7 ,(ప్రజాజ్యోతి): జిల్లాలో నిర్వహించనున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా, సాంప్రదాయబద్ధంగా, సృజనాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన కలెక్టర్, ఆగస్టు 15న సిద్దిపేట పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే వేడుకల ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.వేడుకలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆహ్వానితులు, విద్యార్థులు, మీడియా ప్రతినిధులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విశాలమైన సీటింగ్, తాగునీరు, వైద్య సదుపాయం, పారిశుద్ధ్య ఏర్పాట్లు కల్పించాలని సూచించారు. కార్యక్రమ స్థలాన్ని పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడంతో పాటు భద్రతా చర్యలు కట్టుదిట్టంగా చేపట్టాలని ఆదేశించారు.ప్రోటోకాల్ నిబంధనలను పూర్తిస్థాయిలో పాటిస్తూ ఆహ్వాన పత్రికలను ముందుగానే పంపించాలని, పోలీస్ పరేడ్, గౌరవ వందనం, జాతీయ పతాకావిష్కరణ, ముఖ్య అతిథి సందేశం తదితర కార్యక్రమాలను సమయపాలనతో నిర్వహించాలని సూచించారు.ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో ఆకర్షణీయమైన శకటాలు, ప్రదర్శన స్టాళ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. దేశభక్తిని చాటిచెప్పే గేయాలు, సాంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలను విద్యార్థులతో నిర్వహించి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలపాలని సూచించారు.సిద్దిపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయడంతో పాటు, నిరంతరాయ విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వేడుకల్లో ప్రజల భాగస్వామ్యం పెరిగేలా విస్తృత ప్రచారం చేపట్టాలని, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, అదనపు డీసీపీ సుభాష్ చంద్రబోస్, డీఆర్ఓ నాగరాజమ్మ, ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా టీఐసీసీఐ సమన్వయకర్తగా భూక్యా బిక్షపతి



నంగునూరు ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):– గిరిజన పారిశ్రామిక, వ్యాపారవేత్తలను ప్రోత్సహించే ట్రైబల్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(టీఐసీసీఐ) తెలంగాణ విభాగం సిద్దిపేట జిల్లా సమన్వయకర్తగా నంగునూరు మండలం జేపీ తండాకు చెందిన భూక్యా బిక్షపతి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంస్థ తెలంగాణ విభాగం అధ్యక్షుడు డా. శ్రీనివాస నాయక్ ధరావత్ శుక్రవారం నియామక పత్రం జారీ చేశారు. జిల్లాలోని గిరిజన యువతలో వ్యాపార, పారిశ్రామిక రంగాలపై ఆసక్తిని పెంపొందించడం, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవసరమైన మార్గదర్శకత్వం అందించడం, ప్రభుత్వ పథకాలు, రుణ సదుపాయాలు, మార్కెట్ అవకాశాలపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను ఆయన చేపట్టనున్నారు. గిరిజన వ్యాపారవేత్తలకు అవసరమైన సహకారం అందిస్తూ వారి వ్యాపార అభివృద్ధికి తోడ్పడనున్నారు. ఈ సందర్భంగా టీఐసీసీఐ తెలంగాణ విభాగం అధ్యక్షులు డా. శ్రీనివాస్ నాయక్ ధరావత్ మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలో గిరిజన యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు టీఐసీసీఐ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. గిరిజన యువతలో వ్యాపార నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు, వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకునేలా మార్గనిర్దేశం చేస్తామని పేర్కొన్నారు. బుక్యా బిక్షపతి నాయకత్వంలో సిద్దిపేట జిల్లాలో టీఐసీసీఐకార్యకలాపాలు మరింత విస్తరించి, గిరిజన పారిశ్రామికవేత్తలకు అండగా నిలుస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలోని గిరిజన యువత వ్యాపార రంగంలో ముందుకు వచ్చి ఆర్థికంగా స్వావలంబన సాధించేలా కృషి చేస్తామని తెలిపారు.

# చేనేత కార్మికులను ప్రభుత్వం విస్మరించింది

- మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు



సిద్దిపేట,ఆగస్టు 07 , (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేత కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేనేత రంగానికి పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందని, ప్రస్తుతం చేనేత కార్మికుల దినోత్సవాన్ని కూడా నామమాత్రంగా నిర్వహిస్తున్నారని ఆరోపించారు.జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి



హరీష్ రావు ఆధ్వర్యంలో చేనేత కార్మికుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుండు భూపేష్తో కలిసి పలువురు చేనేత కార్మికులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా రాజనర్సు మాట్లాడుతూ, చేనేత కార్మికులు నూలును వస్త్రాలుగా మార్చి సమాజానికి సేవ చేస్తున్నారని, వారి కృషి వల్లే ప్రతి ఒక్కరూ వస్త్రాలు ధరించే అవకాశం కలుగుతోందన్నారు. చేనేత రంగం దేశ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేనేత కార్మికుల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. అయితే గత రెండున్నర సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత రంగ అభివృద్ధి కోసం ఎలాంటి ప్రత్యేక చర్యలు తీసుకోలేదని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం చేనేత కార్మికుల సమస్యలను గుర్తించి, వారికి ప్రత్యేక సంక్షేమ పథకాలు, ప్రోత్సాహకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా చేనేత కార్మికుల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చిప్ప ప్రభాకర్, రాజేశం తదితరులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు



నంగునూరు ఆగస్టు 7(ప్రజా జ్యోతి):– నంగునూరు మండల కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పద్మశాలి సమాజం అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘం నాయకులు, పద్మశాలి సమాజం పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని బాపుకొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చేనేత రంగం ప్రాధాన్యత, చేనేత కార్మికుల సమస్యలు, వారి సంక్షేమంపై నాయకులు చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేనేత రంగం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిదని అన్నారు. తరతరాలుగా తమ నైపుణ్యంతో అద్భుతమైన వస్త్రాలను తయారు చేస్తూ దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతున్న చేనేత కార్మికుల సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. ఆధునిక కాలంలో చేనేత రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు ప్రభుత్వం, ప్రజలు, యువత సహకరించాల్సిన అవసరం ఉందన్నారు.చేనేత కళను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత చేనేత రంగంపై ఆసక్తి పెంచుకుని ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఈ రంగం అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా కార్మికులకు ఉపాధి, ఆర్థిక భరోసా కల్పించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు అరగొండ శశికుమార్, కార్యవర్గ సభ్యులు పోతన వినోద్, దాసరి రవికుమార్, రచ్చ సిద్దు, సాదుల పవన్‌కుమార్, వేముల రాజమౌళితో పాటు సంఘం పెద్దలు దాసరి రామలింగం, దాసరి ఆంజనేయులు, దాసరి నరసింహులు, కారపురి శ్రీనివాస్, సాదుల నరేందర్, విష్ణు, బొజ్జ మహేష్, బింగి రవీందర్, దాసరి శేఖర్, సంగు రమేష్, గాజర్ల సిద్దు, యంజాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సాంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుకుందాం







గజ్వేల్ ఆగస్టు 07 (ప్రజా జ్యోతి): తెలంగాణ సాంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుకుందాం అని ప్రిన్సిపల్ కాటా రాయప్ప అన్నారు. శుక్రవారం ప్రజ్ఞాపూర్ లో సెయింట్ మెర్సీ విద్యానికేతన్ హై స్కూల్ లో ఎస్.ఎస్.సి, సి.బి.ఎస్.ఈ విద్యార్థులతో కలిసి ప్రిన్సిపల్స్ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపల్ కాటారాయప్ప మాట్లాడుతూ ఆషాడ మాసంలో తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగలు పట్టణాలలో, గ్రామాలలో ప్రజలు గర్వంగా నిర్వహించుకుంటారని తెలుపుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు విద్యార్థులకు తెలియజేయడం కోసం మన పాఠశాలలో ప్రతి సంవత్సరం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహింస్తున్నమన్నారు .బోనం అంటే ఆషాఢ మాసంలో అమ్మవారికి మనం సమర్పించే ప్రత్యేక నైవేద్యం అని పసుపు నీళ్ళు చల్లిన కుండలో అన్నం, పాలు, బెల్లం, వేపాకులు వేసి, పైన దీపం, వేపమండలు పెట్టి అమ్మవారికి సమర్పిస్తూ ఆ అమ్మవారిని ప్రజలకు ఏ ఆపదా రాకుండా కాపాడమని, వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని అమ్మవారిని కోరుకుంటారని తెలిపారు.సీబీఎస్ఈ ప్రిన్సిపల్ విజయ పాల్ రెడ్డి మాట్లాడుతూ మన పిల్లలు తెలంగాణ సంప్రదాయాన్ని తెలుసుకోవాలనిఈ పండుగ కుల, మతాలకు అతీతంగా అందరం కలిసి అమ్మవారిని ప్రార్థించే పండుగమన్నారు. గ్రామాలలో పట్టణాలలో పోచమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ లాంటి గ్రామదేవతలకు బోనాలను సమర్పిస్తూ తమ కోరికలు నెరవేరాలని దేవతలను కోరుతాము.మన పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు బోనం కుండలతో, డప్పు చప్పుళ్ళతో, పూనకాలతో అమ్మవారి జాతర వాతావరణాన్ని కల్పిస్తూ విద్యార్థులకు తెలంగాణ పండగల అవగాహన , వాటి ప్రాముఖ్యత తెలుస్తుందని తెలుపుతూ ప్రజలు వర్షాలు బాగా పడాలని పంటలు పండాలని ఆ భగవంతుని కోరుతారు.విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను ధరించి , పోతరాజు వేషాధారణతో బోనాలను తలపై పెట్టుకుని పాఠశాల ఆవరణంలో ఘనంగా నిర్వర్తించి విద్యార్థులందరూ మన సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడుకోవాలని మన తెలంగాణ పండుగల గొప్పదనాన్ని ప్రపంచానికి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు




**కొడంగల్ ఆగస్టు 07 ప్రజా జ్యోతి :** శుక్రవారం కొడంగల్ మండల కేంద్రంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను అత్యంత వైభవంగా బోనాల వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు సమర్పించి అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో నిర్వహించిన పోతురాజు విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోతురాజు పాత్రధారుల ఉత్సాహభరిత ప్రదర్శన ప్రేక్షకుల నుంచి విశేష ప్రశంసలు అందుకుంది.

ఈ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది మరియు శ్రేయోభిలాషులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బోనాల పండుగ విశిష్టతను, తెలంగాణ సంస్కృతి గొప్పతనాన్ని విద్యార్థులకు పరిచయం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మక్సూద్ అలీ మాట్లాడుతూ, విద్యతో పాటు మన సంప్రదాయాలు, సంస్కృతిని విద్యార్థులు తెలుసుకొని ఆచరించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ యొక్క బోనాల పండుగ వేడుకలు ఆనందోస్తాల మధ్య విజయవంతంగా జరుపుకోవడం విశేషం . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విష్ణు, కషప్ప, సంజు, రవి, హరికృష్ణ, కృష్ణ, కవిత, సునిత తదితరులు పాల్గొన్నారు.

## నోటీసులు లేకుండా కూల్చివేతలా! హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం

ప్రభుత్వ భూమిగా ఎవరు నిర్ధారించారో వివరాలు సమర్పించాలని ఆదేశం



**శేరిలింగంపల్లి,ఆగస్టు 07 (ప్రజాజ్యోతి) :** నోటీసులు జారీ చేయకుండా ఆకస్మికంగా కూల్చివేతలు చేపట్టడంపై తెలంగాణ హైకోర్టు హైడ్రా, రెవెన్యూ అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రజలకు కోర్టును ఆశ్రయించే అవకాశం కూడా కల్పించకుండా కూల్చివేతలు ఎలా చేపడతారని ప్రశ్నించింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కొండాపూర్ సర్వే నంబర్ 60లోని 350 గజాల స్థలం చుట్టూ ఉన్న హద్దుగోడ, వాచ్‌మన్ గదిని హైడ్రా కూల్చివేయడాన్ని సవాలు చేస్తూ పెమ్మసాని సుధారాణి హైకోర్టును ఆశ్రయించారు.ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, కూల్చివేతకు ముందు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.హైడ్రా దాఖలు చేసిన కౌంటర్‌లోనూ నోటీసులు జారీ చేసినట్లు ఎక్కడా పేర్కొనలేదని తెలిపారు.దీనిపై స్పందించిన ధర్మాసనం...నోటీసులు ఇస్తే ప్రజలు కోర్టుకు వస్తారని భావించి రాత్రికి రాత్రే కూల్చివేతలు చేస్తున్నారా? న్యాయపరమైన అవకాశం కూడా కల్పించరా? అంటూ అధికారులను ప్రశ్నించింది.అంతేకాక,ఆ స్థలాన్ని ప్రభుత్వ భూమిగా ఎవరు నిర్ధారించారని కోర్టు ప్రశ్నించగా, ప్రస్తుత తహసీల్దార్ తనకు ముందు పనిచేసిన అధికారి ప్రభుత్వ భూమిగా గుర్తించారని తెలిపారు. దీంతో సంబంధిత మాజీ తహసీల్దార్ పూర్తి రికార్డులతో కోర్టు ముందు హాజరుకావాలని హైకోర్టు ఆదేశించింది.కేసు తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా వేసిన ధర్మాసనం, కూల్చివేతల విషయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ప్రజలకు చట్టపరమైన అవకాశాన్ని కల్పించాల్సిందేనని కోర్టు స్పష్టం చేసింది.

## తెలంగాణ బోనాల సంస్కృతి దేశానికే ఆదర్శం

– కళాకారుల బోనాల జాతరకు గూడ ఐలయ్య గౌడ్ పిలుపు



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 7(ప్రజాజ్యోతి) :** తెలంగాణలో బోనాల సంస్కృతి భారత దేశంలోనే గొప్పది కాంగ్రెస్ నాయకులు ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ రోడా మేస్త్రి నగర్ డివిజన్ మగ్దుం నగర్ నగర్ కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ కార్యాలయంలో తెలంగాణ భాషా సంస్కృతి శాఖ సౌజన్యంతో తెలంగాణ కళాకారుల బోనాల జాతర గాజులరామారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో ఘనంగా ఈ నెల 11న నిర్వహిస్తున్న సందర్భంగా ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మరియు దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బూదాల అమర్ బాబు మాజీ కౌన్సిలర్ వరమ్మ బోనాల జాతరకు రావాలని ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో కళాకారులకు గుర్తింపు లేదని ఉద్యమాలు నిర్వహించి తెలంగాణ సాధించిన తర్వాత కళాకారులు మర్చిపోయారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో మన సంస్కృతి ఉట్టిపడే విధంగా బోనాల జాతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కళాకారుల కోసం సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి కలలు రక్షించడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు మాజీ నల్లగొండ జిల్లా వైస్ చైర్మన్ గడ్డం మీది పండరి గౌడ్ మేడ్చల్ జిల్లా సాంస్కృతిక జిల్లా అధ్యక్షులు దుడ్డు రాహుల్ జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజు కార్యదర్శి అమృతయ కవి గాయకుడు తొండ వెంకట్ ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు ప్రవీణ్ సాగర్ కళాకారులు శంకర్ సాల్మన్ రాజ్ హేమంత్ పాల్గొన్నారు గాజుల రామారంలో జరుగు కళాకారుల బోనాల జాతరను జయప్రదం చేయాలని కోరారు.

## సురారం అంబేద్కర్ భవన్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్ష సమావేశం



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 7(ప్రజా జ్యోతి) :** సురారం అంబేద్కర్ భవన్‌లో డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో సురారం, షాపూర్‌నగర్, సాయిబాబా నగర్, గాజులరామారం డివిజన్లలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియపై బి ఎల్ ఓ లు, బి ఎల్ ఏ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 293వ జీహెచ్‌ఎంసీ సురారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి. శ్రీశైలం యాదవ్ హాజరై ఓటరు ధృవీకరణ, పెండింగ్ దరఖాస్తులు, చిరునామా మార్పులు, డూప్లికేట్ ఓట్లు, మరణించిన మరియు ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిన ఓటర్ల వివరాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేసి, ప్రతి అర్హుడైన ఓటరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. అలాగే ప్రజలు తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించి, అవసరమైతే సవరణలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## సురక్షిత సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకం..






– గడిసింగాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో షీ టీం కార్యక్రమం

– సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, డ్రగ్స్‌పై చైతన్యం

**పరిగి, ఆగస్టు 07 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు చట్టాలపై అవగాహనతో పాటు సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలని పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింములు సూచించారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు శుక్రవారం పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని గడిసింగాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరిగి సబ్ డివిజన్ షీ టీం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలపై జరిగే నేరాలు, నిర్భయ, పోక్సో చట్టాలు, డయల్-100, షీ టీం సేవలు, సీసీ కెమెరాల వినియోగం, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ మరియు ఆన్‌లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు మరియు 1930 హెల్ప్‌లైన్ సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని, సామాజిక మాధ్యమాల్లో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ గడిసింగాపూర్ ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఆదిశంకర్, షీ టీం సభ్యులు సావిత్రి, శోభ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్లోబల్ మోడల్ హై స్కూల్‌లో ఘనంగా బోనాల వేడుకలు






**మోమిన్‌పేట్, ఆగస్టు 7. ప్రజా జ్యోతి) :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను గ్లోబల్ మోడల్ హై స్కూల్‌లో భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరితంగా, సాంస్కృతిక వైభవంతో ఘనంగా నిర్వహించారు. పూలు, సాంప్రదాయ అలంకరణలు, పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించే అలంకారాలతో పాఠశాల ప్రాంగణమంతా కళకళలాడుతూ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని తెలంగాణ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించారు. పాఠశాల ఆవరణలో పోచమ్మ అమ్మవారికి అంకితంగా అందంగా అలంకరించిన చిన్న దేవాలయాన్ని ఏర్పాటు చేయడం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బోనం తయారీ, అలంకరణతో కార్యక్రమం ప్రారంభమైంది. అమ్మవారిపై భక్తి, కృతజ్ఞతలకు ప్రతీకగా విద్యార్థులు పూలు, వేపాకులు, పసుపు తదితర సాంప్రదాయ వస్తువులతో బోనాన్ని అందంగా అలంకరించారు. కొంతమంది విద్యార్థులు బోనాల ఊరేగింపులో ప్రధాన ఆకర్షణగా నిలిచే పోతురాజు వేషధారణలో కనిపించగా, మరికొందరు సంప్రదాయ డప్పు వాయిద్యాలతో పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. అనంతరం అలంకరించిన బోనాన్ని భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా చిన్న దేవాలయానికి తీసుకెళ్లారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ అందరి ఆరోగ్యం, ఆయురారోగ్యం, సుఖసంతోషాలు, శాంతి, శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు శ్రీమతి సంగీత లక్ష్మి బోనాల పండుగ చరిత్ర, విశిష్టత, సాంస్కృతిక ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు ఎంతో ఆసక్తికరంగా వివరించారు. తెలంగాణ సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరాన్ని తెలియజేస్తూ, మన సంస్కృతి పట్ల గౌరవభావాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. ఆమె ప్రసంగాన్ని అందరూ ఆసక్తిగా విని అభినందించారు. అనంతరం విద్యార్థులు రంగురంగుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్సాహభరిత నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి పాల్గొనడంతో కార్యక్రమం మరింత ఉత్సాహంగా, ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది. ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది పాఠశాల యాజమాన్యం అందించిన పూర్తి సహకారం. కేరళకు చెందిన యాజమాన్యం అయినప్పటికీ, తెలంగాణ సంప్రదాయ పండుగ అయిన బోనాలను అత్యంత గౌరవభావంతో, ఉత్సాహంగా నిర్వహించి ప్రోత్సహించడం అందరి ప్రశంసలను అందుకుంది. స్థానిక సంస్కృతి, సంప్రదాయాల పట్ల వారు చూపిన గౌరవం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజల హృదయాలను గెలుచుకుంది. ఈ కార్యక్రమం "భిన్నత్వంలో ఏకత్వం" అనే భారతీయ సంస్కృతి స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ, ప్రాంతాలకు అతీతంగా మన దేశ సాంస్కృతిక విలువలను గౌరవించే గొప్ప సందేశాన్ని అందించింది. గ్లోబల్ మోడల్ హై స్కూల్‌లో నిర్వహించిన బోనాల వేడుకలు కేవలం ఒక పండుగ నిర్వహణకే పరిమితం కాకుండా, విద్యార్థుల్లో తెలంగాణ గొప్ప సంస్కృతి, సంప్రదాయాలు, భక్తి, ఐకమత్యం, సామాజిక విలువల పట్ల గౌరవాన్ని పెంపొందించే అర్థవంతమైన కార్యక్రమంగా నిలిచాయి. ఆనందోత్సాహాల మధ్య ముగిసిన ఈ వేడుకలు ప్రతి ఒక్కరి మనసులో చిరస్మరణీయమైన జ్ఞాపకాలను నింపడంతో పాటు తెలంగాణ సాంస్కృతిక వైభవంపై మరింత గర్వాన్ని కలిగించాయి.

## ప్రజా అవసరమే లక్ష్యం.. అభివృద్ధే ధ్యేయం







– మధుసూదన్ రెడ్డి చొరవతో హైమాస్ట్ లైట్లు

– సొంత నిధులతో కాలనీకి వెలుగులు



**కొత్తూర్ ఆగస్టు 07 (ప్రజాజ్యోతి) :** మల్లాపూర్ గ్రామం రెడ్డిపల్లెం కాలనీ ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది.వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న వార్డు సభ్యురాలు దానగరి స్వాతి రాజేష్ చొరవతో,ప్రజా సేవకు అంకితమైన మాజీ ఎంపీపీ పినింటి మధుసూదన్ రెడ్డి సొంత నిధులతో రెడ్డిపల్లెం కాలనీలో అధునాతన హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశారు.మల్లాపూర్ సర్పంచ్ నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో హైమాస్ట్ లైట్లను ప్రజలకు అంకితం చేశారు.ప్రజల అవసరాన్ని గుర్తించి.. ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా సొంత నిధులతో అభివృద్ధి పనులకు చేయూతనివ్వడం మధుసూదన్ రెడ్డి సేవాభావానికి నిదర్శనమని స్థానికులు కొనియాడారు. కాలనీలో రాత్రివేళ వెలుగులు అందుబాటులోకి రావడంతో ప్రజలకు భద్రతతో పాటు సౌకర్యం కలగనుంది.ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ.. అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తున్న మధుసూదన్ రెడ్డికి కాలనీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ తాండ సర్పంచ్ మీనాక్షి దశరథ్ నాయక్,వార్డు సభ్యులు పవిత్ర జయేందర్ రెడ్డి,జార్జ్ రెడ్డి,సుజనమ్మ,రాజు గౌడ్,కె రాజు,హేమరెడ్డి,టీ జార్జి రెడ్డి,టి శౌరెడ్డి,రఫెల్ రెడ్డి, పాపిరెడ్డి,దయాంద్ రెడ్డి,భరత్ రెడ్డి,సి రాజు,జోహాన్ పాల్ కీర్తి, ఇన్నర్ రెడ్డి,బాల్ రెడ్డి,కిరణ్ కుమార్ రెడ్డి,రాయప్ రెడ్డి, ధోరణిస్ రెడ్డి,బాలశివ రెడ్డి, అంతోని రెడ్డి,మధు చర్చి ఫాదర్,శాంతి సిస్టర్,ఇనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఇప్పటికీ సగం ప్రజాస్వామ్యమే అమలులో ఉంది





– డా జె పూర్ణచంద్రరావు

– ఏఐఓబీసీఎస్ఏ విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలి.. ప్రజాప్రతినిధులుగా ఎదగాలి

– హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మండల్ దినోత్సవ సభలో పిలుపు

**శేరిలింగంపల్లి,ఆగస్టు 07 (ప్రజాజ్యోతి) :** దేశంలో ఓటు హక్కు అందరికీ ఉన్నప్పటికీ, రాజకీయ ప్రాతినిధ్యం అందరికీ లేదని, అందువల్ల భారతదేశంలో ఇప్పటికీ సగం ప్రజాస్వామ్యమే అమలులో ఉందని మాజీ డీజీపీ,సామాజిక న్యాయవాది డా. జె. పూర్ణచంద్రరావు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల్ దినోత్సవం సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు.భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ ఒక ఓటు హక్కును ఇచ్చిందని,అయితే శాసనసభలు, పార్లమెంట్‌లలో జనాభా నిష్పత్తికి అనుగుణంగా అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించడంలో దేశం విఫలమైందన్నారు.ఓటు ప్రజాస్వామ్యం వచ్చింది.. కానీ అధికార ప్రజాస్వామ్యం ఇంకా రాలేదన్నారు.బి.పీ. మండల్‌ను భారత సామాజిక న్యాయ చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే మహానేతగా ఆయన కొనియాడారు. వెనుకబడిన వర్గాల సామాజిక, విద్యా వెనుకబాటుతనాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేసి, 52 శాతం జనాభాకు 27 శాతం రిజర్వేషన్లు సిఫారసు చేసిన మండల్ కమిషన్ భారత రాజకీయాలను శాశ్వతంగా మార్చిందన్నారు.మండల్ నివేదికను ఎన్నో సంవత్సరాలు అమలు చేయకుండా పక్కన పెట్టారని, చివరకు 1990లో ప్రధానమంత్రి వి.పి.సింగ్ అమలు చేయడంతో దేశవ్యాప్తంగా సామాజిక న్యాయ ఉద్యమం కొత్త దశలోకి ప్రవేశించిందన్నారు. ఆ ఉద్యమానికి కాన్షీరాం, శరద్ యాదవ్ వంటి నాయకులు దేశవ్యాప్తంగా రాజకీయ చైతన్యం తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఉత్తర భారతదేశంలో ఓబీసీ రాజకీయ శక్తి ఎదగడానికి మండల్ ఉద్యమం కీలక మలుపు అయిందన్నారు.చివరగా ఆయన మాట్లాడుతూ...మండల్ మనకు ఉద్యోగాల తలుపులు తెరిచింది. ఇక రాజకీయ అధికార ద్వారాలు తెరవడం ఈ తరం విద్యార్థుల బాధ్యత. సంపూర్ణ ప్రజాస్వామ్యం కోసం విద్యార్థులు రాజకీయ రంగంలోకి రావాలి. విధానాలను ప్రభావితం చేసే నాయకులుగా ఎదగాలి. అప్పుడే మండల్‌కు నిజమైన నివాళి అర్పించినవారమవుతాం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సూరజ్ మండల్ ,తెలంగాణ విఠల్,ఎంఎల్సీ వై అనిల్ కుమార్ సంగెం సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి నగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 7(ప్రజా జ్యోతి) :** 276వ డివిజన్ ప్రగతి నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి (తాతిరెడ్డి) పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని, శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, స్టేట్ మాజీ జనరల్ సెక్రటరీ షేక్ రఫియా బేగం, మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, డివిజన్ అధ్యక్షులు కొలన్ జీవన్ రెడ్డి, వరగాని వాసు, సురేందర్ యాదవ్, రమేష్, రఫత్, ఆలేటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## 1.1 కేజీల గంజాయి పట్టివేత


ఎక్సైజ్ సీఐ ప్రవీణ్ కుమార్



**శేరిలింగంపల్లి,ఆగస్టు 07 (ప్రజాజ్యోతి) :** గంజాయి అమ్మకాలు జరుపుతున్న వెస్ట్ బెంగాల్ కు చెందిన వాసిమ్ షేక్ అనే వ్యక్తి వద్ద డిటిఎఫ్ సీఐ ప్రవీణ్ కుమార్ సిబ్బంది కలిసి 1.1 కేజీల గంజాయితో పాటు రెండు గ్రాముల బ్రౌన్ షుగర్‌ను పట్టుకున్నారు. కాచిగూడ నాన్నకురాం గూడ రోడ్డులో ఈ గంజాయి అమ్మకాలు జరుపుతుండగా డిటిఎఫ్ టీం నిందితుని గంజాయిని పట్టుకున్నారు. గంజాయి నిందితున్ని కాచిగూడ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## హెచ్ఐవీ పరీక్షల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

- షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జయలక్ష్మి ఆకస్మిక తనిఖీ



**షాద్‌నగర్, ఆగస్టు 7(ప్రజాజ్యోతి):** షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్ (ఐసీటీసీ)ను తెలంగాణ రాష్ట్ర హెచ్ఐవీ/ఎయిడ్స్ కంట్రోల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జయలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ల్యాబ్‌లో గర్భిణులు, సాధారణ రోగులకు నిర్వహిస్తున్న హెచ్ఐవీ పరీక్షల ప్రక్రియను పరిశీలించారు. ఆసుపత్రికి పరీక్షల కోసం వచ్చే ప్రతి గర్భిణికి హెచ్ఐవీ పరీక్ష తప్పనిసరిగా నిర్వహించాలని డాక్టర్ జయలక్ష్మి సూచించారు. పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ అయిన వారి వివరాలను గోప్యంగా ఉంచాలని, సంబంధిత వ్యక్తికి మాత్రమే సమాచారం అందించాలని తెలిపారు. గర్భిణుల్లో హెచ్ఐవీని ముందుగానే గుర్తించి తగిన చికిత్స అందిస్తే తల్లి, బిడ్డను ఆరోగ్యంగా కాపాడవచ్చని పేర్కొన్నారు. హెచ్ఐవీ పరీక్షలను నిబంధనల ప్రకారం నిర్వహించడంతో పాటు రిపోర్టులు, రిజిస్టర్లను ఎప్పటికప్పుడు కచ్చితంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ల్యాబ్ టెక్నీషియన్లను పరీక్షల నిర్వహణ, రిపోర్టుల జారీ విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఐసీటీసీ కౌన్సిలర్ శ్యామ్‌తో మాట్లాడి రికార్డులను పరిశీలించారు. నెలవారీ కన్సాలిడేషన్ రిపోర్టులను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు.

హెచ్ఐవీ పాజిటివ్ వ్యక్తులకు ప్రతినెలా మందులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రిజిస్టర్లను ఆఫ్‌లైన్‌తో పాటు హెచ్ఐఎంఎస్ పోర్టల్‌లో ఆన్‌లైన్‌లోనూ కచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. మంత్లీ టూర్ రిజిస్టర్‌ను నిర్వహించాలని, అధిక ప్రమాద ప్రాంతాలను గుర్తించి అక్కడ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి హెచ్ఐవీ/ఎయిడ్స్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు.

ఈ తనిఖీలో డిప్యూటీ డీఎంహెచ్ఓ విజయలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు, రంగారెడ్డి జిల్లా హెచ్ఐవీ ప్రోగ్రాం మేనేజర్ నరేందర్, సూపర్‌వైజర్ రమేష్, ఐసీటీసీ కౌన్సిలర్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పరిష్కార మార్గం కోసం కృషి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 7(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు, అభిమానులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు వారు సానుకూలంగా స్పందించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.. అదే విధంగా పలు శుభ కార్యక్రమాలలో, బోనాల ఉత్సవాల్లో పాల్గొనాలని పలువురూ ఆహ్వానించారు.

# అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్‌లో ఘనంగా "మాన్సూన్ మస్తీ"

కరీంనగర్ టౌన్,ఆగస్టు 7 (ప్రజాజ్యోతి):
స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ (ఎస్-6 క్యాంపస్)లో "అల్ఫోర్స్ మాన్సూన్ మస్తీ" కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, వినోదాత్మక పద్ధతిలో విద్యను బోధించడం వల్ల విద్యార్థులు పాఠ్యాంశాలను




సులభంగా గుర్తుంచుకోవడంతో పాటు పోటీ పరీక్షల్లోనూ మెరుగైన ఫలితాలు సాధిస్తారని అన్నారు. ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ విద్యార్థుల్లో ఆనందం, ఉత్సాహం, సృజనాత్మకత, స్నేహభావాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వర్షపు చినుకుల మధ్య పాటలు, నృత్యాలు, ఆటలు, వినోద కార్యక్రమాలతో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు.పచ్చని ప్రకృతి, చల్లని గాలులు, జల్లుల సోయగాల నడుమ నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులకు మరపురాని అనుభూతిని అందించిందన్నారు. విద్యతో పాటు వినోదం కూడా సమానంగా అవసరమనే సందేశాన్ని ఈ వేడుక చాటిచెప్పిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని ప్రత్యేకంగా అలంకరించగా, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలి

## రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):
రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నందున రైతులు వరి సాగును మరింత విస్తరించకుండా ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యవసాయం, వనమహోత్సవం, రేషన్ కార్డులు, చేయూత పెన్షన్లు, మండల ప్రజావాణి తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలోని 1.05 కోట్ల కుటుంబాలకు తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, ప్రస్తుత ప్రభుత్వం 16 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసిందన్నారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉంచామని, వరి సాగు విస్తీర్ణం పెరగకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.
కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి తదితర అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

ఎండపల్లి, ఆగస్ట్ 7,ప్రజా జ్యోతి
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ,జగిత్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ రేణిగుంట సాగర్ మాదిగ ఆదేశాల మేరకు



ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉమ్మడి వెల్గటూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో ఎండపల్లి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయము ఎదురుగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మోకెనపల్లి సతీష్ మాదిగ మాట్లాడుతూ.మంద కృష్ణ మాదిగ ఉద్యమ పోరాటాల ఫలితంగానే గుండె జబ్బులతో బాధపడుతున్న పిల్లలకు ఆరోగ్యశ్రీ వర్తించేలా ప్రభుత్వం జీ ఓ జారీ చేసిందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంతెన లక్ష్మణ్, గజ్జెల రాజేష్, మండల ఉపాధ్యక్షుడు మామిడిపల్లి సంతోష్, నాయకులు ఎనగందుల రమేష్, అశోక్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు,బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

చొప్పదండి, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి):
గర్భిణీలు, బాలింతలు తగిన పౌష్టికాహారం తీసుకోవాలని చొప్పదండి మండలం రాగంపేట సర్పంచ్ మామిడి రాజేశం అన్నారు. రాగంపేట అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ శిశువులకు బాలామృతం ఇవ్వాలని, రెండు సంవత్సరాల పాటు తల్లిపాలు కొనసాగించాలని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి అనిల్, ఆశా కార్యకర్తలు లలితా, స్నేహ, అంగన్వాడీ టీచర్లు సరోజ, నజ్మా తదితరులు పాల్గొన్నారు.



# జోయాలుక్కాస్ 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో

కరీంనగర్ టౌన్ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి ):
జోయాలుక్కాస్, ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్ ఆగస్టు 7, 2026 నుండి కరీంనగర్‌లోని ఉన్న తమ షోరూంలో బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షోతో తెలంగాణ ప్రజలను మంత్రముగ్ధులను చేయనుంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రదర్శన, వజ్రాభరణాలలో నైపుణ్యం, సొబగులు, సరికొత్త ఆవిష్కరణల అపురూప వేడుకను అందిస్తుంది. పెళ్లిళ్ళకు వాడే అద్భుతమైన నగల సెట్‌ల నుండి నిత్యం ధరించే ఆధునిక ఆభరణాల వరకు, ఈ షోలో కాలాతీతమైన సంప్రదాయం, ఆధునికత కలగలిసిన ఆభరణాలు లభ్యమవుతాయి. ప్రతి డిజైన్ ఒక కళాఖండం, ఈ షో జరిగే పరిమిత కాలం వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్ ఎం డి డాక్టర్ జోయ్ అలుక్కాస్ ఇలా అన్నారు: "బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో అనేది వజ్రాల శాశ్వతమైన ఆకర్షణకు మరియు ఆభరణాల రూపకల్పనలో మా పరిపూర్ణతకు నివాళి. తెలంగాణ మా ప్రయాణంలో ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది, మరియు పండుగల సమయంలో జరిగే ఈ ప్రదర్శన వినియోగదారులకు అందం, ప్రత్యేకత మరియు అత్యుత్తమ కళాత్మకతను ప్రతిబింబించే డిజైన్‌లను కనుగొనడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది." ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, ప్రదర్శన సమయంలో 1 లక్ష రూపాయలు మరియు అంతకంటే ఎక్కువ విలువైన వజ్రాభరణాలు కొనుగోలు చేసిన ప్రతి వినియోగదారుడికి ఒక ఉచిత బంగారు నాణెం లభిస్తుంది. ఇది షాపింగ్ అనుభవానికి మరింత మెరుపును జోడిస్తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీపీ వెంకటరమణ డాక్టర్ విజయలక్ష్మి విచ్చేశారు 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' ఆగస్టు 23, 2026 వరకు తెలంగాణలోని కరీంనగర్ షోరూంలో మాత్రమే జరుగుతుంది. సందర్శకులను వజ్రాల అద్భుతమైన ప్రపంచాన్ని అన్వేషించడానికి ఆహ్వానిస్తున్నాము, ఇక్కడ ప్రతి ముక్క విలాసం, ప్రేమ మరియు కాలాతీతమైన ఆకర్షణ కథను చెబుతుంది.






# ఘనంగా విమలక్క జన్మదిన వేడుకలు

## అనాథ వృద్ధుల ఆశ్రమంలో కేక్ కట్, అన్నప్రసాద వితరణ

కరీంనగర్ టౌన్,ఆగస్టు 7 (ప్రజా జ్యోతి),
తెలంగాణ ఉద్యమ గాయని విమలక్క జన్మదిన వేడుకలను టఫ్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.
కరీంనగర్ నగరంలోని వీబీ ఫౌండేషన్ నిర్వహిస్తున్న అనాథ వృద్ధుల ఆశ్రమంలో టఫ్ జిల్లా మాజీ అధ్యక్షుడు బొల్లం లింగమూర్తి, మాజీ కార్యదర్శి బిజిగిరి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వృద్ధులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బొల్లం లింగమూర్తి, బిజిగిరి నవీన్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విమలక్క తన ఆట, పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపి ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆమె నిరంతరం పోరాటాలు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ ద్వారా అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తున్న విమలక్క సేవలు స్ఫూర్తిదాయకమని అన్నారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధన కోసం ఆమె మరింత కాలం ఆరోగ్యంగా ఉండి ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టఫ్



ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లె నారాయణ గౌడ్, సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలర్ సత్తన్న, ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ అధ్యక్షుడు గొడిశాల రమేష్ గౌడ్, కుల సంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి సత్యనారాయణ, రజక సంఘం అధ్యక్షుడు పూసాల సంపత్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ ప్రచార పాదయాత్ర

## కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు సంఘటితం కావాలి: చెన్న విశ్వనాథం

మెట్‌పల్లి, ఆగస్టు 7, ప్రజా జ్యోతి:
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొ



ట్టేందుకు ప్రజలంతా సంఘటితం కావాలని సీపీఐ జగిత్యాల జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం పిలుపునిచ్చారు. శుక్రవారం మెట్‌పల్లిలోని బస్సు డిపో నుంచి కొత్త బస్టాండ్ వరకు నిర్వహించిన ప్రచార పాదయాత్రలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వల్ల దేశంలోని సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులు రోజురోజుకూ దిగజారుతున్నాయని ఆయన విమర్శించారు. ఆగస్టు 6 నుంచి 14 వరకు ప్రజా సమస్యలపై సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రచార పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధరల పెరుగుదల నియంత్రణ, ద్రవ్యోల్బణం అరికట్టడం, రైతులకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధ హామీ, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన, కార్మిక హక్కుల పరిరక్షణ, మహిళా రిజర్వేషన్ చట్టం తక్షణ అమలు, ప్రభుత్వ విద్య, వైద్య వ్యవస్థల బలోపేతం, దళితులు, ఆదివాసీలకు సామాజిక న్యాయం వంటి డిమాండ్లతో ఈ పాదయాత్రలు కొనసాగుతున్నాయని వివరించారు. 'బద్లావు జరూరీ హై' నినాదంతో సెప్టెంబర్ 1న న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెన్న విశ్వనాథం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు, మెట్‌పల్లి పట్టణ సీపీఐ కార్యదర్శి ఎం.డి. ఉస్మాన్, మహిళా నాయకులు కొక్కుల శాంత, ఎన్నం రాధా, ఈన ఫిర్దోస్, అందే వంశీకృష్ణ, పోశెట్టి, మల్లాపూర్ రాజన్న, తిప్పర్తి రమేష్‌తో పాటు సీపీఐ కార్యకర్తలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దుబ్బాక రహదారి డబుల్ రోడ్ పనులు వెంటనే ప్రారంభించాలి: బీజేపీ వినూత్న నిరసన

ముస్తాబాద్, ఆగస్టు 7( ప్రజా జ్యోతి ):
ముస్తాబాద్ మండల కేంద్రంలో దుబ్బాక వెళ్లే ప్రధాన రహదారిని డబుల్ రోడ్‌గా అభివృద్ధి చేయడానికి మంజూరైన పనులను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో వినూత్న నిరసన చేపట్టారు. మండల అధ్యక్షులు సొల్ల క్రాంతికుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రహదారిపై ఏర్పడిన భారీ గుంతల్లో వరి నాట్లు వేసి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచినా ప్రజలకు కనీస రహదారి సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజలు చెల్లిస్తున్న పన్నులకు తగిన మౌలిక సదుపాయాలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని, కానీ గుంతలతో నిండిన రహదారుల కారణంగా ప్రతిరోజూ వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు గుంతల్లో వరి నాట్లు వేయడం ద్వారా "ఈ రోడ్లు ప్రయాణానికి కాకుండా పంటలు పండించుకోవడానికి మాత్రమే పనికొస్తున్నాయి" అనే సందేశాన్ని ప్రభుత్వానికి ఇచ్చామని తెలిపారు. మాటల్లో హామీలు ఇవ్వడం కాకుండా, దుబ్బాక రహదారి డబుల్ రోడ్ పనులను వెంటనే ప్రారంభించి, దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రజాక్షేత్రంలో మరింత ఉధృతంగా ఆందోళనలు నిర్వహిస్తామని మండల అధ్యక్షులు సొల్ల క్రాంతికుమార్ హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు మెరుగు అంజగౌడ్, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, మండల ప్రధాన కార్యదర్శులు ఎదునూరి గోపికృష్ణ, బుచ్చేలి మహేశ్వరి, మండల ఉపాధ్యక్షులు గుండవేణి తిరుపతి, చికోటి మహేష్, బెదుర ప్రశాంత్, మెంగని మహేందర్, కార్తీక్ రెడ్డి, చిగురు వెంకన్న, దీటి సత్యం, పున్నం అనిల్, నర్ర ప్రశాంత్, మర్గల వేణుగోపాల్, పాశం హరీష్, దగ్గు నవీన్, వినయ్, ఆకాష్, సాయి, నర్సింలు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం – బీజేపీ నాయకుల పిలుపు

ముస్తాబాద్, ఆగస్టు 7 ( ప్రజా జ్యోతి):
భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల




అధ్యక్షుడు సొల్ల క్రాంతికుమార్ అధ్యక్షతన "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకుడు, వేములవాడ కౌన్సిలర్ కుమ్మరి శంకర్ హాజరై మాట్లాడుతూ, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, యువత దేశభక్తి స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు మెరుగు అంజగౌడ్, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, మండల ప్రధాన కార్యదర్శులు ఎదునూరి గోపికృష్ణ, బుచ్చేలి మహేశ్వరి, మండల ఉపాధ్యక్షులు గుండవేణి తిరుపతి, చికోటి మహేష్, బెదుర ప్రశాంత్, మెంగని మహేందర్, కార్తీక్ రెడ్డి, చిగురు వెంకన్న, దీటి సత్యం, పున్నం అనిల్, నర్ర ప్రశాంత్, మార్గల వేణుగోపాల్, పాశం హరీష్, దగ్గు నవీన్, వినయ్, ఆకాష్, సాయి, నర్సింలు, యాదగిరి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండల వ్యాప్తంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# అంగన్వాడీలో ఘనంగా అన్నప్రాశన కార్యక్రమం

మెట్‌పల్లి, ఆగస్టు 7, ప్రజా జ్యోతి:
మెట్‌పల్లి పట్టణంలోని ఇంద్రానగర్ 3వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం అన్నప్రాశన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 3వ వార్డు కౌన్సిలర్ బత్తుల నరేష్, సామాజిక కార్యకర్త అరిసె మురళి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంగన్వాడీ సూపర్వైజర్ ప్రతిభ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ ప్రతిభ




మాట్లాడుతూ, శిశువు జన్మించిన గంటలోపే తల్లి ముర్రిపాలు పట్టించాలని సూచించారు. ముర్రిపాలు శిశువుకు మొదటి టీకా వంటివని, అవి బిడ్డలో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. అలాగే ఆరు నెలల వయస్సు వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, దీంతో తల్లి–బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారని అవగాహన కల్పించారు. కౌన్సిలర్ బత్తుల నరేష్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పౌష్టికాహారం, గుడ్లు, పాలు, బాలామృతం వంటి పోషకాహారాన్ని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల తల్లి, పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. అనంతరం ఏడో నెలలోకి ప్రవేశించిన చిన్నారులకు కౌన్సిలర్ బత్తుల నరేష్, సూపర్వైజర్ ప్రతిభ చేతుల మీదుగా అన్నప్రాశన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి, ఆయా పద్మతో పాటు తల్లులు ప్రవలిక, అలేఖ్య, రజని, శ్రావణి, సరస్వతి, నివేదిత, నదియా, సృజన, పెంట లక్ష్మి, లక్ష్మి మరియు చిన్నారులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

కొనరావుపేట, ఆగస్టు.7(ప్రజాజ్యోతి)
కోనరావుపేట మండలం నిజామాబాద్ అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాలు



బిడ్డకు దేవుడు ఇచ్చిన వరమని తల్లిపాలు పిల్లలకు రోగనిరోధక టీకాలుగా ఉపయోగపడతాయని అన్నారు. పుట్టిన ప్రతి బిడ్డకు గంటలోపు ముర్రిపాలు పట్టించాలని సూచించారు. తల్లిపాలను ఆరు నెలల వరకు తప్పనిసరిగా పట్టించాలని రెండు సంవత్సరాల వరకు ఇస్తూ అదనపు ఆహారాన్ని పిల్లలకు ఇవ్వాలని తల్లులకు వివరించారు. అంగన్వాడీలో అందించే పౌష్టికాహారం సకలంలో తప్పకుండా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కనుకమ్మ, అంగన్వాడి టీచర్, ఏఎన్ఎం, ఆశా వర్కర్, పిల్లల తల్లులు, గర్భిణీలు, పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట వనరుల కేంద్రాన్ని సందర్శించిన ఖమ్మం విద్యాశాఖ అధికారులు

ఎల్లారెడ్డిపేట ఆగస్టు 7 ప్రజా జ్యోతి:
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శుక్రవారం రోజు ఖమ్మం జిల్లాకు చెందిన



విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి సీఎం ఓ ప్రవీణ్ తిరుమలయపాలెం చెందిన మండల విద్యాధికారి బాబు రాజన్న సిరిసిల్ల జిల్లా యుడైస్ లో ప్రతిష్ట ఆప్ మధ్యాహ్న భోజన హాజరు పట్టికను ఆన్లైన్లో రాష్ట్రంలో కూడా మొదటి స్థానంలో ఉన్నందున ఎల్లారెడ్డిపేట మండల వనరుల కేంద్రాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఎంఈఓ కృష్ణ హరిణి అడిగి రికార్డులను మధ్యాహ్న భోజన రికార్డు యుడైస్ రికార్డు ప్రతిష్ట ఆప్ ను అనుసరించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గాలి పెల్లి కృష్ణ హరి జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ దొబ్బెడు హనుమాన్లు మండల వనరుల సిబ్బంది ఆకుల రోషిని లావణ్య రమేష్ తదితరులు ఉన్నారు.

## దుమలచిట్టి వాగు ప్రాజెక్టుకు వరద ప్రవాహం

ఎల్లారెడ్డిపేట ఆగస్టు 7 ప్రజా జ్యోతి : ఎల్లారెడ్డిపేట మండలం దు మాల చిట్టి వాగు ప్రాంతంలో వరద నీరు అధిక ప్రవాహం రావడంతో వరదకు మత్తడి దుంకుతో ప్రమాదం భరితంగా ఉందని అక్కడికి చాపల వేటకు వెళ్లడం వద్దని డైరెక్టర్ నిమ్మల బాబు ప్రజలను విజ్ఞప్తి చేశాడు.



## దిశదిన కార్యక్రమానికి బియ్యం వితరణ: నాయక్



**కారేపల్లి, ఆగస్టు 6, ప్రజాజ్యోతి:** సింగరేణి మండలం అప్పాయిగూడెం పంచాయతీ తూలిస్యతండా గ్రామ వాసి గుగులోత్ బుజ్జి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినది. ఆమె దిశదిన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 100 ఖ+ ల బియ్యం సర్పంచ్ దండు ప్రవీణ్ ఆధ్వర్యంలో వా.చీ నాయక్ వితరణ చేసి మృతురాలు కుటుంబానికి అండగా ఉంటామని కొన్ని సందర్భంగా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కుంజా వెంకటేశ్వర్లు, వాంకుడోత్ లక్ష్మణ్ ,చింత రాధకృష్ణ, తోటమల్ల వెంకటేశ్వర్లు, భూక్యా కాసనా, భూక్యా రాములు, తోటమళ్ళ ప్రవీణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి చేయూతగా హ్యూమన్ రైట్స్ సభ్యులు



**సత్తుపల్లి ఆగస్టు07(ప్రజా జ్యోతి)** పట్టణంలోని నిరుపేద కుటుంబానికి చెందిన శిరీష ఆమె భర్త ఇటీవల మరణించడంతో, వారి కుమార్తె ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విషయం హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా సభ్యుల దృష్టికి వెళ్ళింది. ఆర్థిక ఇబ్బందులతో విద్యార్థిని చదువుకు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో, వెంటనే స్పందించిన సభ్యులు ఆమెకు సంవత్సరానికి అవసరమైన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, పెన్నులను శుక్రవారం అందించారు. అదేవిధంగా, భవిష్యత్తులో విద్యార్థినికి ఏ విధమైన అవసరం వచ్చినా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా సభ్యులు తమ వంతు సహకారం అందిస్తామని



తెలిపారు. సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుండే హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా సభ్యులు సత్తుపల్లి ప్రాంతంలో ఇకపై కూడా అవసరమైన ప్రతి సందర్భంలో సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా సౌత్ ఇండియా జాయింట్ కన్వీనర్ మెరిపే సురేష్, తెలంగాణ స్టేట్ జాయింట్ కన్వీనర్ భాస్కర నాగప్రకాష్, తెలంగాణ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ బాజీ పాషా, తెలంగాణ వెల్ఫేర్ సెక్రెటరీ కాజా మొయిద్దీన్, ఖమ్మం జిల్లా జాయింట్ కన్వీనర్ బల్లి శ్రీనివాసు, ఖమ్మం జిల్లా ట్రెజరర్ గిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయాకా గుర్తుండేలా బ్రతకడమే గొప్ప జీవితం!

★ కన్నేటి వెంకన్న సేవలు చిరస్మరణీయం: మంత్రి పొంగులేటి

★ మంగళగూడెంలో విగ్రహావిష్కరణ.. ఘనంగా ద్వితీయ వర్ధంతి

**ఖమ్మం ప్రతినిధి: ప్రజా జ్యోతి: ఆగస్టు: 7:** ఖమ్మం రూరల్ ఈ భూమిపై పుట్టిన ప్రతి ఒక్కరూ ఏదో ఒకరోజు మరణించక తప్పదని, అయితే చనిపోయిన తర్వాత కూడా సమాజం తలుచుకునేలా, ప్రజల గుండెల్లో నిలిచిపోయేలా జీవించడమే అత్యున్నతమైన జీవితమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెం గ్రామంలో శుక్రవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు స్వర్గీయ కన్నేటి వెంకన్న రెండో వర్ధంతి వేడుకలను ఘనంగా





నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వెంకన్న విగ్రహాన్ని మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. అంతకుముందు గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహాన్ని కూడా మంత్రి ఆవిష్కరించారు. లిపదిమందికీ మేలు చేయడమే అసలైన సంపాదన : మంత్రి పొంగులేటి "మానవ జన్మలో సంపాదించే ఆస్తిపాస్తుల కంటే, నలుగురికి చేసిన సాయం, సంపాదించుకున్న అభిమానమే శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. కన్నేటి వెంకన్న తన జీవితాంతం ప్రజల కోసమే తపించారని కొనియాడారు. ఏ కష్టం వచ్చినా 'నేనున్నానంటూ' నిలబడ్డారని, అందుకే ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన రూపం విగ్రహమై ఈ ఊరిలో నిలిచిందన్నారు. ఆయన చూపిన సేవా మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కన్నేటి వెంకన్న కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 40-50 ఏళ్ల చరిత్రకు చెక్..!

★ పాత వాటర్ ట్యాంక్ ఎక్కడికి పోయింది..?

★ కాంగ్రెస్ నాయకులు ఎత్తుకుపోయారనే ఆరోపణలు

★ మున్సిపాలిటీ, ఇరిగేషన్ శాఖల మౌనం వెనుక మర్మమేంటి?

**అశ్వరావుపేట: ప్రజా జ్యోతి ఆగస్టు 7** దశాబ్దాలుగా ప్రజలకు ఉపయోగపడిన 40--50 ఏళ్ల నాటి వాటర్ ట్యాంక్ అదృశ్యమవడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ట్యాంక్‌ను కాంగ్రెస్‌కు చెందిన కొందరు నాయకులు తొలగించి తీసుకెళ్లారనే ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ, దీనిపై మున్సిపల్ శాఖ గానీ, ఇరిగేషన్ శాఖ గానీ ఇప్పటివరకు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. స్థానికుల కథనం ప్రకారం, ఎన్నో సంవత్సరాలుగా ఉన్న ఈ ప్రభుత్వ ఆస్తిని తొలగించే ముందు సంబంధిత శాఖల నుంచి అనుమతులు తీసుకున్నారా? వేలం నిర్వహించారా? లేక ఎలాంటి అధికారిక ప్రక్రియ లేకుండానే తరలించారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.



**ప్రజల్లో ఉత్కంఠ**

ప్రభుత్వ ఆస్తి అదృశ్యమైతే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విచారణ చేపట్టాల్సి ఉండగా, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు కనిపించకపోవడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

**జవాబు చెప్పాల్సిన ప్రశ్నలు**

40--50 ఏళ్ల నాటి వాటర్ ట్యాంక్‌ను ఎవరు తొలగించారు? తొలగించడానికి అధికారిక అనుమతి ఎవరు ఇచ్చారు? మున్సిపాలిటీ లేదా ఇరిగేషన్ శాఖకు సమాచారం ఉందా? ప్రభుత్వ ఆస్తి అయితే వేలం ప్రక్రియ ఎందుకు చేపట్టలేదు? ట్యాంక్ ప్రస్తుతం ఎక్కడ ఉంది? ఈ వ్యవహారంపై విచారణకు అధికారులు ముందుకు వస్తారా?

**ప్రజల డిమాండ్**

ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, విజిలెన్స్ లేదా సంబంధిత ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి, ప్రభుత్వ ఆస్తి అక్రమంగా తరలించిన కాంగ్రెస్ నాయకులపై మరియు పాత ఇనుప దుకాణదారుడు పై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## లక్ష్మీపురంలో ట్రాఫిక్‌కు చెక్.. 'నో పార్కింగ్' బోర్డుల ఏర్పాటు

★ రోడ్డు రద్దీ నివారణకు బూర్గంపాడు పోలీసుల వినూత్న చర్య

★ ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ముందడుగు.. లక్ష్మీపురంలో పది నో పార్కింగ్ బోర్డులు

**బూర్గంపహాడ్, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** రోడ్డుపై లారీ,ట్రాక్టర్ల రద్దీని తగ్గించి, వాహనాల రాకపోకలు సాఫీగా సాగేందుకు బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో లక్ష్మీపురం గ్రామంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా మొత్తం 10 "నో పార్కింగ్" బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం స్థానిక ఎస్ఐ మేడ ప్రసాద్, నాగభిక్షం ఆధ్వర్యంలో నిర్వహించారు.




రహదారిపై వాహనాలను ఇష్టానుసారంగా పార్కింగ్ చేయడం వల్ల తరచూ ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతున్న నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ బోర్డులను ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను పాటించి, రహదారులపై వాహనాలను పార్కింగ్ చేయకుండా సహకరించాలని, తద్వారా ప్రమాదాలను నివారించి ట్రాఫిక్‌ను సజావుగా కొనసాగించవచ్చని పోలీసులు సూచించారు.

# వైభవంగా కూసంపూడి మహేష్ జన్మదిన వేడుకలు

★ అల్పాహారం పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు ★ ప్రత్యేక పూజలలో కూసంపూడి మహేష్

**సత్తుపల్లి ఆగస్టు07(ప్రజా జ్యోతి)** నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ జన్మదిన వేడుకలు వైభవంగా శుక్రవారం నిర్వహించారు. పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు వీరప నేని బాబి, ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలతో సన్నిహితంగా మమేకమై, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు మహేష్ అని కొనియాడారు. ప్రజాసేవ పట్ల ఆయనకున్న అంకితభావం ఆదర్శనీయమని పేర్కొంటూ, ఆయనకు మరింత ఆయురారోగ్యాలతో,మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసిఆయనకు






శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఉదయం లైన్స్ క్లబ్ ద్వారా ఉచితంగా ఆయన పేరు మీద అల్పాహారం బి ఆర్ ఎస్ నాయకులు పంపిణీ చేశారు. అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి ప్రభాకర్, చింతల సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు పాషా, బెల్లంకొండ రాము, నరుకుల్లా శ్రీను, అమరవరపు కృష్ణారావు, చాంద్ పాషా, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, అయూబ్ పాషా, గుంద్ర రఘు, గాదె సురేష్, యాస రాంబాబు, తడికిమళ్ల ప్రకాశరావు, నడ్డి ఆనందరావు, మారుతి సూరిబాబు, కొప్పుల అప్పారావు, గుంజి వెంకటేశ్వరరావు, తూట జగన్మోహన్ రావు, మేకల నరసింహారావు, మిద్దె శ్రీను, అక్షింతల చంటి, శ్రవణ్, వెదుళ్ల నాగు, షేక్ షుభాని, షేక్ బాబు, రామిశెట్టి కృష్ణ, అజార్, చల్లపల్లి సాంబ, క్లబ్ వెంకటేశ్వరరావు, జొన్నలగడ్డ విజయ్, కృష్ణ, చింతనిప్పు బాబూరావు, ఆనంద్, షేక్ జిన్నీ, పంతంగి సాంబ తదితరులు పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# 'చేతిలో గొడుగు.. జనంతో అడుగు..!'

**ఖమ్మం ప్రతినిధి:( ప్రజా జ్యోతి) ఆగస్టు: 7** ఏదులాపురం మున్సిపాలిటీ : ఆకాశం వర్షిస్తోంది... వాన తుంపరలు కాలనీ బాటలను తడుపుతున్నాయి... అయినా ఆ ప్రజా సంకల్పం ఆగలేదు! వర్షం పడుతున్నా ఏమాత్రం వెనకడుగు వేయకుండా, ఒక చేతిలో గొడుగు పట్టుకుని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగారు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి. శుక్రవారం ఉదయం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 22, 23వ వార్డులైన సాయిగణేష్ నగర్, ఇందిరమ్మ కాలనీల్లో జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్‌తో కలిసి మంత్రి సాగించిన క్షేత్రస్థాయి పర్యటన పాలనకు ఒక కొత్త నిర్వచనాన్ని ఇచ్చింది.







**నడివీధి టీ కొట్టు వద్ద నలుగురిలో ఒకడై... వేడి టీ కప్పుతో ఆప్యాయ పలకరింపులు**

హంగులు లేవు... ఆర్భాటాలు అసలే లేవు! పర్యటన మధ్యలో సాయిగణేష్ నగర్ వీధిలోని ఒక చిన్న టీ కొట్టు వద్ద మంత్రి ఆగిపోయారు. సామాన్య పౌరుడిలా అక్కడ ఉన్న బెంచ్ మీద ఆసీనులై, స్థానికులతో కలిసి వేడివేడి టీ తాగారు. ఆ తేనీటి కప్పు నురగల్లోంచే ప్రతి ఇంటా ఉన్న సమస్యలను ఆప్యాయంగా పలకరించారు. తాగునీటి తిప్పలు, కరెంట్ తీగల భయాలు, వర్షపు నీటి ఇబ్బందులను ప్రజలు మంత్రి ముందు ఉంచగా... 'నేనున్నాను' అంటూ భరోసానిచ్చారు. తమ ఊరి నేత తమ పక్కనే కూర్చుని టీ తాగుతూ కష్టసుఖాలు వినడంతో కాలనీవాసుల సంతోషం వ్యక్తం చేశారు.

**రూ.100 కోట్ల నిధులతో.. మోడల్ మున్సిపాలిటీగా ఏదులాపురం రూపకల్పన**

ఏదులాపురం మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా రూ.100 కోట్ల నిధులు ఈ మంజూరు చేశారని ఈ సందర్భంగా మంత్రి ప్రకటించారు. గ్రామ పంచాయతీల కలయికగా ఏర్పడిన ఈ ప్రాంతాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. వర్షపు నీరు నిలిచే లోతట్టు ప్రాంతాల్లో శాశ్వత డ్రైనేజీ నిర్మాణాలు, తుమ్మ చెట్ల తొలగింపు, తాగునీటి సరఫరాను మెరుగుపరచడం వంటి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడతామని హామీ ఇచ్చారు.

**ప్రజా అవసరాలే ప్రాధాన్యం... అధికారులకు ఆదేశాలు**

ఇందిరమ్మ ఇళ్లు, స్థలాల కోసం ప్రజలు సమర్పించిన వినతులను ప్రభుత్వం అత్యంత సానుకూలంగా పరిశీలిస్తుందని మంత్రి పునరుద్ఘాటించారు. మున్సిపాలిటీలో కొనసాగుతున్న పార్కుల అభివృద్ధి పనులను ఈ నెలాఖరుకల్లా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో ఉంటూ పనుల్లో నాణ్యత పాటించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఏదులాపురం మునిసిపల్ చైర్‌పర్సన్ అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్, ఆర్అండ్‌బీ ఎస్ఈ యుగంధర్, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, ఆర్డీఓ శ్రీనివాస్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణ భద్రతే ముఖ్యం.. రహదారి విస్తరణలో జాప్యం తగదు..

★ నష్టపరిహారం చెల్లించి అడ్డంకిగా ఉన్న ఇంటిని తొలగించాలి

★ బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు గద్దల రామకృష్ణ ★ ఆలస్యం చేస్తే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరిక

**అశ్వాపురం, ఆగస్టు 7 ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పరిధిలో అశ్వాపురం నుంచి గొందిగూడెం రహదారి విషయం, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని, రహదారి విస్తరణ పనులకు అడ్డంకిగా ఉన్న నిర్మాణాన్ని చట్టబద్ధమైన నష్టపరిహారం అందించి వెంటనే తొలగించాలని బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు గద్దల రామకృష్ణ ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. అశ్వాపురం మండల కేంద్రం నుంచి గొందిగూడెం, తుమ్మలచెరువు, మొండికుంట గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిపై ఆయుర్వేద ఆసుపత్రి సమీపంలోని ప్రమాదకర మూలమలుపు వద్ద శుక్రవారం దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గద్దల రామకృష్ణ మాట్లాడుతూ, ఈ రహదారి మండలంలోని అనేక గ్రామాలకు ప్రధాన రాకపోకల మార్గమని, ప్రతిరోజూ విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు, అత్యవసర సేవల వాహనాలు ఈ మార్గాన్ని వినియోగిస్తున్నాయని తెలిపారు. అయితే మూలమలుపు వద్ద రహదారి అత్యంత ఇరుకుగా ఉండటంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక నిత్యం ప్రమాద పరిస్థితులు నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో అనేక చిన్నపాటి ప్రమాదాలు జరిగినప్పటికీ సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో స్పందించకపోవడం విచారకరమన్నారు. పెద్ద ప్రమాదం



జరిగి అమాయకుల ప్రాణాలు కోల్పోయిన తర్వాత చర్యలు తీసుకోవడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని, ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడమే ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. రహదారి విస్తరణ పనులు ప్రజా ప్రయోజనం కోసం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమమని, ఈ క్రమంలో ఎవరికీ అన్యాయం జరగకుండా సంబంధిత ఇంటి యజమానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగిన నష్టపరిహారం చెల్లించి నిర్మాణాన్ని తొలగించాలని సూచించారు. ప్రజల ప్రయోజనాలను, వ్యక్తిగత హక్కులను సమతుల్యం చేస్తూ సమస్యను పరిష్కరించే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఆర్ అండ్ బీ శాఖ అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కలిసి వెంటనే ఈ సమస్యను పరిష్కరించి రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులు ఒక్క అడ్డంకి కారణంగా నిలిచిపోవడం సమంజసం కాదని అన్నారు. రహదారి విస్తరణ పూర్తయితే గొందిగూడెం, తుమ్మలచెరువు, మొండికుంట గ్రామాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడటంతో పాటు అత్యవసర సేవలు వేగంగా అందుబాటులోకి వస్తాయని చెప్పారు. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను సులభంగా మార్కెట్లకు తరలించగలరని, విద్యార్థులు, ఉద్యోగులు కూడా ఇబ్బందులు లేకుండా ప్రయాణించగలరని పేర్కొన్నారు. "ప్రజల ప్రాణ భద్రత కంటే ఏ అంశం గొప్పది కాదు. ఒక ఇంటి కారణంగా వందలాది మంది ప్రాణాలు ప్రమాదంలో పడే పరిస్థితి ఉండకూడదు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి. అభివృద్ధి పనులు ఆలస్యం కాకుండా నష్టపరిహారం చెల్లించి రహదారిని పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి" అని గద్దల రామకృష్ణ స్పష్టం చేశారు. అధికారులు ఇప్పటికైనా నిర్లక్ష్యాన్ని వీడి తక్షణ చర్యలు తీసుకోకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ప్రజల ప్రాణాలను కాపాడడం ప్రభుత్వ యంత్రాంగం తొలి బాధ్యత అని, ఈ విషయంలో ఇకపై ఎలాంటి ఆలస్యం సహించబోమన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో దళిత, ప్రజా సంఘాల నాయకులు మేకల భాస్కర్, మడిపల్లి రమేష్, మడిపల్లి రమణయ్య, అరసవిల్లి పవన్, నరేష్ వరప్రసాద్, నాగేష్, కందుల సాయి రాము తదితరులు పాల్గొని రహదారి విస్తరణ పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులను డిమాండ్ చేశారు.

## యూఎస్‌పిసి నాలుగు దశల ఉద్యమాలకు ఉపాధ్యాయుల మద్దతు.. పీఆర్‌సీ సాధనకు నల్ల బ్యాడ్జీలతో నిరసన

**ఆళ్ళపల్లి.ఆగస్టు7(ప్రజా జ్యోతి)** యునైటెడ్ స్కూల్ టీచర్స్ పోరాట కమిటీ (యూ ఎస్ పి సి) ఆధ్వర్యంలో పీఆర్‌సీ సాధనతో పాటు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నాలుగు దశల ఉద్యమాలను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆళ్ళపల్లి, ఆశ్రమ ఉన్నత పాఠశాల అనంతోగు, జీపీఎస్ మైలారం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కోడు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొమరం శాంతారావు, మర్కోడు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి. బాబులాల్, అనంతోగు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్. భద్రమ్మ, ఏటీఏ రాష్ట్ర నాయకులు ముడిగ సమ్మయ్య,





టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు, ఉపాధ్యాయులు జి. కుమార్ రాజా, పి. వెంకటేశ్వర్లు, ఎస్.కె. పాషా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆగస్టు 12, 13 తేదీల్లో అధికారులకు వినతిపత్రాలు సమర్పించడం, ఆగస్టు 21 నుంచి 26 వరకు రాష్ట్ర, జిల్లా నాయకుల పర్యటనలు, ఆగస్టు 29న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా, అనంతరం అవసరమైతే సెప్టెంబరులో "చలో అసెంబ్లీ" కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## పేదింటి ఆడబిడ్డలకు అండగా కల్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ చెక్కులు

### ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

పరకాల, ఆగస్టు 07, (ప్రజా జ్యోతి): శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల టౌన్, పరకాల, నడికూడ, దామెర, ఆత్మకూరు మండలాల పరిధిలోని 56 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి & షాది ముబారక్ చెక్కులను టీపీసీసీ మాజీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్యతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు దనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు.పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పరకాల ఇందిరా మహిళా డైరీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్,నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరల పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్,సన్న బియ్యం పంపిణీ,మహాలక్ష్మి ,గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పూర్ణచారి

### పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ..



పరకాల, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి): భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడిగా పరకాల పట్టణానికి చెందిన 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారిని నియమించారు. రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావు ఆదేశాల మేరకు రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ ఈ నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా పూర్ణచారి మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి ఓ బి సి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అవకాశం కల్పించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రా రావు, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, పరకాల బీజేపీ కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు, రాష్ట్ర నాయకులు డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, సిరంగి సంతోష్ కుమార్‌తో పాటు రాష్ట్ర, జిల్లా, పట్టణ, గ్రామీణ స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ఓబీసీ వర్గాలను మరింతగా పార్టీకి చేరువ చేయడంతో పాటు బీజేపీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని పూర్ణచారి పేర్కొన్నారు. పూర్ణచారి నియామకంపై బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## చిన్నతరహా పరిశ్రమలకు పెద్దపీట

మొదటిపేజీ తరువాయి..

లబ్ది: హ్యాండ్‌లూమ్స్, హస్తకళలు, టెక్స్‌టైల్స్, పాదరక్షలు, ఆహార ఉత్పత్తులను పెద్ద ఎత్తున ఈ-కామర్స్ వేదికల ద్వారా విదేశాలకు ఎగుమతి చేసేందుకు నిబంధనలను సరళీకృతం చేశారు. భారతదేశంలోని గ్రామీణ కళాకారులు, ఎంఎస్ఎంఈలు , రైతులకు ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద వినియోగదారుల మార్కెట్లను అందుబాటులోకి తేవడమే లక్ష్యమని అన్నారు. ఆర్టిఫిషియల్



ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి బ్రిక్స్ దేశాల్లో పెట్టుబడులు, కొత్త ఉద్యోగ అవకాశాలు సృష్టించడంపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. సభ్య దేశాల మధ్య వాణిజ్య ప్రక్రియను మరింత డిజిటలైజ్ చేయడం, కాగిత రహిత ప్రక్రియగా మార్చడం, ఓ÷ూఓఇలకు అవసరమైన ఆర్థిక సాయం వేగంగా అందించడంపై నిర్ణయాలు తీసుకున్నారు. కాగా, బ్రిక్స్ కూటమికి కామన్ కరెన్సీ ఏర్పాటు చేసే ఆలోచనకు భారతదేశం మద్దతు ఇవ్వడం లేదని ఈ సందర్భంగా పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. జాతీయ చేనేత దినోత్సవం (ఆగస్టు 7) సందర్భంగా తీసుకున్న ఈ నిర్ణయం ఖాదీ, కుటీర పరిశ్రమలు, తోలు రంగానికి చెందిన కళాకారులకు ఎంతో మేలు చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎస్‌బిఐ వార్షికంగా 10.23% వృద్ధి

మొదటిపేజీ తరువాయి..

రూ. 50 లక్ష కోట్లకు పైగా ఉన్నాయి. మొత్తం బ్యాంక్ అడ్వాన్సుల వృద్ధి గత ఏడాదితో పోలిస్తే 18.63% గా ఉంది. దేశీయ అడ్వాన్సులు 18.15% వృద్ధి చెందాయి. రిటైల్, వ్యవసాయం మరియు ఎస్ఎంఈ (RAM) విభాగాలు కీలక వృద్ధి చోదకాలుగా నిలిచాయి. RAM అడ్వాన్సులు 18.20% వృద్ధి చెందగా, అన్ని విభాగాలలో రెండంకెల వృద్ధి నమోదైంది. రిటైల్, వ్యవసాయం, ఎస్ఎంఈ మరియు కార్పొరేట్ అన్నీ కూడా పటిష్టంగా రెండంకెల స్థాయిలో వృద్ధిని కొనసాగిస్తున్నాయి. గత ఏడాదితో పోలిస్తే, వ్యవసాయ అడ్వాన్సులు 25.43%, ఎస్ఎంఈ అడ్వాన్సులు 22.33% మరియు రిటైల్ పర్సనల్ అడ్వాన్సులు 15.15% వృద్ధి చెందాయి. కార్పొరేట్ అడ్వాన్సులు వార్షికంగా 18.05% వృద్ధి చెందాయి. విదేశీ కార్యాలయాల అడ్వాన్సులు రూపాయి రూపంలో 21.38% మరియు డాలర్ రూపంలో 9.97% వృద్ధి చెందాయి. మొత్తం బ్యాంక్ డిపాజిట్లు వార్షికంగా 9.73% వృద్ధి చెందాయి. రిటైల్ టర్మ్ డిపాజిట్లు వార్షికంగా 14.39% వృద్ధిని నమోదు చేశాయి. కాసా (CASA) డిపాజిట్లు 9.30% వృద్ధి చెందాయి. జూన్ 30, 2026 నాటికి కాసా(CASA) నిష్పత్తి 39.24% గా ఉంది. ప్రొవిజన్ కవరేజ్ రేషియో (PCR) 74.20% గా ఉంది. స్థూల ఎన్‌పీఏ నిష్పత్తి 1.47%కి మరియు నికర ఎన్‌పీఏ నిష్పత్తి 0.38%కి మెరుగుపడ్డాయి. ఇవి గత 2 దశాబ్దాలలో అత్యల్ప స్థాయిలో ఉన్నాయి. Q1FY27కి సంబంధించి స్లిపేజ్ నిష్పత్తి వార్షికంగా 18 బేసిస్ పాయింట్లు మెరుగుపడి 0.57% కి చేరింది. Q1FY27లో క్రెడిట్ కాస్ట్ 0.27% గా ఉంది. క్యాపిటల్ అడిక్వెసీ రేషియో (CAR) 15.67% గా ఉంది. ఇది వార్షికంగా 104 బేసిస్ పాయింట్లు మెరుగుపడింది. Q1FY27 కి సంబంధించి ROA మరియు ROE క్రమంగా 1.11% మరియు 17.87% గా ఉన్నాయి. ముంబై ఆగస్టు 7, 2026 : దేశీయంగా అతి పెద్ద బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) 2027 ఆర్థిక సంవత్సర తొలి త్రైమాసికానికి సంబంధించిన (Q1FY27) ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. "ఒక సరళమైన సూత్రం ఎస్‌బీఐ వ్యూహాత్మక దిశకు మార్గనిర్దేశం చేస్తుంది. అదేమిటంటే, డిజిటల్ ఫస్ట్, కస్టమర్ ఫస్ట్ మరియు నేషన్ ఆల్వేస్. ఈ త్రైమాసికంలో, కస్టమర్ల ప్రస్థానాలను వేగవంతంగా, సరళతరంగా మరియు మరింత సౌకర్యవంతంగా మార్చే లక్ష్యంతో మా ప్రధాన కార్యకలాపాల ప్రాసెస్ రీ-ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ 'సరళ్' (SARAL) ను విస్తరించడం ద్వారా బ్యాంకింగ్‌ను మరింత సులభతరం చేయడాన్ని కొనసాగించాము. అలాగే మా వాణిజ్య క్లయింట్‌లకు 24 గంటల మద్దతు అందించడానికి 'యోనో బిజినెస్' (YONO Business) లో ఏజెంటిక్ ఏఐ-ఆధారిత వర్చువల్ అసిస్టెంట్ అయిన 'యోనో జీ' (YONO Ji) ను ప్రవేశపెట్టాము. అండర్‌రైటింగ్ ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా రుణాల విషయంలో వేగవంతంగా మరియు నిలకడగా నిర్ణయాలు తీసుకోవడంలో తోడ్పడేలా మా బిజినెస్ రూల్ ఇంజిన్ 'ఎంఎస్ఎంఈ డ్రీమ్' (MSME Dream)ను రూ. 10 కోట్ల వరకు ఉన్న ఎస్ఎంఈ రుణాలకు వర్తింపజేసేలా విస్తరించాము. సాంకేతికత మా రిస్క్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను కూడా బలోపేతం చేస్తోంది. మా ప్రెడిక్టివ్ స్ట్రెస్ మానిటరింగ్ ప్లాట్‌ఫామ్ అయిన 'ప్రిజమ్' (PRISM) ద్వారా, రుణగ్రహీతల ఖాతాలలో ఒత్తిడికి సంబంధించి ముందస్తుగా కనిపించే సంకేతాలను గుర్తించడానికి మేము అంతర్గత మరియు బాహ్య వనరులను వినియోగిస్తున్నాము. దీనితో ఎక్స్‌పెక్టెడ్ క్రెడిట్ లాస్ (ECL) ఫ్రేమ్‌వర్క్ అమలు విషయంలో మా సన్నద్ధత మెరుగుపడుతుంది. ఎస్‌బిఐ కేవలం తదుపరి త్రైమాసికం కోసం మాత్రమే కాకుండా, రాబోయే దశాబ్దం కోసం తనను తాను తీర్చిదిద్దుకుంటోంది. మా అనుబంధ సంస్థలు కూడా బలమైన పనితీరును కనబరచడం కొనసాగించడంతో పాటు తమ తమ విభాగాల్లో అగ్రగాములుగా కొనసాగుతున్నాయి. ఈ త్రైమాసికంలో, ఎస్‌బీఐ ఫండ్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ విజయవంతంగా లిస్ట్ కావడమనేది ఎస్‌బిఐ గ్రూప్‌కు ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. అలాగే, మా అనుబంధ వ్యాపారాలు, వాటాదారులందరికీ నిరంతరం మరింత విలువను జోడించడంలో తోడ్పడింది. 2030 నాటికి మా 75 వ వార్షికోత్సవం వైపు అడుగులు వేసే క్రమంలో, భవిష్యత్తుకు అనుగుణంగా ఎస్‌బిఐని తీర్చిదిద్దడంపై మేము ప్రధానంగా దృష్టి పెడుతున్నాం," అని బ్యాంక్ పనితీరు గురించి మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ శ్రీ సి.ఎస్. శెట్టి తెలిపారు. పనితీరు బ్యాంక్ గతంలో ఎన్నడూ లేనంతగా రూ. 21,121 కోట్ల మేర అత్యధిక త్రైమాసిక నికర లాభాన్ని నమోదు చేసింది. ఆపరేటింగ్ లాభం మెరుగుపడటం మరియు రుణ వ్యయాలు తక్కువ స్థాయిలో 0.27% గా ఉన్న కారణంగా పన్నుల అనంతరం లాభం గత ఏడాది ఇదే వ్యవధితో పోలిస్తే 10.23% పెరిగింది. ఈ త్రైమాసికంలో నిర్వహణ లాభం వార్షికంగా 9.77% పెరిగి రూ.



33,529 కోట్లకు చేరుకోగా, నికర వడ్డీ ఆదాయం (NII) 14.88% పెరిగి రూ. 46,992 కోట్లకు చేరుకుంది. Q1FY27లో 1.11% ఆర్‌వోఏ (ROA) మరియు 17.87% ఆర్‌వోఈ (ROE)తో బ్యాంక్ ఆరోగ్యకరమైన లాభదాయకతను నిలుపుకొంది. త్రైమాసికానికి దేశీయ నికర వడ్డీ మార్జిన్ (NIM) 3.00% గా నమోదైంది. మార్జిన్ల విషయంలో బ్యాంకు పటిష్టతను తెలియజేసేలా Q4FY26 తో పోలిస్తే 7 బేసిస్ పాయింట్లు మెరుగుపడింది. Q1FY27 లో మొత్తం బ్యాంక్ NIM 2.86%గా నమోదైంది. Q4FY26 తో పోలిస్తే 5 బీపీఎస్ మెరుగుపడింది. విస్తృత స్థాయిలో అడ్వాన్సులు 18.63%గా వృద్ధి చెందడం, డిపాజిట్లు 9.73% వృద్ధి చెందడంతో మొత్తం వ్యాపారం రూ. 110 లక్షల కోట్లను దాటడంతో బ్యాంక్ మరో కీలకమైన మైలురాయిని సాధించింది. ఎస్‌బిఐ డిపాజిట్ల పరిస్థితి పటిష్టంగా, వైవిధ్యంగా ఉంది. కాసా (CASA) డిపాజిట్లు వార్షికంగా 9.30% వృద్ధి చెందాయి. తీవ్రమైన పోటీ వాతావరణం ఉన్నప్పటికీ బ్యాంక్ కాసా (CASA) నిష్పత్తిని ఆరోగ్యకరంగా 39.24% స్థాయిలో నిలబెట్టుకుంది. రిటైల్ టర్మ్ డిపాజిట్లు వార్షికంగా 14.39% వృద్ధి చెందాయి. రెండు దశాబ్దాలకు పైగా అత్యల్ప స్థాయి మొండి బకాయిలతో బ్యాంక్ యొక్క అసెట్స్ నాణ్యత పరిశ్రమలోనే అత్యుత్తమైనదిగా కొనసాగుతోంది. ఈ త్రైమాసికంలో స్థూల మరియు నికర ఎన్‌పీఐ(NPA) ల నిష్పత్తి మరింత మెరుగుపడి వరుసగా 1.47% మరియు 0.38%కి చేరుకున్నాయి. గత ఏడాదితో పోలిస్తే స్థూల ఎన్‌పీఏ (NPA) నిష్పత్తి 36 బేసిస్ పాయింట్లు మెరుగుపడగా, నికర ఎన్‌పీఏ(NPA) నిష్పత్తి 9 బేసిస్ పాయింట్లు మెరుగుపడి 0.38 శాతానికి చేరింది. మెరుగైన రికవరీలు మరియు పటిష్టమైన అండర్‌రైటింగ్ విధానాల తోడ్పాటుతో రుణ వ్యయాలు సానుకూలంగా 0.27% స్థాయిలో ఉన్నాయి. క్యాపిటల్ అడిక్వెసీ నిష్పత్తి (CAR) గత ఏడాదితో పోలిస్తే 104 బేసిస్ పాయింట్లు (bps) పెరిగి నియంత్రణ సంస్థ నిర్దేశించిన దానికన్నా అధికంగా 15.67 శాతానికి మెరుగుపడటంతో బ్యాంక్ తగినంత మూలధనంతో పటిష్టమైన స్థితిలో ఉంది. యోనో మరియు దాని ప్రత్యామ్నాయ డెలివరీ మాధ్యమాల ద్వారా కస్టమర్లకు మరింత చేరువవుతూ, వారికి మరింత సౌకర్యవంతంగా ఉండేలా సేవలందించడం ద్వారా డిజిటల్ విభాగంలో ఎస్‌బిఐ తన నాయకత్వ స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది. ఈ త్రైమాసికంలో 64 శాతానికి మించి సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలు యోనో ద్వారా డిజిటల్ పద్ధతిలో తెరవబడ్డాయి. మొత్తం లావాదేవీలలో ప్రత్యామ్నాయ మాధ్యమాల వాటా గత సంవత్సరం ఇదే కాలంలో నమోదైన 98.6%తో పోలిస్తే Q1FY27లో 98.8%గా ఉంది. యోనోకు 10.5 కోట్లకు పైగా రిజిస్టర్డ్ యూజర్లు ఉన్నారని, కొత్తగా ఆవిష్కరించిన యోనో ప్లాట్‌ఫామ్‌కి కస్టమర్ల ఆదరణకు అద్దం పడుతూ రిజిస్ట్రేషన్లు కేవలం ఆరు నెలల వ్యవధిలోనే 5 కోట్లు దాటాయని బ్యాంక్ తెలిపింది.

## భక్తజనసంద్రమైన సదాశివపేట!

### అర్ధరాత్రి నుంచి అంగరంగ వైభవంగా దుర్గమ్మ మహాజాతర

### పోతురాజు విన్యాసాలు.. డప్పుచప్పుళ్లతో హోరెత్తిన పట్టణం

### కల్లుపోతు, పచ్చికుండ బోనాల ఊరేగింపులకు భారీగా తరలివచ్చిన భక్తులు

సంగారెడ్డి, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి): శక్తి స్వరూపిణి దుర్గమ్మ అమ్మవారి దర్శనం కోసం భక్తులు పోటెత్తడంతో సదాశివపేట



పట్టణం భక్తిభావంతో పులకించింది. వందల ఏళ్ల చరిత్ర కలిగిన దుర్గమ్మ ఆలయంలో ఆషాఢ మాస బోనాల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన మహాజాతర ఘట్టాలు కన్నులపండువగా సాగాయి. అర్ధరాత్రి నుంచే ఆలయం పరిసరాలు భక్తులతో కిటకిటలాడగా.. డప్పుచప్పుళ్లు, యువకుల కేరింతలు, పోతురాజు విన్యాసాలతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది.

#### బోనాలతో తరలివచ్చిన భక్తులు

ఆషాఢ మాసం ప్రారంభం నుంచి కొనసాగిన దుర్గమ్మ జాతర ఉత్సవాలు మహాజాతరతో ముగిశాయి. పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. బోనాలు, పిండి వంటలు, నైవేద్యాలు, పట్టు వస్త్రాలు, బంగారు, వెండి ఆభరణాలను అమ్మవారికి సమర్పించారు.

#### పోతురాజు విన్యాసాలతో హోరెత్తిన జాతర

మహాజాతరలో భాగంగా నిర్వహించిన కల్లుపోతు, పచ్చికుండ బోనాల ఊరేగింపులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భారీ సంఖ్యలో భక్తులు ఊరేగింపుల్లో పాల్గొని అమ్మవారికి జయజయధ్వానాలు పలికారు. పోతురాజు విన్యాసాలు, డప్పుల మోతతో జాతర ప్రాంగణం మార్మోగింది. భక్తులు, యువత ఉత్సాహంగా పాల్గొనడంతో వేడుకలు మరింత శోభాయమానంగా సాగాయి.

#### రంగమెక్కిన పోతురాజు, నదర్ లింగమయ్య

దుర్గమ్మ ఆలయం ముందు నిర్వహించిన సంప్రదాయ జాతర ఘట్టాల్లో పోతురాజు, నదర్ లింగమయ్యలు రంగమెక్కారు. సంప్రదాయ ఆచార వ్యవహారాల మధ్య జాతర ముగింపు ఘట్టాలను నిర్వహించారు. ఈ దృశ్యాలను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలు జనసంద్రమయ్యాయి.

సంప్రదాయానికి ప్రతీకగా ఉత్సవాలు దుర్గమ్మ మహాజాతర సదాశివపేట ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచింది. పండుగ సందర్భంగా పట్టణంలో ఎటుచూసినా భక్తుల సందడి కనిపించింది. మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

#### బోనాల జాతరలో ప్రత్యేక ఆకర్షణగా తూర్పు జయప్రకాష్ రెడ్డి

సదాశివపేట దుర్గమ్మ బోనాల ఉత్సవాల్లో





సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాష్ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉత్సవాల్లో పాల్గొన్న ఆయన భక్తులకు అభివాదం చేస్తూ ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా చిన్నగా స్టెప్పులు వేయడంతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. ఆయనతో ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు మహిళలు, యువకులు ఉత్సాహం చూపించారు. మాజీ ఎమ్మెల్యే చుట్టూ అభిమానులు, భక్తులు పెద్ద సంఖ్యలో చేరడంతో జాతరలో ప్రత్యేక సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎర్ర నాగరాజు, సభ్యులు ఎర్ర రమేష్ గౌడ్, కనిగిరి శంకర్ గౌడ్, ఎర్ర భగవాన్ గౌడ్, ఎర్ర నరసింహ గౌడ్, ఎర్ర వీరేందర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకుడు చింత సాయి, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్‌పై సీబీఐ ముమ్మర దర్యాప్తు

మొదటిపేజీ తరువాయి..

నిపుణులు. అరెస్టయిన 13 మందిలో వీరు కూడా ఉన్నారు. ఎన్‌టీఏ కేంద్రంలో ప్రశ్నల రూపకల్పన, అనువాదం చేస్తున్న సమయంలో వివిధ విభాగాల్లోకి నిపుణులకు ప్రవేశం ఉండేదని సీబీఐ ఛార్జిషీట్‌లో చెప్పింది. అప్పుడే వారు చీటీలపై ప్రశ్నలను రాసుకుని, పుస్తకాల్లో పేరాలను మార్క్ చేసుకునేవారని తెలిపింది. భారీ మొత్తంలో డబ్బు కోసం ఎన్‌టీఏలోని భద్రతా లోపాలను వాడుకున్నారని ఆరోపించింది. హవల్దార్, మాంధరేలు కూడా తమ జ్ఞాపకశక్తి ఆధారంగా ప్రశ్నలను హోటల్ గదుల్లోని సబ్జెక్ట్ పుస్తకాలపై నోట్ చేసుకున్నారని తెలిపింది. ఎన్‌టీఏ నిబంధనలను ఉల్లంఘించి పరీక్షకు ముందు వీరు పుణేలో కోచింగ్ క్లాసులు నిర్వహించారని పేర్కొంది.



అనంతరం తమ నెట్‌వర్క్‌లో భాగమైన మధ్యవర్తులు, కోచింగ్ సెంటర్ల ద్వారా విద్యార్థులకు ఆ ప్రశ్నలను చేరవేశారనే సీబీఐ అభియోగాలు మోపింది. తమ మోసం బయటపడకుండా ఉండేందుకు డిజిటల్ మార్గాలను ఉపయోగించకుండా, ఈ పద్ధతిని ఎంచుకున్నారని సీబీఐ అధికారులు భావిస్తున్నారు. ఆర్థిక లబ్ధితో పాటు కోచింగ్ సెంటర్ల విజయశాతాలను పెంచేందుకే ఈ కుట్ర పన్నారని తెలిపారు. మనీషా సంజయ్ వాఘ్మారే అనే బ్యూటీషియన్ ఈ కేసులో కీలక మధ్యవర్తిగా వ్యవహరించినట్లు సీబీఐ వెల్లడించింది. ఈమె కొంతమంది విద్యార్థులను ఈ నిపుణుల క్లాసుల్లో చేర్పించి, వారు ప్రశ్నలను రాసుకున్న నోట్‌బుక్స్‌ను సేకరించి రాజస్థాన్, హరియాణా వంటి రాష్ట్రాల్లోని అభ్యర్థులకు లీక్ చేసినట్లు ఆరోపించింది. అలాగే, మాంధరే సూచన మేరకు ఫిజిక్స్ నిపుణురాలు హవల్దార్ ఒక విద్యార్థి తల్లికి 68 ప్రశ్నలతో కూడిన 16 పేజీల మెటీరియల్‌ను అందించినట్లు పేర్కొంది. చేతిరాతతో ఉన్న కొన్ని నోట్స్‌ను దర్యాప్తులో భాగంగా సీబీఐ స్వాధీనం చేసుకుంది. అలాగే ఎన్‌టీఏ అనుసరిస్తోన్న నిబంధనల్లో లోపాలను సీబీఐ ఎత్తిచూపింది. పేపర్ సెట్టింగ్‌లో కీలకమైన ప్రాంతంలోకి వెళ్లేటప్పుడు, అక్కడి నుంచి వచ్చేటప్పుడు నిపుణులను తనిఖీ చేసే పద్ధతి లేదని చెప్పింది. పేపర్ తయారీ ప్రక్రియలో భాగమైన నిపుణులకు ఆ ప్రశ్నలు సులభంగా గుర్తుంటాయి. కులకర్ణి మూడు సెట్ల పరీక్షపత్రాల నుంచి మూడురోజుల్లో 135 ప్రశ్నలను అనువాదం చేశారు. సీబీఐ స్వాధీనం చేసుకున్న లీక్‌డ్ మెటీరియల్‌ను పరిశీలించిన దిల్లీ యూనివర్సిటీ నిపుణుల కమిటీ, నీట్- యూజీ 2026కి సంబంధించిన నాలుగు సెట్ల పేపర్లు (క్రైలాష్, శివాలిక్, సెట్ 2, సెట్ 3) తో స్పష్టంగా సరిపోలిందని తేల్చిందని వివరించింది. ముఖ్యంగా నిందితులైన ఎన్‌టీఏ నిపుణులకు ఏ ప్రశ్నపత్రాలపై యాక్సెస్ ఉందో, ఆ సెట్లలోని ప్రశ్నలు లీక్ అయిన మెటీరియల్‌తో గరిష్ఠంగా 85 శాతం వరకు ఏకీభవించినట్లు సీబీఐ తన చార్జ్‌షీట్‌లో పేర్కొంది.

## రూ.వేల కోట్ల జరిమానా

### మెటాకు అమెరికా కోర్టు భారీ షాక్..

న్యూఢిల్లీ,ఆగస్ట్ 7(ప్రజాజ్యోతి): సోషల్ మీడియా దిగ్గజం మెటాకు అమెరికా కోర్టులో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ప్లాట్‌ఫామ్‌ల వల్ల యువత మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని నిర్ధారించిన న్యూ మెక్సికో కోర్టు, కంపెనీకి 567 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 5,400 కోట్లకు పైగా) జరిమానా విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. ఈ కేసు విచారణలో భాగంగా రెండో దశలో జడ్జి బ్రయాన్ బీడ్‌షీడ్ ఈ ఆదేశాలు జారీ చేశారు. తీర్పు ప్రకారం జరిమానా మొత్తంలో 420 మిలియన్ డాలర్లు సోషల్ మీడియా వల్ల ప్రభావితమైన యువతకు చికిత్సా సేవల కోసం కేటాయించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. మిగిలిన నిధులను రాబోయే ఐదేళ్లలో అవగాహన, నివారణ కార్యక్రమాలు, స్క్రీనింగ్ సేవలు, ఇతర సంబంధిత ఖర్చుల కోసం వినియోగించాలని ఆదేశించింది. ఈ కేసులో గత మార్చి నెలలో వెలువడిన తీర్పునకు ఇది కొనసాగింపు కావడం గమనార్హం. ఆ సమయంలో మెటా ఉద్దేశపూర్వకంగానే పిల్లల మానసిక ఆరోగ్యానికి హాని కలిగించిందని, లైంగిక దోపిడీకి సంబంధించిన సమాచారాన్ని దాచిపెట్టిందని నిర్ధారించిన జ్యూరీ, కంపెనీకి 375 మిలియన్ డాలర్ల సివిల్ పెనాల్టీ విధించింది. ఈ కేసు విచారణలో ప్రాసిక్యూటర్లు మెటా ప్లాట్‌ఫామ్‌లలో కీలక మార్పులు చేయాలని కోరారు. ముఖ్యంగా యువతను వ్యసనపరులుగా మార్చే ఫీచర్లను నియంత్రించాలని, వయసు నిర్ధారణ పద్ధతులను కఠినతరం చేయాలని, పిల్లల లైంగిక దోపిడీని అరికట్టేందుకు డిఫాల్ట్ ప్రైవసీ సెట్టింగులను మెరుగుపరచాలని వాదించారు. అయితే, ప్రాసిక్యూటర్ల





అభ్యర్థనలను కోర్టు పాక్షికంగానే అంగీకరించింది. 13 ఏళ్లలోపు పిల్లలకు వయసు నిర్ధారణను తప్పనిసరి చేయాలన్న వాదనను తోసిపుచ్చింది. అమెరికాలోని 'చిల్డ్రన్స్ ఆన్‌లైన్ ప్రైవసీ ప్రొటెక్షన్ యాక్ట్' (సీఓపీపీఏ) ప్రకారం కేవలం వయసు నిర్ధారణ కోసం పిల్లల నుంచి వ్యక్తిగత సమాచారం సేకరించడం కుదరదని కోర్టు స్పష్టం చేసింది. అంతేగాక ఇతర సోషల్ మీడియా కంపెనీలకు లేని నిబంధనలను కేవలం మెటాపై మాత్రమే విధించడం సరికాదని, అది కంపెనీపై అనవసర భారం మోపుతుందని అభిప్రాయపడింది. ఈ తీర్పుపై మెటా ఇంకా స్పందించలేదు. ఇదిలా ఉంటే.. ఇటీవల మెటాకు చెందిన ఏఐ మోడల్ సైబర్ సెక్యూరిటీ పరీక్షల్లో భాగంగా బయటి సర్వీస్‌లోకి హ్యాక్ చేయడం, టెక్నాలజీపై నియంత్రణకు సంబంధించి కొత్త ఆందోళనలను రేకెత్తించింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967